సంపుటము· III
నెం: 3

8 మార్చి, 1994·
మంగళవారము,
(శక సం· 1915,
ఫాల్గుణం–17)·

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక


| | | | పేజి నెం· |
|---|---|---|---|
| 1· | ప్రశ్నలు – వాగ్రూప సమాధానలు· | .. | 195 |
| 2· | నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు· | .. | 229 |
| 3· | సభా కార్యక్రమము· | .. | 242 |
| 4· | రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకు వచ్చిన విషయము:– "మెదక్ జిల్లాలోని కొల్చారం, శంకరంపేట మండలాలలో బినామీ కల్లు గీత కార్మిక సంఘాలు కల్తీ కల్లును విక్రయించుటను గురించి" | .. | 251 |
| 5· | ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యము గల విషయము:– ఖమ్మం జిల్లా, కొక్కిరేని గ్రామంలోని సేద్యపు నీటి చెరువుకట్టలో భాగమైన గ్రానైట్‌రాయి పేల్చివేతను గురించి· | .. | 268 |
| 6· | వివరణ నిమిత్తం కోరిన అంశం:– కర్నూలు జిల్లా ఢోన్ నియోజకవర్గంలో శాసనసభ్యుని మినహాయించి జరిపే కార్యక్రమాలపై అందజేసిన సభా హక్కుల నోటీసు గురించి· | .. | 270 |


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది
1994·

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ టి. వేదవ్యాస్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | డాక్టర్ టి. వెంకయ్య |
| | : | శ్రీ సి. నర్సిరెడ్డి |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| | : | శ్రీ ఎన్. రాఘవరెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.టి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరా |
| | : | శ్రీ ఎస్. స్మైలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : | కుమారి ఓ. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| | : | శ్రీ సి. విద్యాసాగర్ |
| | : | శ్రీ టి.వి. శర్మ |
| | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| | : | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము : పదిహేనవ రోజు)

---

మంగళవారము, 8 మార్చి 1994.

---

( సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది )

సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.

### ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### వాడపల్లి సమీపంలో ఎత్తిపోతల ప్రాజెక్టు

121-

*8789- సర్వశ్రీ డి. రాజగోపాల్ (అచంట), బి. వెంకటేశ్వరరావు (మధిర), ఎస్. రాఘవరెడ్డి (నకిరేకల్), పి. రామయ్య (నిడుమోలు):- చిన్నతరహా నీటిపారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు, వాడపల్లి సమీపంలోని ఎత్తిపోతల ప్రాజెక్టు విపరీతంగా జాప్యమవుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఇంకను జాప్యం జరగకుండా సదరు ప్రాజెక్టును పూర్తి చేయుటకు తీసుకున్న చర్యలెవ్వి;

(ఇ) సదరు ప్రాజెక్టు ఎప్పటిలోగా పని చేయడం ప్రారంభించగలదు?

చిన్న తరహా నీటిపారుదల శాఖ మంత్రి (డాక్టర్ పి. శంకరరావు):-(అ) అవునండి. 1990 మే నెలలో వచ్చిన భారీ వరదల కారణంగా మట్టితో్ర్వ్వే నిర్మించిన జాక్‌వెల్ కమ్ పంప్‌హౌస్ కూలిపోయింది. దీనికి తోడు నిధుల కొరత కూడ ఏర్పడింది. ఈ కారణాల మూలంగా పథకాన్ని పూర్తి చేయడంలో జాప్యం జరిగింది.

---

An asterisk before the name indicates confirmation by the Member.

(అ) మిగిలిన పనిని 1992-93 సన్నకారు, పేద రైతుల సహాయ కార్యక్రమం పథకం క్రింద చేర్పడమయింది. పనులు మరుకుగా కొనసాగుతున్నాయి. ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి అన్ని ఏర్పాట్లను చేయడమయింది.

(ఇ) 1994, జూన్ నాటికి ఆ పథకాన్ని ప్రారంభించడానికి కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

శ్రీ డి. రాజగోపాల్:- వాడపల్లి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు ఎప్పుడు పూర్తి చేస్తారు? దీనికి మొత్తం గ్రాంట్ ఎంత అంచనా వేశారు? ఎంత రిలీజ్ చేశారు? ఈ ప్రాజెక్టు ఎన్ని ఎకరాల ఆయకట్టుకు ఉపయోగంగా వుంటుంది? అక్కడ జీవనాధార పథకం క్రింద 29 సామూహిక గొట్టపు బావులు రు. 1 1/2 లక్షలు ఖర్చు చేసినా పూర్తి కానటువంటి విషయం వాస్తవమేనా? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

డాక్టర్ పి. శంకరరావు:- ఇది ఒరిజినల్‌గా 1988వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో శాంక్షన్ చేయడం జరిగింది. ఇప్పుడు ఎస్టిమేషన్ రు. 29 లక్షల 30 వేలు చేశారు. ఆయకట్టు 850 ఎకరాలు ఖరీఫ్, రబీ పంట క్రింద అదే విధంగా 251 మంది షెడ్యూల్డ్ బెనిఫిషరీస్ అక్కడ వున్నారు. టోటల్ విలేజెస్ ఏడు. ఇంక్లూడింగ్ ఆరు హామ్లెట్స్. దీనిని ఒరిజినల్‌గా 1988వ సంవత్సరంలో ఐ.టి.డి.ఎ. కె.ఆర్. పురం వెస్ట్ గోదావరి వాళ్ళు ఫుల్ ఫండ్స్ ప్రొవైడ్ చేస్తామని దాని విషయంలో రు. 5 లక్షలు కేటాయించారు. అనుకోని పరిస్థితులలో 1989వ సంవత్సరం మే నెలలో 19వ తారీఖున వచ్చిన తుఫాను వలన అక్కడ డ్యామేజ్ జరిగి వర్క్స్ ఆగిపోయాయి. ఈ మధ్యనే కలెక్టర్‌గారు 1992-93వ సంవత్సరం ఎస్.ఎస్.ఆర్. రేట్స్ ప్రకారం 7-11-1993న ఆర్.ఓ.సి.నెం. బి1-3817 ద్వారా రు. 48 లక్షల 30 వేలు అంచనా వేసి శాంక్షన్ చేయడం అయింది. డి.ఆర్.డి.ఎ. ద్వారా 50 శాతం ఫండ్స్ ఇస్తున్నారు. 50 శాతం అంటే రు. 24 లక్షల 15 వేలు. అదే విధంగా ఐ.టి.డి.ఎ. ద్వారా 25 శాతం అంటే రు. 12.07 లక్షలు అదే విధంగా స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ క్రింద రు. 12 లక్షల 8 వేలు ఇవ్వడం జరిగింది. టోటల్ స్కీమ్‌కు రు. 49 లక్షల 30 వేలు ఖర్చు అవుతుంది. దీనిని జూన్ నాటికి పూర్తి చేస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మైనర్ ఇరిగేషన్ సంవత్సరం యొక్క పరిస్థితి మంత్రిగారు చెప్పిన సమాధానంతో అర్థం అవుతున్నది. ప్రాజెక్టు 1988వ సంవత్సరంలో మొదలు పెట్టారు. ఇప్పుడు 1994వ సంవత్సరంలో వున్నాము. అంటే ఆరు సంవత్సరాల నుంచి మైనర్ ఇరిగేషన్ పైన 800 ఎకరాలు పారేది మొదలు చేసుకుంటూ వస్తున్నారు. 1988వ సంవత్సరంలో మొదలు పెడితే 1990వ సంవత్సరంలో కూలింది. మొత్తం ఎస్టిమేషన్ ఎంత? ఇప్పుడు మరల రివైజ్ ఎస్టిమేషన్ కాస్ట్ ఎంత పెరిగింది? పెరగడానికి బాధ్యులు ఎవరు? పూర్తి చేయకపోవడానికి ఆలస్యానికి కాంట్రాక్టర్లు కారణమా, లేక ఇంజనీర్లు కారణమా, లేక డబ్బు లేకపోవడం కారణమా? లేక ప్రభుత్వం అగ్రిమెంట్ ప్రకారం ఈ పని ఎప్పుడు పూర్తి కావలసి వున్నది?

డాక్టర్ పి. శంకరరావు:- అధ్యక్షా, కాంట్రాక్టర్స్ అగ్రిమెంట్ అయిన తరువాత అది కొలాప్స్ అయింది. తరువాత తుఫాను వచ్చినప్పుడు బ్రాక్‌కౌట్ అయింది. దాని వలన

జాప్యం జరిగింది. తరువాత దానిని రీ ఎస్టిమేట్ చేసి మైనర్ ఇరిగేషన్ యియర్. క్రింద సన్నకారు, చిన్నకారు రైతులకు పెద్ద ఎత్తున చేయూతను యివ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన పథకం క్రింద ఈ సంవత్సరం పూర్తి చేయాలని, అక్కడ వున్న వాళ్ళు బెనిఫిషిరీస్ ట్రయిబల్స్ కావడం వలన ఎంత ఖర్చు అయినా సరే పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. దీనిని 1994వ సంవత్సరం జూన్ నాటికి పూర్తి చేస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఎంత ఖర్చు అయినా సరే అంటున్నారు రివైజ్ ఎస్టిమేషన్ చేశారు గదా? దానికి తగినంత అమౌంట్ కేటాయించారా? ఎంత ఖర్చు అయినా సరే అంటే మరల రివైజ్ చేస్తారా?

డాక్టర్ పి. శంకరరావు:- ఇప్పుడు లేటెస్ట్ ఎస్టిమేషన్ ప్రకారం రు. 48 లక్షల 30 వేల ఖర్చు అవుతుందనే విషయంలో పాట్రన్ ఆఫ్ ద ఫండింగ్ కూడా తెలియజేశారు. ఫండ్స్ కూడా కేటాయించారు. చురుకుగా పనులు జరుగుతున్నాయి. జాప్యం లేకుండా జూన్ నాటికి నీరు అందించే విధంగా కార్యక్రమాలను చేపడతాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- రోశయ్యగారికి నేను మనవిచేస్తున్నాను. అలస్యం అయినందుకు రు. 28 లక్షల ఎస్టిమేషన్ ఇప్పుడు రు 50 లక్షలకు పెరిగింది. ఎందుకంటే డబ్బు లేదన్నారు. మరి ఇప్పడేమో రు. 28 లక్షలది రు. 78 లక్షలకు తీసుకువచ్చాము. దీనిని బట్టి మన వొరవడు ఎలా వున్నదినేది ఆలోచించండి.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, వాడపల్లి, కొవ్వూరు ఏరియా ప్రాజెక్టు కృష్ణా ప్రాంతం రైతులకు ఉపయోగపడుతుంది. కాని ఇప్పుడు మంత్రిగారి సమాధానం చూసినట్లయితే అక్కడ ప్రజల విషయంలో అలక్ష్యం చేయబడుతున్నట్లు అర్థం అవుతున్నది. రివైజ్ ఎస్టిమేట్ ఇంకా పెరుగుతుందా, లేకుంటే ఇప్పుడు ఎస్టిమేట్ చేసినది సరిపోతుందా అనేది వారు సమాధానంలో చెప్పలేదు. ఆ మొత్తాన్ని వారు చెప్పిన సమయం లోపల సరిగ్గా ఖర్చు చేస్తారా? మరల ఎక్స్‌టెండ్ అయ్యే దానికి అవకాశం వుంటుందా? ఇప్పటి వరకు వారి పర్ఫార్మెన్స్ చేసినట్లయితే అది పూర్తిగా అలక్ష్యం చేయబడిందనేది కనబడుతున్నది ఈ అలక్ష్యం ఇంకా కొనసాగదనే గ్యారంటీ ఏమయినా ఇస్తారా? పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని బి. ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఏమేమి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. కాగితాల మీద పనులా, లేకపోతే మట్టి తీసి కడుతున్నారా? లేక రాళ్ళు పెడుతున్నారా? కాల్వలు త్రవ్వుతున్నారా? ఆ పనులు ఏమిటి? ఇంత కాలంలో పూర్తి అవుతుందనేది ఎస్యూరెన్స్ కావాలి? లేకపోతే ఇప్పుడు మంత్రిగారు చెప్పినది ఎస్యూరెన్స్‌గా భావించవచ్చునా?

డాక్టర్ పి. శంకరరావు:- అధ్యక్షా, మొట్టమొదట 17 సార్లు టెండర్స్ పిలిచారు. 17 సార్లు కూడా సరైన టెండర్స్ రాని కారణం చేత 18వ సారి మరల టెండర్స్ పిలవడం, వాళ్ళు రావడం, అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. రెండు టెండర్స్ రావడం జరిగింది.

1989వ సంవత్సరం మే నెలలో టెండర్స్ ఫైనల్లైజ్ చేసి వర్క్స్ అప్పగించడం జరిగింది. 1989వ సంవత్సరం డిసెంబర్ నాటికి రు. 5 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. అనుకోని పరిస్థితులలో 1990వ సంవత్సరం మే నెలలో తుఫాను రావడం వలన పనులకు డ్యామేజ్ జరగడంతో ఆలస్యం అయింది. అదే గాకుండా కాంట్రాక్టర్లు కూడా బ్లాక్‌లిస్ట్ అయ్యారు.

శ్రీ డి. రాజగోపాల్:- 1994వ సంవత్సరం జూన్ నాటికి తప్పనిసరిగా ఈ ప్రాజెక్టును పూర్తి చేసి కృష్ణా ప్రాంత వాసులకు నీరు అందిస్తారా? జీవనాధార పథకం క్రింద 29 సామూహిక గొట్టపు బావులకు రు. 1 1/2 లక్షలు శాంక్షన్ చేసినా పనులు పూర్తి కాలేదు. దాని వలన అక్కడ నష్టం జరుగుతూ వున్నది. ఆ సామూహిక గొట్టపు బావులను ఎప్పుడు పూర్తి చేస్తారు?

డాక్టర్ పి. శంకరరావు:- అధ్యక్షా, ఇప్పుడు పని ఏ స్టేజిలో వున్నదనే దానికి సివిల్ వర్క్‌కు టోటల్ రు. 24 లక్షల 45 వేలు ఖర్చు అవుతుంది. ఈ రోజు వరకు రు. 6 లక్షల 11 వేలు ఖర్చు చేయడం జరిగింది. అదే విధంగా మెకానికల్, ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్స్‌కు రు. 13 లక్షల 86 వేలు ఖర్చు అవుతుంది. అది ఆర్డర్ కూడా యివ్వడం జరిగింది. అదే విధంగా సర్వీస్ లైన్ ఛార్జెస్ మరియు అదర్ డిపాజిట్స్ ఎ.పి.ఎస్.ఇ.బి. క్రింద రు. 1 లక్ష 50 వేలు ఖర్చు అయింది. ఎక్సెస్ ఇంక్లూడింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్ మరియు ఇన్వెస్టిగేషన్ ఛార్జెస్‌కు రు. 8 లక్షల 49 వేల ఖర్చు అవుతుంది. ఇప్పటి వరకు రు. 3 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. బ్యాలెన్స్ వర్క్ మొత్తం ఎట్టి పరిస్థితులలో కూడా ఖరీఫ్ సీజన్‌కు నీరు అందించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది. ఇప్పుడు డిపార్ట్‌మెంటు ద్వారా దాని పని చేపట్టాము.

**RURAL LIBRARIES**

**122-**

***9418-Q.- Sri K. R. Suresh Reddy (Balakonda):- Will the Chief Minister be pleased to state:**

**(a) whether it is a fact that there is a heavy demand to start Rural Libraries;**

**(b) whether it is also a fact that there is a ban on starting new Rural Libraries; and**

**(c) if so, the steps taken to meet the demand of public from Rural Areas?**

**On behalf of Chief Minister, Minister for Primary and Secondary Education (Dr. P.V. Ranga Rao):- (a) Proposals to open 13 Rural Libraries in certain Districts of the State have been received and the same are under consideration of the Government.**

(b) No Sir,

(c) Does not arise..

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి:– అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలోని లైబ్రరీల విషయం మంత్రివర్యులు చెప్పారు. 13 రూరల్ ఏరియా లైబ్రరీస్ కోసం సర్వీస్ డిస్ట్రిక్ట్ నుండి ప్రాతిపాదనలు వచ్చాయని అన్నారు. ఈ రోజు గ్రామ పంచాయతీ నుంచి సుమారు నాలుగు శాతం లైబ్రరీ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. లైబ్రరీలు లేని గ్రామాల నుంచి కూడా ఈ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. ఈ రోజు ఒక గ్రామంలో లైబ్రరీ మొదలు పెట్టాలంటే దానికి అవసరాలు ఏమిటి? ఈ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో ఎన్ని లైబ్రరీలు అవసరం వుంటే అన్ని శాంక్షన్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదా?

డాక్టర్ పి.వి. రంగారావు:– అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో లైబ్రరీలు ప్రారంభించడానికి జిల్లా గ్రంథాలయ సంస్థ దగ్గర హౌస్ ట్యాక్స్ ద్వారా ఏర్పడ్డ 8 శాతం ట్యాక్స్ పూల్ అప్ అయిపోతుంది. ఈ జిల్లా గ్రంథాలయ సంస్థ వారు వారి దగ్గర వున్న డబ్బు ఆధారంగా గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాలు ప్రారంభం చేయడానికి అవకాశం వుంటుంది. వాటిని పరిశీలించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తూ వుంటారు. బ్రాంచ్ లైబ్రరీస్‌కు రు. 45 వేల రికరింగ్ ఎక్స్‌పెండిచర్ వుంటుంది. నాన్ రికరింగ్ ఎక్స్‌పెండిచర్ రు. 20 వేలు వుంటుంది. టోటల్ రు. 65 వేల ఖర్చు వుంటుంది. అదే విధంగా విలేజ్ లైబ్రరీస్‌కు రికరింగ్ ఎక్స్‌పెండిచర్ రు. 6 వేల 250. నాన్ రికరింగ్ ఎక్స్‌పెండిచర్ రు. 11 వేలు వుంటుంది. మొత్తం రు. 17 వేల 250 వుంటుంది. బుక్ డిపాజిట్ స్కీమ్ క్రింద సంవత్సరానికి రు. 360 మాత్రం ఖర్చు అవుతుంది. ప్రతి బ్రాంచ్ లైబ్రరీలో 25,000 నుంచి 35,000 వరకు పుస్తకాలు వుంటాయి. విలేజ్ లైబ్రరీస్‌లో 2,000 నుంచి 3,000 వరకు పుస్తకాలు వుంటాయి. వారి దగ్గర వున్న డబ్బు ఆధారంగా జిల్లా గ్రంథాలయ సంస్థ వారు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తారు. 13 ప్రాతిపాదనలు ప్రభుత్వం దగ్గర వున్నాయి. వీలైనంత త్వరలో వాటిని శాంక్షన్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. అలాంటి ప్రతిపాదనల వివరాలు నా దగ్గర వున్నాయి. నెల్లూరు జిల్లాలో పాత మేమగల్లు, నిజామాబాద్ జిల్లాలో ఫతేపూర్, కర్నూల్ జిల్లాలో నందవరం, కృష్ణా జిల్లాలో ముప్పాళ, గుంటూరు జిల్లాలో చిలకలూరిపేట, రంగారెడ్డి జిల్లాలో కూకట్‌పల్లి, ఉప్పల్, ఏకలవ్యనగర్ ఇలా 13 ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గర వున్నాయి. వాటిని పరిశీలించి అన్ని అర్హతలు వుంటే శాంక్షన్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):– ఇప్పుడు మంత్రిగారు గ్రామీణ ప్రాంతాలలోని 13 గ్రంథాలయాల పేర్లు చదివారు. వాటి ఎస్టిమేటెడ్ కాస్ట్ రు. 17 వేల 250 అన్నారు. నా నియోజకవర్గంలో శాఖా గ్రంథాలయం స్థాపించమని అన్ని హంగులతో ప్రపోజల్స్ పంపించడం జరిగింది. వాటి సంగతి పరిశీలించలేదు. 13 గ్రామీణ గ్రంథాలయాల ప్రపోజల్స్ మాత్రం ప్రభుత్వం తీసుకున్నట్లు చెప్పారు. విషయం లేదన్నారు. నేను ఎవో్రప్ అయితే దీనికి విషయం వున్నది. డబ్బు లేదు కాబట్టి అవకాశం లేదు అని

అధికారులు చెబుతున్నారు మరి ఈ హౌస్‌లో మంత్రిగారు చెబుతున్నది నిజమా, లేకపోతే అక్కడ అధికారులు చెబుతున్నది నిజమా? ప్రభుత్వం అడిగిన అమౌంట్ మేము కడితే శాఖా గ్రంథాలయాలు ప్రారంభించడానికి సిద్ధంగా వున్నారా?

మిస్టర్ స్పీకర్:– ఏదయినా రాజుగారు అన్నది నిజం.

డాక్టర్ పి.వి. రంగారావు:– అధికారులు రాజుగారికి ఏమి చెప్పారో తెలియదు. మంత్రిగారికి అధికారులు మాత్రం సరైన సమాచారం అందజేశారు. ఆ ప్రతిపాదలు ఏమయినా వుంటే పంపిస్తే ప్రభుత్వం తరపున ఏ మాత్రం అవకాశం వున్నా ఆ ప్రతిపాదనలు అంగీకరించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ డి. శివరామరాజు:– ఆ గ్రంథాలయాలు స్థాపించేటట్లు తమరు చూస్తే వాటికి తమరి పేరు పెట్టుకుంటాము.

మిస్టర్ స్పీకర్:– నడుమ నా పేరు ఎందుకు. బ్రతికేది చాలా వున్నది.

డాక్టర్ పి.వి. రంగారావు:– అధ్యక్షా, ఈ ప్రతిపాదనలు జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా వస్తాయి. వాటి ద్వారా పంపిస్తే తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):– అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాల పటిష్టత చాలా ఆమోదయోగ్యమయినది. గ్రంథాలయాలు పటిష్టంగా పని చేయాలి. అవినీతికి దూరంగా వుండి పని చేయాలి. సక్రమమైన వారిని ఎన్నుకోవాలనే మార్గదర్శక సూత్రాల ప్రకారం చేస్తున్నాం. కానీ దురదృష్టవశాత్తు నల్గొండలో 18 పోస్టుల ఎంపికలో వేలాది రూపాయలు తీసుకున్నారు. అది ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఏమి చర్య తీసుకున్నారో తెలియజేయాలి. అప్పాయింట్‌మెంట్స్‌లో జరిగిన అవకతవకలు ప్రభుత్వం దృష్టికి తెచ్చాము. ఒక్కొక్క పోస్టు రు. 40 వేలకు అమ్ముకున్నారు. ఆ విషయాల మీద చర్య తీసుకుంటామన్నారు. ఏ చర్య తీసుకున్నారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ పి.వి. రంగారావు:– అధ్యక్షా, వివరాలు పంపిస్తే తప్పకుండా పరిశీలించి చర్య తీసుకుంటాము.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– ముఖ్యమైన ఇష్యూ సర్. జీరో అవర్‌లో రెయిజ్ చేయడం కోసం 15 రోజుల ముందే నోటీసు ఇచ్చాము. నరసింహులుగారు కూడా రెయిజ్ చేశారు. వివరాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. పత్రికలలో కూడా వచ్చింది. నిరుద్యోగులందరు రిప్రజెంట్ చేసుకున్నారు. మేము పంపించాము. ఇంకా వివరాలు అడిగితే ఎలా? తక్షణమే ఎంక్వయిరీ వేసి అప్పాయింట్‌మెంట్ ఛేంజ్ చేసి చర్య తీసుకోండి. అవినీతిని ఎంకరేజ్ చేయకండి.

డాక్టర్ పి.వి. రంగారావు:- ఉద్యోగాలను అమ్ముకున్నారని అన్నారు. ఉద్యోగాలలో జాయిన్ అయినట్లు గదా. మరి నిరుద్యోగులు ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో రెయిజ్ చేయడానికి మనకు నోటీసు వచ్చి 15 రోజులు అయింది. జీరో అవర్‌లో రెండు సార్లు ప్రస్తావనకు వచ్చింది. అందుచేత దీని మీద త్వరలో చర్య తీసుకొండి.

డాక్టర్ పి.వి. రంగారావు:- తప్పకుండా ఎంక్వయిరీ చేసి తగిన చర్య తీసుకుంటాము.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథరెడ్డి (అలంపూర్):- నిధుల కొరత వుందని ప్రతిసారి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌లు వాళ్ళ బాధలు వ్యక్తం చేస్తున్నారు నిధుల కొరత వల్ల జిల్లా గ్రంథాలయ సంస్థల ఛైర్మన్లు ప్రతిసారి వాళ్ళ బాధను వ్యక్తపరుస్తున్నారు. నిధుల కొరత వల్ల అసలు మేము గ్రామీణ స్థాయిలో లైబ్రరీలకు న్యూస్ పేపర్స్ కూడ సప్లయి చేయని పరిస్థితుల్లో ఉన్నాం, సిబ్బందికి జీతభత్యాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నామని చెప్పుతున్నారు. గ్రామీణ స్థాయిలో, మునిసిపల్ స్థాయిలో రూపాయికి నాలుగు పైసలు చొప్పున లైబ్రరీ సెస్ వసూలు చేస్తున్నారు. కాని వాటి అన్నింటిని కలెక్టు చేసి, గ్రంథాలయ సంస్థలకు జమచేయకుండా, వాళ్ళ జీతభత్యాలకు గానీ, టి.ఏ. లేదా మిగతా వాటికి వాడుకొంటున్నారు. దాని వల్ల లైబ్రరీల నిర్వీర్యం అయిపోతున్నాయి. కాబట్టి లైబ్రరీ సెస్ రెగ్యులర్‌గా జమ కావడానికి, గ్రంథాలయ సంస్థలను పటిష్టం చేయడానికి, గ్రామీణ లైబ్రరీల్లో క్రొత్తగా పుస్తకాలను యాడ్ చేయడానికి మీరు ఏమి చర్యలు తీసుకొంటారు. కలెక్టు చేయబడిన లైబ్రరీ సెస్ జిల్లా గ్రంథాలయ సంస్థలకు పూర్ అయేటట్లు చేస్తారా?

మిస్టర్ స్పీకర్:- టాక్స్‌తోనే లైబ్రరీ సెస్ కూడ కలెక్టు అవుతుందని మీకు తెలియనది కాదు. టాక్స్ కలెక్షన్ సరిగా కావడం లేదు, కాబట్టి లైబ్రరీ సెస్ ఒక్కటే ఎట్లా కలెక్టు చేస్తారు?

డాక్టర్ పి.వి. రంగారావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డిగారు చెప్పింది నిజమే. లైబ్రరీ సెస్ కొన్ని కలెక్టు కావడం లేదు. కలెక్టు అయిన చోట్ల కూడ దానిని మరొక కార్యక్రమం కోసం ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కాని వీలైనంతవరకు నిధుల కొరతే మాకు అతి ప్రాముఖ్యమైనది. నిధుల కొరత లేకపోతే, మేము ఇన్నో లైబ్రరీలు స్టార్టు చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ హౌస్ టాక్స్ వల్ల, ప్రాపర్టీ టాక్స్ వల్ల వేసే సెస్ అంతా జిల్లా గ్రంథాలయ సంస్థల వద్ద పూల్ అప్ అవుతుంది. వారు ప్రతిపాదనలు మాకు పంపిస్తే, అవసరమయితే, అదనపు నిధులు సేకరించి అయినా, వీలైనన్ని ఎక్కువ గ్రంథాలయాలు ప్రారంభించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం. గ్రంథాలయాల ప్రాముఖ్యత ప్రభుత్వానికి తెలియంది కాదు. అయినా,

ప్రతిపాదనలు జిల్లా గ్రంథాలయ సంస్థ నుండి రావలసిన అవసరం ఉంది. ఇప్పటి వరకు మాకు 13 ప్రతిపాదనలు వచ్చాయి. వాటిని ఆధారంగా చేసుకొని వీల్కైనంత తొందరగా, మాకు ఉన్న నిధుల పరిమితని దృష్టిలో పెట్టుకుని వీల్కైనన్ని ఎక్కువ గ్రంథాలయాలు ప్రారంభించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీమతి ఈ. సీతారామమ్మ (కూచినపూడి) :– జిల్లా గ్రంథాలయ సంస్థల నుండి ప్రతిపాదనలురావలసి ఉన్నదని మంత్రివర్యులు చెప్పారు. అధ్యక్షా, అసలు గ్రామీణ గ్రంథాలయాల్లో పుస్తకాలు ఉన్నాయో అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. రెండవది, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న లైబ్రరీల బిల్డింగ్స్ పడిపోతున్నాయి. వాటి గురించి ఏమైన చర్య తీసుకొంటారా? ఆ బిల్డింగ్స్‌ను రిపేరు చేస్తారా? గుంటూరు జిల్లా నుండి ఒక్క దాని కొసమే ప్రపోజల్స్ వచ్చాయని మంత్రిగారు చెప్పారు. కాని చాల పంపించారు. వాటి మీద ఏమైన చర్య తీసుకొంటారా? ఈ మూడు ప్రశ్నలకు సమాధానం చెప్పమనండి.

డాక్టర్. పి.వి. రంగారావు:– అధ్యక్షా, గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థవారు గుంటూరు జిల్లాలో ఏ ఏ ప్రాంతాల్లో గ్రంథాలయాలను ప్రారంభించాలో ప్రతిపాదలను పంపించారు. సీతారామమ్మగారు పెద్దవారు. గ్రామీణ గ్రంథాలయాలోల్ల పుస్తకాలే లేవన్నారు. అది సరైనది కాదు. ప్రతి గ్రామీణ గ్రంథాలయంలో 2 వేల నుండి 3 వేల వరకు పుస్తకాలు ఉంటాయి. అదే విధంగా శాఖ గ్రంథాలయాల్లో 20 వేల నుండి 30 వేల దాక పుస్తకాలుంటాయి. ఇక మూడవ ప్రశ్నకు.....

(ఇంటరప్షన్)

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:– స్పీకర్ సార్, గ్రామ పంచాయతీల నుండి, లైబ్రరీలు ఉన్నా లేకపోయినా, 4 శాతం లైబ్రరీ సెస్ ఖచ్చితంగా వసూలు చేస్తున్నారు. ఆ విధంగా వసూలు అయిన సెస్ జిల్లా గ్రంథాలయాలకు జమ చేయాలి. కాని ఆ డబ్బును ఎక్కువమటుకు They are spending in municipalities. అటువంటి డిస్పారిటీస్ లేకుండా....ఇప్పుడే మంత్రివర్యులు చెప్పారు, గ్రామీణ ప్రాంతాల్లో లైబ్రరీలు స్టార్ట్ చేయాలంటే నిధులు కొరత ఉండదని. కాబట్టి ఒక గ్రామంలో లైబ్రరీ స్టార్ట్ చేయడానికి ప్రి-రిక్విజిట్‌గా గ్రామస్తులు ఫార్మాలిటీస్ కంప్లీట్ చేస్తే మీరు లైబ్రరీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా? రెండవది, ఇప్పుడు కేవలం 13 ప్రతిపాదనలు మాత్రమే వచ్చాయని మంత్రివర్యులు చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ నుండి హైదరాబాద్ వరకు... The proposals have not be forwarded. కారణం ఏమిటో నాకు తెలియదు. జిల్లా గ్రంథాలయ సంస్థ వారు ప్రపోజల్స్‌ను త్వరగా పంపించడానికి మీరు ఏమైన చర్యలు తీసుకొంటారా?

డాక్టర్ పి.వి. రంగారావు:- అధ్యక్షా... This is not true that the proposals are not being forwarded to the Government. Since 13 proposals are already pending with the Government, it shows that the proposals have been forwarded to us from the District Libraries. Therefore.....

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- క్రొత్త లైబ్రరీల కొరకు.

డాక్టర్ పి.వి. రంగారావు:- ఇప్పుడు వచ్చిన ప్రతిపాదనలు క్రొత్త గ్రంథాలయాల ఏర్పాటు కోసమే ఉన్నాయి. అవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. వాటిని వీలైనంత తొందరగా సాంక్షన్ చేయడానికి ప్రయత్నం చేస్తాం.

మిస్టర్ స్పీకర్:- కలెక్టు చేసే శాతం సెస్ మున్సిపాల్టీలకు పోతున్నది. గ్రామీణ లైబ్రరీలకు పోవడం లేదంటున్నారు. గ్రామీణ లైబ్రరీలకు ఎక్కువ డబ్బు రావడానికి మీరేమైనా తీసుకొంటారని అడుగుతున్నారు.

డాక్టర్ పి.వి. రంగారావు:- అది జిల్లా గ్రంథాలయ సంస్థ చూస్తుంది. వారి ప్రతిపాదనలనే ప్రభుత్వం పరిశీలించి, ఆమోదిస్తుంది.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:- మన రాష్ట్రంలో క్రొత్తగా 13 గ్రామీణ గ్రంథాలయాలు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు వచ్చాయని గౌరవ మంత్రిగారు చెప్పారు. అందులో తూర్పు గోదావరి జిల్లా నుండి ప్రతిపాదనలు ఉన్నాయా? తరువాత త్వరితగతిన గ్రంథాలయాలను అభివృద్ధిపరిచేందుకు 1989లో, పౌర గ్రంథాలయాల సంస్థకు ఒక పరిషత్ ఏర్పాటు చేయాలని చెప్పి ఒక చట్టం చేయడం జరిగింది. ఆ పరిషత్ ఏమైనది? పరిషత్ ప్రారంభించారా? లేదా? దాని వివరాలు తెలియచేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. మూడవది, కలకత్తాలోని రాజారాంమోహన్‌రాయ్ ఫౌండేషన్ వారు మన గ్రంథాలయ సంస్థలకు విరాళాలు ఏమైనా ఇస్తున్నారా? ఇస్తే, ఎంత ఇస్తున్నారా? ఆ వివరాలను కూడ తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ పి.వి. రంగారావు:- అధ్యక్షా, తూర్పు గోదవరి జిల్లా నుండి ప్రత్యేకమైన ప్రతిపాదలను ఏవి జిల్లా గ్రంథాలయ సంస్థ నుండి పంపించలేదు.

## కరుమూరు సర్పంచ్‌పై విచారణ

123-

*9194-సర్వశ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి, టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట), ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్):-

పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రోజ్‌గార్ యోజన నిధులు దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై రేపల్లె మండలం (గుంటూరు జిల్లా) కరుమూరు గ్రామ సర్పంచ్‌పై విచారణ జరిపిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, విచారణలో తేలిన విషయాలేమి, దోషిపై తీసుకున్న చర్యఏమి?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) 1964, ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీల చట్టంలోని 50 (9) సెక్షను క్రింద సర్పంచ్‌ను సస్పెండు చేయడమయింది. సదరు చట్టంలోని 50 (3)వ సెక్షన్ క్రింద విచారణ కొనసాగుతున్నది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:– ఈ సర్పంచ్‌గారు ఎన్ని లక్షల రూపాయలు మిస్ అప్రాప్రియేషన్ చేశాడనే అభియోగం మీద సస్పెండ్ కాబడ్డాడు అన్నది ఒకటి. రెండవది, ప్రస్తుతం, ఆయన సస్పెన్షన్‌లో కొనసాగుతున్నారా? మూడవది, ఎంక్వయిరీ ఎప్పుడు పూర్తి చేసి ఈ సర్పంచ్‌గారిని పూర్తిగా రిలీవ్ చేస్తారు?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, సర్పంచ్ మీద ప్రధానంగా ఉన్నటువంటి అభియోగం – ఆయన ఎంక్వయిరీలో రికార్డులు ప్రొడ్యూస్ చేయలేదని ఒకటి. రెండు, ఎంక్వయిరీ జరిగేటప్పుడు హాజరు కాలేదని, మూడు, షో–కాజ్ నోటీసు ఇచ్చినా, దానికి జవాబు ఇవ్వలేదని, నాలుగు, 5 సంవత్సరాల నుండి జే.ఆర్.వై. ఫండ్స్‌కు సంబంధించి 2 లక్షల 35 వేల రూ. లకు లెక్కలు చూపలేదని. ఈ నాలుగు అభియోగాల మీద సర్పంచ్‌కు షో–కాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ షోకాజ్ నోటీసుకు జవాబు తేది 15–3–1994 వరకు టైముంది. Pending disposal of this action the Cheque Drawing Powers of the Sarpanch are withdrawn. ప్రొవిజన్స్ ఆఫ్ ది యాక్టు క్రింద ఏవైతే వున్నవో వాటిని ప్రభుత్వం తీసుకుంటుంది. Usually, these powers have been delegated to the District Collectors and Commissioners. కమీషనరుగా వారు యాక్టు ప్రకారం చర్య తీసుకుంటారని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ ప్రశ్న వేసి కూడా చాలా కాలమైంది. ఇప్పటివరకూ అభియోగాల మీద పూర్తి ఎంక్వయిరీ రిపోర్టు రాలేదు. ఈ విధంగా సదరు సర్పంచుల లాగా ఎంతమంది సర్పంచులమీద చర్య తీసుకున్నారు, ఎటువంటి చర్య తీసుకున్నారు, రోజ్‌గార్‌యోజన డబ్బు దుర్వినియోగం చేసిన వారు ఎంతమంది మీద చర్య తీసుకున్నారో వారి లిస్టు యిస్తారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– గౌరవ సభ్యులు ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే వివరాలు తెప్పించి చెబుతాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:–రోజ్‌గార్ నిధుల అక్కడ అక్కడా దుర్వినియోగం అవుతున్నాయి కనుక తక్షణమే చర్య తీసుకోడానికి జిల్లా స్థాయిలో కమిటీ వేసి మొత్తం విచారణ జరిపి చర్య తీసుకునే విషయం ఆలోచిస్తారా? దానిపైన విచారణ జరపకుండా స్టే యివ్వకుండా ఆదేశాలు యిస్తారా? కమిటీ పెట్టి దాని ద్వారా యాక్షను తీసుకోవాలి. విచారణ పూర్తయ్యేక అది తప్పని తేలితే అప్పుడు అమలుపై యివ్వవచ్చు. ఒకసారి తింటున్నారు, కలెక్టరు సస్పెండ్‌చేయగానే స్టే తీసుకుంటున్నారు. మళ్లీ మేయడానికి ఆస్కారం వుంటోంది. దానిని అరికట్టడానికి ఏదైనా భయం ఏర్పాటు చేయడానికి జిల్లా స్థాయిలో యిద్దరో ముగ్గురో అధికారులతో ఒక కమిటీని వేసి యాక్షను తీసుకునే యేర్పాటు చేయాలి. కఠినమైన చర్య తీసుకోవాలి.

Mr. Speaker:– Unless the Committees constituted....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– గౌరవ సభ్యులు సూచన చాలా ఆలోచించదగినది. జె.ఆర్.వై. నిధులు దుర్వినియోగం కావడానికి వీలు లేదని, గ్రామ గ్రామానికి ఒక విజిలెన్సు కమిటీ ఏర్పాటు చేయడానికి ఆలోచిస్తున్నామని మనవిచేస్తున్నాను. జె.ఆర్.వై. మాన్యువల్ ప్రకారం డబ్బు సర్పంచి డ్రా చేసే పని అతని పరిధిలో వుండి, ఆ గైడ్‌లైన్సు ప్రకారం 80:20 80 శాతం గ్రామ పంచాయతీకి, 20 శాతం జిల్లా పరిషత్తుకు నేరుగా అందజేయడంతో, దీనిని చెక్ చేయాలని, గ్రామ పరిధిలోపల విజిలెన్సు కమిటీని ఏర్పాటు చేయడానికి తీవ్రంగా ఆలోచిస్తున్నామని మనవి చేస్తున్నాను.

ఇకపోతే స్టే యివ్వరాదని గౌరవ సభ్యులు అన్నారు. మరి వారికి తెలుసు. చట్టం ప్రకారం కొన్ని పరిధులు వుంటాయి. స్టే యివ్వాలా వద్దా అని బ్లాంకుగా మనం చెప్పడానికి రాజ్యాంగపరంగా కొన్ని పరిమితులుంటాయి. వారు చెప్పిన అంశాలను దృష్టిలో వుంచుకుని కోర్టు స్టే యివ్వడానికి ముందు గవర్నమెంటుకు సగం డబ్బు కడితేనే వారికి స్టే అనే పద్ధతిలో ఆపుదల చేసి చెక్ చేయడానికి అవకాశముంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర:– మంత్రిగారు సమాధానం చెబుతూ షోకాజ్ నోటీసుల యిచ్చామని, సస్పెండు చేశామని అన్నారు. రోజ్‌గార్ యోజన క్రింద మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఎంత సొమ్ము కేటాయించడం జరిగింది? దానిలో ఎన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయి, వాటి వివరాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– సార్, దానికి ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే సరిపోతుంది. రాష్ట్రం మొత్తం కావాలంటే వాటి వివరాలు యిప్పుడు నా దగ్గర లేవు. ప్రత్యేకంగా అడిగితే తప్పకుండా గౌరవ సభ్యులకు సమాధానం చెబుతాను.

## ధర్మవరం కాలువ

124–

*7977–శ్రీ జి. నాగిరెడ్డి (ధర్మవరం):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పెన్న అహోబిలం రిజర్వాయరు కుడి కాలువ (ధర్మవరం కాలువ) పథకం పనుల నిర్వహణ ప్రస్తుతం ఏ దశలో ఉన్నది;

(ఆ) ఎప్పటిలోగా ధర్మవరం కాలువకు నీటిని విడుదల చేయడం జరుగుతుంది?

ముఖ్యమంత్రిగారి తరపున వాణిజ్యపన్నుల శాఖా మంత్రి (శ్రీ కె. ప్రభాకరరావు):– (అ) పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కుడికాలువ మొత్తం పొడవు 112 కి.మీ. ఈ మొత్తం పొడవులో నుంచి, 90, కి.మీ వరకు త్రవ్వకం పనులు పూర్తి అయ్యాయి. దీనిలోనుంచి 53 కి.మీ వరకు త్రవ్వకం పనులు, సి.ఎం., సి.డి. నిర్మాణం పనులు అన్ని విధాలా పూర్తి అయ్యాయి. ఈ కాలువ మిగిలిన పొడవులోని పనులను 1996, ఆగస్టు నాటికి పూర్తిచేయాలని సంకల్పించడమయింది.

(ఆ) అనుకున్న కార్యక్రమం ప్రకారం, 1994, జనవరి 26వ తేదీన 53.00 కి.మీ వరకు ధర్మవరం కాలువ (పెన్నా అహోబిలం బ్యాలెన్సింగు రిజర్వాయరు కుడి కాలువ)లోనికి నీటిని విడుదల చేయడమయింది. తద్వారా, 53.00 కి.మీ. వరకు గల 5 వేల ఎకరాల విస్తీర్ణానికి పాక్షికంగా ప్రయోజనం చేకూర్చడమవుతుంది.

శ్రీ జి. నాగిరెడ్డి:– సార్, ఈ కాలవకు మొక్కుబడిగా 1994 జనవరి 26వ తేదీన నీళ్ళు యిచ్చారన్న మాట నిజమే. కాని మంత్రిగారు చెప్పినట్లు 53 కిలోమీటర్ల వరకు 5 వేల ఎకరాలకు పాక్షిక ప్రయోజనం అందలేదు. అది సత్య దూరం. ఫస్టు ప్రయారిటీ జోన్ 53 కిలోమీటర్ల వరకు పన్నులన్నీ పూర్తయ్యాయి. కాని నిజానికి 53 కిలోమీటర్ల తర్వాతనే కరువుప్రాంతాలు ఎక్కువ ఉన్నాయి. అక్కడ పనులు చేపట్టాలంటే, పూర్తి చేయాలంటే మొదట యిచ్చిన అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ 197 కోట్ల పరిధిలోకి ఈ పనులు రావని అధికారులు చెబుతున్నారు. అదే నిజమైతే వెంటనే సెకండ్ ప్రయారిటీ జోన్‌కు ప్రభుత్వం అనుమతి మంజూరు చేస్తుందా? అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ రివైజు చేస్తారా? పనులు ఆగకుండా చూస్తారా? అక్కడ రైల్వే లైను, నేషనల్ హైవే కటింగ్సు మిగిలిపోయాయి, వెంటనే వాటికి పర్మిషన్లు తీసుకుని పనులు చేస్తారా? ధర్మవరం చెరువుకు నీళ్ళు ఎప్పుడు యిస్తారు? ఈ మధ్య అనంతపురం చెరవు సమ్మర్ స్టోరేజి ట్యాంకు తెగిపోయింది. ఆ ట్యాంకును మళ్ళీ కట్టడానికి ప్రభుత్వం చేతకావడం లేదు. అనంతపురంలో దప్పిక పూర్తిగా వుంది. అనంతపురానికి నీళ్ళు యివ్వాలంటే ధర్మవరం కాలవ నుంచి నీళ్ళు యివ్వాలి. నీళ్ళు ఈ సంవత్సరంలో అనంతపురానికి యిస్తారా?

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు సీనియర్ ప్రజా ప్రతినిధులు. మాజీ మంత్రులు. వారు కొంత పదజాలం ఉపయోగించారు. ప్రభుత్వం పని మొక్కబడి అన్నారు. ప్రభుత్వ అసమర్ధత అన్నారు. సాధారణంగా ఏ ప్రభుత్వమైనా, తమరి ప్రభుత్వమైనా అసమర్ధత అంటే ఒప్పుకునే పరిస్థితి లేదు. అలాగే అసమర్ధత అని చెప్పడం లేదు. ప్రయత్నం వుంది. The human effort is there. 53 కిలో మీటర్ల వరకు నీరు యివ్వడానికి ప్రయత్నం జరిగింది. జనవరి 26న గౌరవ మంత్రివర్యులు ప్రారంభోత్సవం చేశారు. 4.4. టి.ఎం.సి. దాకా నీరు డ్రా చేయడం జరిగింది. ఇది వాస్తవం. అలాగే టెయిల్ ఎండ్‌దాకా బిగినింగులో ప్రాబ్లమ్స్ వున్నాయి. Teething troubles will be there. In the course of time we can rectify these things. రెండవది అనంతపురం కెనాల్‌కు నీరు. ఒక సంతోషకరమైన విషయమేమంటే మొన్న 5వ తేదీన ముఖ్యమంత్రిగారు 0.5 టి.ఎం.సి. నీరు అనంతపురానికి యివ్వడానికి ప్రత్యేకంగా జి.ఓ.జారీ చేశారు. అలాగే 4.5 టి.ఎం.సి. నీరు నమ్ముకుని రైతులు పంటలు వేశారన్నారు. పంటలు వేయడానికి హామీ యివ్వలేదు. 4.5 టి.ఎం.సి. వాటర్ తీసుకుంటామని చెప్పాం. డ్రా చేయడం కూడా జరిగింది. There is no actual assurance as such to go in for the crop. Probably farmers.... ప్రభుత్వం ఫార్మర్సుకు నీరు యిస్తుందని ఆశతో పంట వేసుకోవడం జరిగింది. ప్రభుత్వం అన్ని ప్రయత్నాలూ చేసి వారికి సాధ్యమైనంతవరకు నీరు సరఫరా చేయడానికి ప్రయత్నం చేసింది. అనంతపురం ట్యాంకుకు శాశ్వత ప్రమాద నివారణ కోసం ఒక స్కీముకు రూ. 20 లక్షలతో మంజూరు అయింది. ఈ నీరు తీసుకోవడానికి కొన్ని వాగులు అడ్డంగా వున్నాయి. ఇవి రన్ చేయడం కోసం 20 లక్షలు శాంక్షను చేయడం జరిగింది. మానవ ప్రయత్నాలన్నీ చేయడం జరుగుతోంది. ప్రాజెక్టు ఎట్టి పరిస్థితులలోను అలస్యం కాదు. 53 కిలో మీటర్ల నుంచి 78.30 కిలో మీటర్లదాకా ఆగస్టు 1995 లోపల పని పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే ఆగస్టు 96 నాటికి మొత్తం 112 కిలోమీటర్ల వరకు పని పూర్తిచేసి ఇరిగేషన్ ఫెసిలిటీ 38 వేల 500 ఎకరాల వరకు నీరు ఇవ్వాలని ఉద్దేశ్యం ఇందులో 34 వేల ఎకరాలు కొత్తవి. 92-93 లో 14 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. 93-94లో కూడా 14 కోట్లు ఖర్చుపెట్టాము. 1994-95లో కూడా 14 కోట్లు ఖర్చు పెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. గ్రౌండ్ వాటర్ లెవల్ 4.5 పెరిగిందని చెప్పడానికి కూడా సంతోషస్తున్నాను. 9.10 ఉ.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి):- సార్, అనంతపూర్ జిల్లా దేశంలో పర్మినెంట్‌గా దుర్భిక్షానికి గురయ్యే జిల్లాలలో మొదటిది. అప్పుడు ప్రభుత్వం హామీ ఇచ్చారు. 4.4 టి.ఎం.సి. అదనంగా నీరు ఇస్తామని. వాస్తవానికి జస్ట్ 2 టి.ఎం.సి మాత్రమే వస్తోంది. అనంతపూర్ జిల్లాకు డ్రింకింగ్‌వాటర్ కూడా ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం 0.5 ఇస్తున్నారు. తుంగభద్ర ఎగువ కాలువ ద్వారా రెండపంటకు నీరు ఇస్తామని మంత్రులు హామీ ఇచ్చారు. పంటల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు డ్రింకింగ్ వాటర్‌కు అయితేనేమి, ఇరిగేషన్‌కు అయితేనేమి హామీ ఇవ్వడం జరిగింది. పెన్న అహోబిలం వద్ద మీటింగ్ జరిగిన సందర్భంలో మంత్రులు హామీ ఇచ్చారు. దానిని నెరవేర్చాలని కోరుతున్నాము.

శ్రీ కె. ప్రభాకరరావు:– అధ్యక్షా, హామీ ఇవ్వలేదు. రైతులు నీరు వస్తుంది అనే ఆశతో, పండుతుంది అనే ఆశతో పంట వేసుకోవచ్చు. నీరు కొత్తగా వదలిపెట్టడం జరిగింది. మంచినీరు విషయం. ఒక స్కీమ్ ప్రారంభం అయినప్పుడు కొన్ని టీతింగ్ ప్రాబ్లమ్స్ ఉంటాయి. సమయాన్ని బట్టి. We have to bear with patience a little bit of difficulty. డిపార్ట్మెంట్‌వారు మ్యాగ్జిమమ్ ప్రయత్నిస్తున్నారు. 4.4 టి.ఎం.సి ఎండింగ్ పాయింట్ వరకు డ్రా చేయాలని ట్రై చేస్తున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– సార్, ఆ పంటలను కాపాడాలని కోరుతున్నాను. 4.4 అన్నారు గానీ, 2 టి.ఎం.సి. మాత్రమే వస్తున్నది.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– సార్, అనంతపూర్ జిల్లా కరువు కాటకాలకు గురయే జిల్లా అన్ని పార్టీల వారు చెబుతున్నారు. దురదృష్ట వశాత్తు, 10 టి.ఎం.సి. అనంతపూర్ జిల్లాకు ఇవ్వాలని పెద్దమనుషులు ఒప్పందం. ఇది ఎట్లా అమలుజరుగుతుంది అని ప్రశ్న ద్వారా అడగాలని స్పెషల్ పర్మిషన్ అడిగాను. ఈ ధర్మవరం కాలువ ఎప్పుడు ప్రారంభింపబడింది? మొదటి ప్రశ్న ఎన్ని వేల ఎకరాలకు నీరు వస్తుంది. మీరు 5 వేలు అంటున్నారు మంచిదే. బలపరిచే వాటిని మేము బలపరుస్తాము. మొత్తం 112 కిలో మీటర్ల వరకు త్రవ్వితే ఎన్ని ఎకరాలకు నీరు రావడానికి అవకాశం ఉంది. How much money is needed for this? దీనికి ఎంత డబ్బుకావాలి?

శ్రీ కె. ప్రభాకరరావు:– స్పీకర్ సార్, ఈ టి.వి.టి.ఆర్. 1978లో ప్రారంభించారు. దీనికి టోటల్ యాకరేజ్ 38 వేల 500. ఇందులో 34 వేలు కొత్త ఆయకట్టు, 4 లక్షల 5 వేల కు ఎక్స్టిస్టింగ్ ఆయకట్టు స్టెబిలైజ్ చేయడం జరుగుతోంది. పని వాస్తవంగా 1981–82లో ప్రారంభించడం జరిగింది. దీనికి 15 కోట్లు కావలసి ఉంటుంది. ఇప్పటివరకు 92–93లో 14 కోట్లు, 93–94లో 15 కోట్లు, 94–95లో 14 కోట్లు ఖర్చుపెట్టాలని నిర్ణయించాము. 53 కిలోమీటర్లు వరకు సి.డి.ఆర్. వర్క్స్ అయిపోయింది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇంకా 112 కిలోమీటర్లు కాలువ త్రవ్వడానికి ఎంత మనీ కావాలి? అది చెప్పండి.

శ్రీ కె. ప్రభాకరరావు:– సార్, ఇప్పటివరకు 53 కిలోమీటర్ల వరకు చేశాము. 53 నుండి 73.30 వరకు 95 ఆగస్టునాటికి రీచ్ అవుతుంది. అక్కడినుండి 112 కిలో మీటర్లు 96 ఆగస్టు కంప్లీట్ చేయాలని ఒక టెంటేటివ్ ప్రోగ్రాం చేశాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మొత్తం 112 కిలోమీటర్ల వరకు కాలువ పూర్తి కావడానికి ఎంత డబ్బు కావాలి?

శ్రీ కె. ప్రభాకరరావు:– ఇంకా 15 కోట్లు కావాలి. 94–95లో ఇంకా 14 కోట్లు ఖర్చు పెడతాము. 112 కిలోమీటర్లు వేయడానికి 15 కోట్లు అయితే సరిపోతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అనంతపూర్ జిల్లాకు....

మిస్టర్ స్పీకర్:– ఎక్స్‌పెండిచర్ అడిగారు, చెప్పారు. 15 కోట్లు రిలీజ్ చేస్తున్నామని కూడా చెప్పారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– టోటల్ ఆయకట్టు 38 వేల ఎకరాలకు నీరు ఇవ్వాలి. 5 వేల ఎకరాలకు మాత్రమే ఇచ్చారు. ఈ రెండు సంవత్సరాలలో మొత్తం నీరు సప్లయి చేస్తారా?

Sri K. Prabhakara Rao:- Our sincere effort is there. That is why.... ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా....

Sri P. Nageswara Rao:- Any thing is a sincere effort. దానికి నేనేమీ అనడంలేదు.

మిస్టర్ స్పీకర్:– చేసే ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– వారు ద్రాచేసే దాంట్లో ఏమీ లోపం లేదు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ ప్రాజెక్టును కూడా చాలా సిన్సియర్‌గానే శంకుస్థాపన చేశారు. ఇప్పటివరకు అదింకా పూర్తి కాలేదు. ఇది కూడా 1979లో స్టార్టు అయింది. 81లో పని ప్రారంభించారు.

శ్రీ కె. ప్రభాకరరావు:– ఈ ప్రభుత్వం నిర్ణీతమయిన షెడ్యూల్ ప్రకారం సకాలంలోనే పూర్తి చేస్తుంది. 92–93లో 14 కోట్లు ఖర్చు పెట్టాము. 93–94లో 14 కోట్లు ఖర్చుపెట్టాము. 94–95లో కూడా 14 కోట్లకు ప్రొవిజన్ పెట్టడం జరిగింది. 95–96లో టోటల్ ప్రాజెక్టు పూర్తి అవుతుంది. ఈ ప్రభుత్వం తప్పకుండా 96 ఆగస్టు నాటికి పూర్తి చేస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):– సార్ మంత్రిగారు ఈ సంవత్సరం 5 టి.ఎం.సి. ఎడిషనల్‌గా ఇచ్చామని అంటున్నారు. 4.4. టి.ఎం.సి. మాత్రమే ఉంది కాబట్టి పంటలకు రక్షించాలి. ధర్మవరం కాలువ గానీ, పెన్న అహోబిలం గానీ ప్రారంభం అయిన తరువాత ముఖ్యమంత్రిగారు ఆ జిల్లా విజిట్ చేశారు. తాడిపత్రి, రాయదుర్గం, పుట్టపర్తి వచ్చినప్పుడు నీరు ఇవ్వడానికి వీలుకాదని పి.ఎం.గారు చెప్పారు. దానికి ప్రజలలో చాలా ఆందోళన ఉంది. 10 టి.ఎం.సి. ధర్మవరం కాలవకు ఇవ్వాలి. ఏవిధంగా ప్రొసీడ్ చేస్తున్నారు? ఈ సంవత్సరం 5 టి.ఎం.సి. కె.సి. కెనాల్ ఆధునికీకరణకు డైవర్టు చేస్తున్నారు. ఇకముందు ఏవిధంగా ప్రొసీడ్ చేస్తున్నారు? చెప్పండి.

శ్రీ కె. ప్రభాకరరావు:— అధ్యక్షా, ఈరోజున 53 కిలోమీటర్లకు 4.4 టి.ఎం.సి డ్రా చేయడం జరుగుతోంది. మిగిలిన కెనాల్ త్రవ్విన తరువాత మిగిలింది డ్రా చేయడం జరుగుతుంది. 95-96 ఆగస్టువరకు కంప్లీట్ అవుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— వాళ్ళు ఇచ్చిన నీరు ఈ సంవత్సరం వరకే అని క్లియర్‌గా జి.వో ఇచ్చారు.

శ్రీ కె. ప్రభాకరరావు:— నేను వారి డౌట్లు అన్నీ పూర్తిగా క్లియర్ చేశాను. ఇంకా అడిగితే, ఇదేమిటి సార్? అయినా, I am sure, I could able to clarify your doubts beyond doubt.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— నేను చెప్పాను అని ఖచ్చితంగా ఆయన చెబితే నేనేమి చెప్పను. పత్రికల వారు ఏమీ రాశారో ఏమి తెలియదు గానీ, అది నాకు ఆపాదించకండి.

మిస్టర్ స్పీకర్:— 15 కోట్లు ఈ బడ్జెట్‌లో ఖర్చు పెడతామని చెబుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— ఇస్తున్నారా? చెప్పండి. అది కూడా చెప్పకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:— 15 కోట్లు ఖర్చుపెడుతున్నామని చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— డబ్బు కాదు. వాటర్ ఎలొకేషన్ సార్. సి.ఎం. గారు చెప్పారు. పేపర్లో వచ్చింది. నేను కూడా చదివాను సార్.

మిస్టర్ స్పీకర్:— కన్సరన్ మినిస్టర్ చెప్పారు.

శ్రీమతి పి. శమంతకమణి (సింగనమల):— అధ్యక్షా, ఈ పి.ఎ.బి.ఆర్. డామ్ మా నియోజకవర్గంలో ఉంది. ఇప్పటివరకు ఇంత జాప్యం ఎందుకు జరిగిందంటే, 1972 నుంచి 1988 వరకు ప్రాజెక్టు పనులు సక్రమంగా జరిగాయి. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం 7 సంవత్సరాల కాలంలో ఆ పనులు సంపూర్తిగా నిలచి పోయాయి. ఆ డామ్ యొక్క పనులకు ఒక్క రాయి కూడా వేయడం జరుగలేదు. ఆ తరువాత మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 1990 సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రిగారు రు. 10 కోట్లు అదనంగా ఇవ్వడం వల్ల ఇప్పుడు ఆ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయి. ఆ ప్రభుత్వం యొక్క ఏడేళ్ళ కాలంలో ఈ ప్రాజెక్టు పనలు చేయకపోవడంవల్ల ఇంత లేట్ అయింది. అంతేకానీ, ఆనాడు ఏమి లేదు. ఈ అనంతపురం జిల్లా వారి మీద అంత ప్రేమ ఎందుకు పుట్టుకు వచ్చిందో నాకు అర్థం కావడంలేదు. ఈనాడు పాక్షికంగా అయినా కానీ,

4.5 టి.ఎం.సి.ల నీరు ముఖ్యమంత్రిగారు మంజూరు చేసినందుకు నేను అనంతపురం జిల్లా తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదనంగా ఇంకొక టి.ఎం.సి. నీటిని ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– ఆమె చక్కటి ఉపన్యాసం వినడానికి అవకాశం ఇచ్చారు. ఆ క్వశ్చన్ వేసిన వారికి అవకాశం ఇవ్వరా?

**Mr. Speaker:– I wanted to give him also. He has requested.**

శ్రీ టి. నాగిరెడ్డి:– ఆ అసలు ప్రశ్నకు సమాధానం చెప్పలేదు. నేను అడిగింది. ధర్మవరం చెరువుకు ఎప్పుడు నీరు ఇస్తారు అన్న నా ఒకటవ ప్రశ్నకు సమాధానం చెప్పలేదు. ఇంక రెండోది – తమరికి మనవి చేసేది, ముఖ్యమంత్రిగారు తాడిపత్రి, రాయదుర్గం, పుట్టపర్తి సభలలో స్పష్టంగా ఏ పరిస్థితులలోనూ ఈ ధర్మవరం కాలువకు కానీ, యాడికి కాలువకు కానీ, పెన్నా అహోబిలం బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌కు కానీ, శాశ్వత నీటి కేటాయింపు చేసేది లేదు, ఎవరు త్రవ్వకోమన్నరు ఈ కాలువలు అని అన్నారు. ఒకసారి అంటే తప్పుగా పత్రికలు ప్రకటించవచ్చు. మూడు సార్లు ఈ విషయాన్ని పత్రికలు ప్రకటించాయి. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే, 1984 జూన్‌లో ఈ ధర్మవరం కాలువకు, పెన్నా అహోబిలం బ్యాలన్సింగ్ రిజర్వాయర్ రైట్ కెనాల్‌కు In anticipation of the approval of the C.W.C., ఎన్.టి. రామారావు గారు ఆ రోజు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇవ్వడం జరిగింది. వేరు కాదు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చింది. అయినా సమాధానం మంత్రిగారు చెప్పాలి కానీ, ఒక శాసన సభ్యురాలు సమాధానం చెబుతూ ఉంటే మీరు ఎట్లా చూస్తూ ఊరుకున్నారు? దయచేసి ముఖ్యమంత్రి గారు స్పందించి, రాయలసీమ నుంచి వచ్చిన ముఖ్యమంత్రి ఈ విషయానికి స్పష్టంగా శాశ్వత నీటి కేటాయింపు ఇస్తారా? లేదా? ఆవిషయానికి సమాధానం చెప్పాలి. 1989లో తుంగభద్ర బోర్డు దీనికి 10 టి.ఎం.సి.ల నీరు కేటాయింపు చేస్తూ రిజల్యూషను ఇవ్వడం జరిగింది. ఆ రిజల్యూషను కర్నాటక ప్రభుత్వం, తన ప్రతినిధుల ద్వారా నల్ అండ్ వాయిడ్ చేస్తే, మరి ఈ ప్రభుత్వం చూస్తూ విన్నకుంటే ఎట్లా? దయచేసి ముఖ్యమంత్రిగారు దీనికి సమాధానం చెప్పాలి. తాను అన్నారో లేదో చెప్పాలి. అని ఉంటే అనకపోయినా, అనలేదని ఆయన చెబుతున్నారు. అన్నట్లు మా దగ్గర సాక్ష్యాధారాలు ఉన్నాయి. ఒకసారి అంటే పత్రికలు పొరపాటుగా ప్రచురిస్తాయి.

(అంతరాయం)

శ్రీ కె. ప్రభాకరరావు:– ముఖ్యమంత్రిగారు 0.5 టి.ఎం.సి.ల నీరు డ్రా చేయడం కోసం మొన్న, ఈ నెల 3వ తేదిన ఒక జి.ఓ. ఇష్యూ చేయడం జరిగింది. అలాగే, ఈ ప్రభుత్వం 1992–93 కాలంలో 14 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. 1993–94 బడ్జెట్‌లో రు. 14 కోట్లు ఖర్చు పెట్టాము.

శ్రీ జి. నాగిరెడ్డి:— మేము అడుగుతున్నది కేటాయింపు గురించి.

Sri K. Prabhakara Rao:— Sincerely, the working is going on. ఈ సంవత్సరం రు. 14 కోట్లు ఖర్చు చేస్తున్నాము. 1995–96లో ఇంకొక రు. 14 కోట్లు ఉంటే, ఈ స్కీము కంప్లీట్ అవుతుంది. అంతకన్నా ఏమి సమాధానం చెప్పామంటారు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— ఇక్కడ ఉపన్యాసాలు కాదు, సి.ఎం. గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారిని చెప్పమనండి.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:— సర్, మీ మౌనం మాకు బాధగా ఉంది.

మిస్టర్ స్పీకర్:— మీరే చెప్పండి, ఎట్లా కోష్ చేస్తారు? ఇంపార్టెంట్ అంటారు, ఒకటే క్వశ్చన్ పెట్టుకుంటారు, సమయం అంతా తింటారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:— మీరు మౌనంగా ఉంటే, మాకు బాధగా ఉంది. ప్రశ్న వచ్చింది, సి.ఎం.గారు కూడా ఆనందంగా ఉన్నారు. ఏమైనా హామీ ఇస్తారని భావిస్తున్నాను. ప్రశ్న వచ్చింది, మంత్రిగారు ఆన్సర్ ఇవ్వవచ్చు, బాగానే చెబుతున్నారు. మేమూ అడుగుతున్నాము. ఈ ప్రాంప్టింగ్ చూస్తుంటే బయట అనంతపురం జిల్లా ప్రజలు ఏమి అనుకుంటారో అని ఆలోచించాలి. What is the net result, Sir.? ముఖ్యమంత్రిగారు 5వ తారీఖున ఆర్డర్ ఇచ్చారు. It is a good thing. I appreciate him. అల్టిమేట్‌గా, మా టైమ్‌లో జరిగింది అని వారు బిల్లులు కొడుతున్నారు, మా టైమ్‌లో జరిగింది అని వీరు బిల్లులు కొడుతున్నారు, ఎవరి టైమ్‌లో జరిగింది అనేది అల్టిమేట్‌గా ప్రజలు నిర్ణయించి, బిల్లులు కొట్టవలసింది వారే. ఇది కొంచం అన్యాయంగా కనిపిస్తోంది. ఈ ప్రాంప్టింగ్ ఏమిటి? ఎం.ఎల్.ఏ.లు ఆన్సర్ వేయడమేమిటి? Let the Minister concerned answer or the Chief Minister can answer, Sir. మాకు ఏమీ అభ్యంతరం లేదు. రఘువీరారెడ్డిగారు మా ఎదుటే వారి దగ్గరకు వెళ్లి మాట్లాడుతున్నారు. We are seeing it Sir with our own eyes. The Minister concerned is capable of answering the question and even the Chief Minister is present in the House. మీరు రికార్డులలో చూడండి.

శ్రీ కె. ప్రభాకరరావు:— నాగేశ్వరరావుగారు లాంటి సీనియర్ సభ్యులు నాది ప్రాంప్టింగ్ అనడం సబబుగా లేదు. I need no prompting from any of the Honourable Members. I can as well get it from myself.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ప్రభాకరరావుగారి కెపాసిటీ గురించి నాకు బాగా తెలుసు. నేను ఎప్పుడూ వారిని అపార్థం చేసుకోను.

మిస్టర్ స్పీకర్:– రఘువీరారెడ్డిగారూ, క్వశ్చన్ అవర్ పూర్తి చేయడం మనకు చాలా ముఖ్యం. నా పేరు తీశారు అని శమంతకమణి అడిగితే నేను ఏమీ చేయలేను. లాస్ట్ సప్లిమెంటరీ అన్నావారు మాట్లాడారు. మీరు కూర్చొండి, సంబంధిత మంత్రిగారు సమాధానం చెబుతారు.

**Sri N. Raghuveera Reddy (Madakasira):– He has taken my name. I am representing that District.** నేను ఆ జిల్లాకు చెందిన వాడిని. నా పేరు తీశారు. ఆ జిల్లాకు చెందిన వాడిగా మాట్లాడ కూడదా? **Please give me permission to speak. How can he stop me?**

**Mr. Speaker:– Nobody can stop you. But you are in the Ruling. You must co-operate.**

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– వారు మాట్లాడిన తరువాత దయచేసి రెండు నిముషాలు ఇవ్వండి.

మిస్టర స్పీకర్:– రెండు నిమిషాలు కాదు, 20 నిమిషాలు తీసుకోండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– పెద్దలు నాగేశ్వరరావుగారు నా పేరు తీశారు కాబట్టి నేను మట్లాడ వలసి వచ్చింది. నేను ఏదో ప్రాంప్ట్ చేయడం కాదు. నా జిల్లాకు చెందిన విషయాలు నేను మంత్రిగారి దృష్టికి తీసుకురావడం, నేను ఇక్కడ ఉన్నాను కాబట్టి నా బాధ్యత. పెద్దలు మర్రిచెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దానికి శంఖుస్థాపన చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం 7 సంవత్సరాలు ఉన్నప్పుపడు ఒక్క రూపాయి కూడా ప్రాజక్టు మీద ఖర్చు పెట్టలేదు. కాలువ మీద కానీ, కూనీ, ఖర్చు పెట్టిన మాట వాస్తవం. శంఖుస్థాపన చేసింది కాంగ్రెసు ప్రభుత్వం, మర్రిచెన్నారెడ్డిగారి అధ్వర్యంలో. నీరు దానికి పాక్షిక ప్రయోజనాల కోసం ఒదిలింది కోట్ల విజయభాస్కరరెడ్డిగారి హాయంలో. 4.4 టి.ఎం.సి.ల నీరు ఒదలి, అక్కడ జిల్లాలో ఉన్న దాదాపు 9 చెరువులకు నీరు ఒదలడం, అనంతపూర్ చెరువుకు కూడా నీరు ఒదలడం, స్టాండింగ్ క్రాప్, దాదాపు 60 వేల ఎకరాలలో ఉన్న పంటను కాపాడడానికి నిన్నటి రోజున మన ముఖ్యమంత్రిగారు 0.5 టి.ఎం.సిల నీరు ఇస్తామని ఆర్డర్ ఇవ్వడం జరిగింది. పుట్టపర్తిలో మేమందరం, ప్రజా ప్రతినిధులం ముఖ్యమంత్రిగారిని కోరినప్పుడు ఇంకా అదనంగా 0.5 టి.ఎం.సి.ల నీరు కూడా ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. దీనిని మేము అనుకున్నటు వంటి టైములో 1996 నాటికి ఈ ప్రభుత్వం కోట్ల విజయభాస్కరరెడ్డిగారి నాయకత్వంలో ఆ పని పూర్తి చేయడం జరుగుతుంది. ఈ రోజు మాకు అక్కడ వస్తున్న మంచి పేరుచూసి సహించలేకుండా వీరికి ఏదో ఒకటి అపాదించాలని చేయడం తప్పు, మరొకటి కాదు.

ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారు. కరువు ప్రాంతం నుంచి వచ్చిన వారు. మా జిల్లాను అదుకోవడానికి అన్ని విధాలా సిద్ధంగా ఉన్నారని మనవి చేస్తున్నాను.

9.30 ఉ. శ్రీ పి. నాగేశ్వరరావు:– నీరు ఎవరు ఇచ్చినా సంతోషమే. మాకేమి అభ్యంతరం లేదు. రికార్డ్ చూడండి. శమంతకమణిగారు చెప్పారు. ఒక్క ప్రశ్న అయినా ఆమె వేస్తే తమరు చూడండి, రికార్డ్ చూడండి, సమాధానమంతా మంత్రిగారూ చెప్పారు. వారిని అపార్థంగా అనడం లేదు. ప్రభాకరరావుగారికి దీర్ఘకాలిక రాజకీయ అనుభవం ఉంది. అసెంబ్లీలో మాట్లాడే శక్తి ఉంది. ఒక ప్రశ్న కూడా వేయకుండా మొత్తం జవాబు వారితో చెప్పించారు. మంత్రిగారిని అగౌరవం చేసి చెప్పడమే కదా? రఘువీరారెడ్డి ఏమి చేస్తున్నారు అందరూ చూస్తున్నారు. ప్రెస్ గ్యాలరీ చూస్తున్నారు. బయటివారంతా చూస్తున్నారు. హౌస్ ఈజ్ ప్రాంటెడ్. అవకాశం దొరికిందని వారు చెబుతున్నారు. ధర్మవరం, యాడికి కాలువలు రెండు దశాబ్దాలపాటు ఆలస్యం చేశారు. వారి పిరియడ్‌లో ఆలస్యం చేసినా, వీరి పిరియడ్‌లో ఆలస్యం చేసినా ప్రజలంతా గమనిస్తున్నారు. ఎవరు నీరు ఇప్పించినా ప్రజలు సంతోషిస్తారు. ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను ఈ యాడికి, ధర్మవరం కాలువలు ఎప్పటిలోపల పూర్తి చేస్తారు? 4.4 టి.ఎం.సి. నీరు ఇస్తే చాలా మంచిదే. ముఖ్యమంత్రిగారిని అప్రిషియేట్ చేస్తాను. ధర్మవరం, యాడికి కాలువలు పూర్తి చేయడానికి, పి.ఏ.బి.ఆర్ పూర్తిగా వినియోగించుకోవడానికి కావలసిన డబ్బు లేదు, టైమ్ బండ్ ప్రకారం ఎప్పటిలోపల పూర్తి చేస్తారు అనేది ముఖ్యమంత్రిగారు చెప్పాలి?

(అంతరాయం)

అనంతపురం జిల్లా ప్రజలు చాలా స్పెసిఫిక్‌గా అర్థం చేసుకుంటున్నారు. They are being neglected by this Government for the last so many years. డబ్బులు ఇచ్చినా, ఏమి చేసినా కూడా మెంబర్స్‌కి మెంబర్స్ సమాధానం చెప్పే పరిస్థితి అయితే ఎలా?

శ్రీ కె. ప్రభాకరరావు:– అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా జవాబు మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

సమయం వృధా అవుతోంది. నేను జవాబు చెప్తాను. క్రాస్ క్వశ్చన్ ఎందుకు?

(అంతరాయం)

I will give you the answer. Let me complete. Completion of canal from 53 Kms. to 78.30 Kms. with distributaries to irrigate 13,230 acres - 11,000 acres new and 2,230 acres stabilation, i.e., by August 1995 for which Rs. 14 crores budget has been specifically allotted.

Another thing is, completion of canal from 78.30 Kms. to 112 Kms. including Dharmavaram branch canal with all distributaries to irrigation an ayacut of 38,500 acres 34,000 acres new and 4,500 acres for stabilisation for which Rs. 15 crores is required. During 1994-95 also Rs. 19 crores are allotted. It will be completed by the August, 1996. This is going on as per schedule.

మిస్టర్ స్పీకర్:- రెండు వైపులా ఉపన్యాసాలని అంటున్నారు.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, క్షమించండి. నేను చేసింది ఉపన్యాసం కాదు. Mine is apt to the very point, very specific point. I am not interested in Upanyasams and Arguments.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- సమాధానం చెప్పాక పొడిగించినంతవరకూ వారు మాట్లాడారు...

శ్రీ కె. ప్రభాకరరావు:- వారు జిల్లాలో ఉండే బెనిఫిషరీస్... పొడిగించి కాలమను వృధా చేయడానికి ఎట్టి పరిస్థితిలోనూ ఇష్టపడను. ఇప్పటికే 9.30 అయింది. ఇంకా విలువయిన ప్రశ్నలు ఉన్నాయి.

(అంతరాయం)

శ్రీ జి. నాగిరెడ్డి:- అధ్యక్షా, నేను అడిగేదేమంటే, ఇంతవరకూ నేను అడిగిన ప్రశ్నలకు స్పష్టంగా పూర్తిగా సమాధానం రాలేదు. కుడిపూడి ప్రభాకరరావుగారు చెప్పకపోతే ముఖ్యమంత్రిగారు చెప్పాలి కానీ మధ్యలో రఘువీరారెడ్డి ఎవరు చెప్పడానికి?

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రికాదు, సంబంధిత మినిస్టర్ చెప్పారు. He is a citizen of that district. He has got every right. You cannot prevent him.

(అంతరాయం)

శ్రీ జి. నాగిరెడ్డి:- నీటి కేటాయింపు, శాశ్వత నీటి కేటాయింపు చేస్తారా లేదా? 1989లో తుంగభద్రా బోర్డ్సు రెజల్యూషన్ కర్నాటక ప్రభుత్వం తన ప్రతినిధి ద్వారా చేస్తే, ఈ ప్రభుత్వం చూస్తూ మిన్నకుంటుందా? 4.4 టి.ఎం.సి. నీరు మేము ఇచ్చిన తరువాత పొరపాటుగా పంటలు పెట్టుకున్నారు అన్నారు.

శ్రీ కె. ప్రభాకరరావు:- పొరపాటు అన లేదు.

శ్రీ బి. నాగిరెడ్డి:– నీరు ఇవ్వకుముందే పెట్టుకున్నారని అన్నారు. నీరు పోషే ఇచ్చిన తరువాత పంటలు పండించుకోవడం జరిగింది. పుట్నారు. నార్పాలవాలా మండలాలు ఆ పంటలను పెట్టుకున్న తర్వాత అదనపు నీరు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ముందుకు రావడం లేదు. తుంగభద్రా డ్యాంలో నీరు ఉంది. ఉన్న నీరు ఇవ్వలేదు. ముఖ్యమంత్రిగారు మూడు సభలలో ఖచ్చితంగా శాశ్వత నీటి కేటాయింపు చేయను అని అన్నారు. ఇది మూడు సార్లు పత్రికలలో వచ్చింది. ముఖ్యమంత్రి ఈ సభలో ఉంటే, ఈశాశ్వత నీటి కేటాయింపు చేస్తారా సమాధానం అడుగుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. ప్రభాకరరావు:– మీరు ప్రత్యేకంగా ప్రశ్న వేస్తే సమాధానం తెప్పిస్తాను. దీనికి జవాబు నావద్ద లేదు.

(అంతరాయం)

శ్రీ బి. నాగిరెడ్డి:– ధర్మవరం కాలువ, హిందూపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కేవలం పురాతన కట్టడాలుగా మిగిలే అవకాశం ఉంది. నీటి కేటాయింపుకు ఎంత డబ్బు ఖర్చు పెట్టారనేది ముఖ్యం కాదు.

మిస్టర్ స్పీకర్:– నాగిరెడ్డిగారు మీరు చాలా సౌమ్యంగా ప్రశ్నలు వేసేవారు ఈ విధంగా వేస్తే ఎలా?

(అంతరాయం)

శ్రీ కె. ప్రభాకరరావు:– ప్రశ్న స్పెసిఫిక్‌గా ఉంది. పెన్నా, అహోబిలం రిజర్వాయర్ కుడి కాలువ పని నిర్మాణం పరిస్థితి ఏ దశలో ఉంది? (బి) ఎప్పటిలోగా ధర్మవరం కాలువక్ నీటిని విడుదల చేస్తారనేది స్పెసిఫిక్ క్వశ్చన్. నావద్ద రిలవెంట్ సమధానాలు ఇంతవరకే ఉన్నాయి. దీనికి మించి కావాలంటే సెపరేట్ ప్రశ్న వేయండి. నేను జవాబు చెప్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మంత్రిగారు ఒక మాట చెప్పారు. ఈ సంవత్సరం రు. 14 కోట్లు, క్రింది సంవత్సరం రు. 14 కోట్లు, ఆ క్రింది సంవత్సరం రు. 14 కోట్లు కేటాయించారు. మొత్తం 3 సంవత్సరాలకు కలిపి రు. 42 కోట్లు. కేటాయించారు. ఈ విధంగా అయితే ఎప్పటికి ఈ రు. 150 కోట్లు ఖర్చుపెడ్తారు. ఇంకో 10 సంవత్సరాలు పడ్తుంది. ఎందుకు మిగతా ప్రాజెక్టులలాగా ప్రపంచబ్యాంక్ ద్వారానో, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారానో అప్పు తెచ్చి పూర్తి వేయడానికి ప్రయత్నం చేయరు. రివైజ్డ్ ఎస్టిమేట్ ఇంకో రు. 50 కోట్లకు పెరుగుతుంది కాబట్టి ఎన్ని రోజులయినా పని

కాకుండా ఉండడానికి ఉపయోగపడుతుంది. కానీ పని పూర్తి చేయడానికి కాదు. ఏదయినా కూడ అప్పు తెచ్చి మిగతా ప్రాజెక్టుల మాదిరిగా ఇది కూడా పూర్తి చేస్తే బాగుంటుంది. మిగతా ప్రాజెక్టులకు అప్పు కోరుతున్నట్లు దీనికి ఎందుకు కోరడం లేదు.

శ్రీ కె. ప్రభాకరరావు:– అధ్యక్షా, ఒక విధంగా పెద్దలు రాఘవరెడ్డిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కనీసం ప్రపంచ బ్యాంక్ ద్వారానో, ఇంకోచోట నుండో అప్పు తెమ్మని చెప్తున్నారు. మళ్ళీ ఇంకోచోట అప్పుకి వెళతారని చెప్పకుండా వారికి వారే బంధం వేసుకున్నందుకు సంతోషిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మంచి పనికి అప్పు తెస్తే, మేము ఎప్పుడూ వద్దని అనము వృథా చేయకుండా సద్వినియోగం చేయమంటాము తప్ప, అడ్డమయిన కంట్రాక్టర్లకు కట్టబెట్టడం వ్యతిరేకిస్తున్నాము. అప్పు తేవడం తప్పని చెప్పడం లేదు.

శ్రీ కె. ప్రభాకరరావు:– వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 1994–95కి రు. 15 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. 1995–96కి రు. 15 కోట్లు అయితే మొత్తం ఆగస్టు 96కి ఈ కార్యక్రమం పూర్తి అవుతుందని యాక్టివ్‌గా అవుతుందని చెప్తున్నాను.

(అంతరాయం)

అయిపోయిందేదో అయిపోయింది, దాని గురించి ఏమి చేస్తే అవుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– 42 కోట్లు మీరు ఖర్చు పెట్టాము అన్నారు 150 కోట్లేమో ఆ ప్రాజెక్టు అన్నారు. 9.40 ఉ.

మిస్టర్ స్పీకర్:– దానిని సరిదిద్ది 15 కోట్లని అన్నారు. నెక్స్ట్ ఇయర్ ఇచ్చేది 150 కాదు 15 అని చెప్పారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– 15 కోట్లు సరిపోతుందా సార్.

శ్రీ కె. ప్రభాకరరావు:– 1994–95కి 15 కోట్లు పెట్టినాము. అదే యింకా 15 కోట్లయితే మొత్తము పని పూర్తి అవుతుంది. 1996 ఆగస్టుకి పూర్తి అవుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అనంతపూర్ జిల్లాకి ఏదో చేశామని గొప్పలు చెప్తున్నారు. 900 కోట్లు రూపాయాలు డ్రాట్ ప్రోన్ ఏరియా క్రింద పెట్టుతామని చెప్పకొని ఎంత వరకు వచ్చిందో ఈనాటికి తెలియదు అధ్యక్షా.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– స్పెసిఫిక్‌గా క్వశ్చన్ వేయండి.

శ్రీ కె. ప్రభాకరరావు:– తమరు గడియారం చూడండి 9.45 అయ్యింది. ఈ విధంగా ఈ ప్రశ్నపై పరంపరగా అన్నిటిని అలో చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:– లాస్టు వన్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రఘునాథరెడ్డి సమాధానం చెప్పారు....

మిస్టర్ స్పీకర్:– ఆయన ఎందుకు సమాధానం చెపుతారండి...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఆయనపై ముఖ్యమంత్రిగారు దయ ఉంచి వేస్తే మేజర్ ఇరిగేషన్ ఆయనకు ఇచ్చి ఈ అనంతపూర్ జిల్లాకి న్యాయం చేయించితే....

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ కాదది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మేము క్లియర్‌గా అడిగాము ముఖ్యమంత్రిగారు అనంతపూర్ జిల్లాలో పర్యటించినప్పుడు ఈ కాల్వలకు నీరు కేటాయించలేమని చెప్పారు. కనీసం ఒక్క డ్రాప్ కూడా రాదన్నీ చెప్పారు. కాబట్టి మీరు ఆలోచించండి అనంతపూర్ జిల్లా ఎం.ఎల్.ఎ.లు గవర్నమెంటుకి భయపడో లేక అడగాలంటే.... గవర్నమెంటు పూనుకోవడం మంచిది కాదు. దీనికి మీరు నిర్దిష్టముగా నీరు ఇవ్వగలుగుతారా? ఇవ్వలేరా? చెప్పాలి.

శ్రీ కె. ప్రభాకరరావు:– అది ఇర్రెలవెంట్ అని వారికి తెలుసు, అసంబద్ధం అని కూడా వారికి తెలుసు, ఇట్టి పరిస్థితిలో ఈ సమాధానం ఈ ఫైలులో ఉండదని వారికితెలుసు అయినా అడుగుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఆయన చెపుతున్నారు. మీరు వినకుంటే ఎట్లా?

Sri K. Prabhakara Rao:- Mr. Speaker Sir, some how are very liberal.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– వినండి. ఇట్లా మీరంతా లేస్తే ఎట్లా? సీతారాం నేను లేచి ఈ నాలుగు రోజులు, కూర్చోండి, మీరు వచ్చారని అందరికి తెలుస్తూనే ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను వేసినది ఇర్రెలవెంటా? సమాధానం చెప్పమనండి. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయారు. మీరు కూడా చెప్పలేదని చెప్పండి. అనంతపూర్ పై మీకు ప్రేమ లేదు.

(ఇంటరప్షన్)

ముఖ్యమంత్రిగారు వెళ్ళిపోయారు. దానిపై సమాధానం చెప్పకుండా...

Sri K. Prabhakara Rao:- How can you expect me to answer beyond the purview of this question? How can I answer this question? Tell me. I do not have any answer with me.

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. ధర్మారావు:- ప్రశ్నకు సంబంధించిన జవాబుని కంప్లీట్‌గా. డిటేల్డ్‌గా చెప్పారు. జవాబులోని సారాంశం ఏమంటే...

మిస్టర్ స్పీకర్:- నేను ఎవర్నీ ఎలౌ చేయడం లేదు....

శ్రీ ఎ. ధర్మారావు:- కాంగ్రెసు వారు 55 కోట్లు ఖర్చుపెట్టారు పూర్తి అవుతోందని చెప్పారు. ఆ జవాబుని ఓర్చుకోలేక చివరకు దానిని డైవర్ట్ చేసి బురద చల్లుతూ గందరగోళం లేవనెత్తడం తప్పు. There is no relevency in what has been asked.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరైనా ఈ సమస్యకై మీ ఛేంబర్స్‌లో మీటింగ్ పెట్టండి సార్. సమయం బాగా తీసుకొంటున్నది.

మిస్టర్ స్పీకర్:- ఇప్పటికి ఇది మంచిదా? ప్రతి ప్రశ్నపై మీరు మాట్లాడింది సాగాలంటే...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంచిది చెప్పేది అన్నది ఫ్లోపైన ఆధారపడుతుంది మీరే నిర్ణయం తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:- నాకు తరువాత జరిగే సంగతి తెలుసు. నిర్ణయం తీసుకొన్నాక మీరు ఏమి చేస్తారో, వారు ఏమి చేస్తారో.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఛేంబర్స్‌లో మీరు సమావేశం పెట్టండి వారి అనుమానాలు తీర్చండి. అందరూ మాట్లాడుతున్నారు కాబట్టి మీ ఛేంబర్స్‌లోకి పిలవండి.

మిస్టర్ స్పీకర్:- నేను ఇవ్వను, చంద్రబాబునాయుడు అఖరుగా మాట్లాడుతాను అన్నాడు కాబట్టి ఇచ్చాను.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీ ఛేంబర్స్‌లో మీటింగ్ పెట్టండి. నేను గౌరవ మంత్రిగారిని కూడా అడుగుతున్నాను. సమయం అంతా వృథా అయిపోతోంది. సమస్య పరిష్కారం కావడం లేదు. దయచేసి మీ ఛేంబర్స్‌లో మీటింగ్ పెట్టండి. సమస్య పరిష్కారం చేయండి. లేకపోతే దానినే చర్చించండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నాగిరెడ్డిగారికి ఎందుకు ఇవ్వమంటున్నారు, దేనికైనా డెమాక్రెటిక్ ప్రొసీజర్స్ ఉన్నాయి, అవి వాడడం లేదు.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- మీరు శమంతకమణి గార్ని ప్రశ్న వేయించి నట్లయితే ఈ గొడవ వచ్చేది కాదు... You have allowed the speeches to go into the record. That is the reason we are blaming others. You have allowed Raghuveera Reddy to make a speech. You should not have allowed.

మిస్టర్ స్పీకర్:- మీరే పొడిగించారని వాళ్లకు కూడా చెప్పాను నేను కానీ మీరు వారు చెరొక దార్లో నడుస్తున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు ప్రాబ్లం క్రియేట్ చేసి మీరే అంటున్నారంటే....

Mr. Speaker:- I have not created anything.

శ్రీ కె. విద్యాధరరావు:- ముఖ్యమంత్రిగారి చేత ఒక స్టేట్‌మెంటు చేయించి అనంతపూర్ జిల్లాలో వారు ఉపన్యసిస్తూ నీరు ఇచ్చే అవకాశం లేదని అనంతపూర్‌లో కన్‌ఫ్యూజన్ క్రియేట్ అయింది. దానికి సమాధానం చెప్పండి. ఏదో సమాధానం చెపితే ప్రయోజనం ఏమిటి అర్థంకాక మంత్రిగారిని అడుగుతున్నాను, అనంతపూర్ జిల్లాలో

ముఖ్యమంత్రిగారు చేసిన స్టేట్‌మెంటువల్ల ఈ రోజు కన్ఫ్యూజన్ క్రియేట్ అయింది. అది వాస్తవం కాదా? మీరు హామీ ఇవ్వండి. అది అంతటితో ముగుస్తుంది. మీరు ఏమీ చెప్పకుండా ఉపన్యాసాలు ఇస్తారు. సమాధానం రావాలి సార్.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నేను ఏమీ కుడిపూడి ప్రభాకరరావుగారి తరఫున సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేయడం లేదు. నేను ఒకటే సభ దృష్టికి తేవాలని ప్రయత్నం చేస్తున్నాను. ఎవరికి కావాల్సిన సమయం వారు తీసుకొన్నారు. తమరు వాదిస్తున్నప్పటికి కూడా వారి వాదని. వారు వినిపించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అద్యైపోయిన తరువాత విద్యాధరరావుగారు లేచి మీరు అవకాశం ఇచ్చారు, మీదే అంతా తప్పు అని అనడం న్యాయం కాదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– విద్యాధరరావు, మీరు ఎవరైనా చెపితే వింటే బాగుంటుంది.

శ్రీ కె. విద్యాధరరావు:– మీరు రికార్డ్సులో వినండి, దానికి కారణం ఎవరో మీకే తెలుస్తుంది. మీరు వినండి, ఈ క్వశ్చన్ ఎట్లా ఇది కావడం...

మిస్టర్ స్పీకర్:– మీరు మాట్లాడకుండా ఎందుకు వాపస్ తీసుకొంటానంటే మీరిద్దరూ మట్లాడి అనవసరంగా స్పీచ్ ఇచ్చి పొడిగించారు. మీరు అనవసరంగా ఈ సమస్య తీసుకు వచ్చి పాడుచేశారు అన్నాను నేను. వాటర్ ఇస్తారా? లేదా? అన్నది ఒక సమస్య, దానిపై ఏమైనా చెప్పదలచుకొన్నారా? లేదా? అది ఒకటే చెపితే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, మీరు ప్రశ్న అడిగేప్పుడే అస్యూర్డ్ వాటర్ గూర్చి 9.5 ప్రశ్న వేయడం తెలియదా? అప్పటికే నీళ్ళు యిస్తాం అని చెప్పారు. నీళ్ళతో వచ్చింది ఉ. యిదే. ప్రశ్న వేసేప్పుడొకరకం, కామెంట్స్ చేసేది ఒకరకం. యింకో రకంగా ముఖ్యమంత్రిగారు మాట్లాడాలి. వారు ఎక్కడో ఏదో మాట్లాడారు అని ఆయనపై ఆపాదించడం బాగుండదు. యిప్పుడు మాకు ముఖ్యమంత్రిగారు చెప్పాలి అంటున్నారు. ఎవరి వాదన వారు చెప్పడానికి ప్రయత్నం చేస్తారు. ఇది సబబా కాదాని వదలిపెట్టి. ఇప్పటికే 9.51 అయింది. తరువాత ప్రశ్నలకు తీసుకోవడం మంచిది. మరోసారి చెపుతున్నాను. మీరనుకున్న విధంగా సమాధానంరాదు. మీరభిలషించే భాషలోరాదు. ప్రభుత్వం దగ్గరవున్న సమాచారం ప్రకారం, కార్యక్రమాల ననుసరించి చెప్పడానికి మాత్రమే యిది వేదిక.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ప్రశ్న వేసిన వారు దానిని రాజకీయంచేయడానికి ప్రయత్నం చేశారు. ఆన్సరు చేస్తే తప్పులేదు. శ్రీ రోశయ్యగారు చెప్పినట్లు వారు అనుకున్న విధంగా, అనుకున్న పద్ధతిలో జవాబు రాబట్టడం సాధ్యంకాదు. అది మాకు

తెలుసు. కానీ వాళ్ళు చెప్పేది కూడా వాస్తవం కానప్పుడు మాకు మున్న పద్ధతి ఏమిటండీ? అనంతపూరం జిల్లాకు నీళ్ళు యివ్వమని అడిగితే అది ఏదో ఈ హౌస్‌లో కావలసినట్లు రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. అల్టిమేట్‌గా అనంతపురం జిల్లాకు ఈ ప్రభుత్వం నీళ్ళు యివ్వడానికి ప్రయత్నం చేయడం లేదని మా పార్టీ నిరసనగా వాకౌట్ చేస్తోంది.

(సి.పి.ఐ పార్టీ గౌ. సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ కె. విద్యాధరరావు:– మా ప్రశ్న స్పష్టంగా వుంది. ధర్మవరం కాలువకు నీరు ఎప్పుడు యిస్తారు? నీరెప్పుడిస్తారు అంటే, అఘ్యార్డ్ వాటర్ ఎప్పుడు యిస్తారు? మీరిస్తానన్న 10 టి.ఎం.సి. వాటర్ ఎప్పుడు యిస్తారన్నది సప్లిమెంటరీ కాదా? అందుకు మంత్రిగారు సరైన సమాధానం చెప్పక, చెప్పలేక తప్పుదోవ పట్టించి ఏదో ఆరోపణ చేశామనడం న్యాయబద్ధమైన విషయం కాదు. ఒక ప్రక్క అనంతపురం జిల్లా ఎడారిగా మారబోతున్నా, మొసలి కన్నీళ్ళు కారుస్తూ, 1000 కోట్ల రూపాయల పథకానికి ప్రపంచ బ్యాంకుకు పంపించాము అంటారు. 1992లో గవర్నరు సదస్సులో పెట్టి యిప్పుడు దాని ప్రస్తావన లేకుండా ప్రజలను మోసగించారు. అనంతపరం జిల్లాకు తీరని అన్యాయం చేయదలచు కున్నారు. దానికి నిరసనగా టి.డి.పి. పార్టీవారంతా వాకౌట్ చేస్తున్నాము.

(టి.డి.పి. గౌ. సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ప్రశ్న అసలు ప్రశ్న రూపంగా లేకుండా చేసి, దానిని రాజకీయంగా మార్చి అసలు విషయాన్ని తెలుసుకోకుండా చేసినందుకు నిరశనగా, అనంతపురం జిల్లా కరువుతో బాధపడుతేంటే దానిని మోసం చేస్తున్నందుకు నిరశనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(సి.పి.ఐ. (ఎం) పార్టీ గౌ. సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మొదటి నుంచీ చూస్తున్నాను. అసలు కేవలం తమ వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలకు తప్ప సమస్య ప్రాధాన్యతను మార్చి వాళ్ళు సభలో మాట్లాడడం జరిగింది. మళ్ళీ యిటువంటివి పునరావృత్తం కాకుండా కాపాడాలని కోరుకుంటూ మేము కూర్చుంటున్నాం.

శ్రీ కె. రోశయ్య:– వాస్తవంగా ఈ విషయంలో సాధ్యమైనంత త్వరలో పని పూర్తి చేయడానికి, నీరు యివ్వడనాకి, అది ఆ ప్రాంతానికి నీరు యివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ప్రతిపక్షమైన టి.డి.పి. వారు మొసలి కన్నీరు కారుస్తూ కాల్వకు నీరు యిప్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- నీరు యిప్పించడానికి ప్రయత్నం చేస్తున్నాం అన్నారు. యింక మీకేం కావాలి?

శ్రీ ఎం. వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టకుండా అనంతపురం జిల్లాను నిర్లక్ష్యం, అతినిర్లక్ష్యం చేస్తున్నటువంటి ఈ ప్రభుత్వం పట్ల నిరశనగా (సి.పి.ఐ. (ఎం.ఎల్.) పార్టీ) మేము యిద్దరం వాకౌట్ చేస్తున్నాం.

(శ్రీ ఎన్.వి. కృష్ణయ్య, డి. నర్సయ్య వాకౌట్ చేశారు.)

శ్రీ కె. ప్రభాకరరావు:- 7 సంవత్సరాల టి.డి.పి. పాలనా కాలంలో వారు ఏ పనీ చేయలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అంతా మంచి పని జరిగింది. ఈ మంచి పేరుతో వుండటం, మంచిపేరు ప్రభుత్వానికి వస్తుందనీ వారు అలా వాకౌట్ చేశారు.

(అంతరాయం)

దయచేసి నన్ను క్షమించండి. 1967 నుంచీ నేను ఈ అసెంబ్లీలోవున్నాను. యిప్పుడు స్పీకర్ క్వశ్చన్ పేపర్లోదానికి పరిమితం చేసి సప్లిమెంటర్ అలవ్ చేశారు. With due respect to the Chair, Sir, kindly execuse me sir, supplementaries beyoud the scope of the question, the Speaker himself never uses to allow. I had the privilege of being a Member when Mr. B.V. Subba Reddy...I never come across that Speaker allowing...

Mr. Speaker:- You might be a senior Member - but I do not allow this. I have never heard about this. I was there for three terms. I have never heard. I don't allow..... నేను మిమ్మల్లను అనలేదు. రాఘవరెడ్డి, రఘుశేరారెడ్డి వారి వారి సీట్లలో కూర్చోమని చెపుతున్నాను. యిలా అయితే 3 టర్మలలో ఎప్పుడూ చూడలేదు.

(అంతరాయం)

శ్రీ కె. ప్రభాకరరావు:- సప్లిమెంటరీని.....

(అంతరాయం)

Mr. Speaker:- I am sorry nothing will go into the records.

మిస్టర్ స్పీకర్:– అప్పుడు సమాధానం చెప్పాను. ఏదీకూడా రికార్డులలోకిపోదు. మరి మీరు మళ్ళీ వచ్చి యిలా చేస్తే, మీరు వాకౌట్ చేసింది కూడా ఏమీ కాదు. మీరు అన్నది ఏమీ కూడా రికార్డులలోకి పోవు.

(అంతరాయం)

న్యాయంగా అత్మ పూర్తిగా నేను ప్రారంభించలేదని చెపుతున్నాను. నన్ను ఎవరే అన్ అపోహాలు పడీ 6 టర్మ్లు కాదు, ఒక్కటీ కూడా జరగదు.

(అంతరాయం)

## వృత్తి విద్యాకోర్సులలో సిబ్బంది

125–

*9106–సర్వశ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట), ఎ. మాధవరెడ్డి (దొమ్మాట్), సి. ముత్యంరెడ్డి, దొమ్మాట్ టి. గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి), జి.ఎస్.ఎస్. శివాజి (సోంపేట), కె. యెర్నంనాయుడు (హరిశ్చంద్రాపురం), ఎన్. రాఘవరెడ్డి, టి. వెంకటేశ్వరరావు, పి. రామయ్య (నిడుమోలు), డి. రాజగోపాల్:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రతి సంవత్సరము, పూర్తికాలపు సిబ్బందితో 'ప్లస్ 2' స్థాయిలో వృత్తి విద్యా కోర్సులను నడపవలసినదిగా భారత ప్రభుత్వము మన రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిపై తీసుకొన్న చర్యఏమి?

(ఇ) 'ప్లస్ 2' స్థాయి వృత్తి విద్యాకోర్సులలో పనిచేయుచున్న తాత్కాలిక (అంశకాలిక) సిబ్బందిని ఇంతవరకు క్రమబద్ధీకరించని విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, దానికిగల కారణములెవ్వి; అందుపై తీసికొన్న చర్యఏమి?

ముఖ్యమంత్రి తరఫున, ప్రాథమిక, మాధ్యమిక విద్యాశాఖ మంత్రి (డా. పి. వి. రంగారావు):– కేంద్ర ప్రభుత్వం మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం కోసం ఈ క్రింది రకాల తాత్కాలిక పదవులను మంజూరుచేసింది:–

ఫుల్ టైము జూనియర్ లెక్చరర్లు .... ఇద్దరు
పార్టు టైము జూనియర్ లెక్చరర్లు .... ఒకరు

(అ) 8వ పంచవర్ష ప్రణాళిక ముగిసిన తదుపరి కాలానికి కూడా ఆర్థిక సహాయం పొడిగించడానికి తమ అమోదం తెలియపరచవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడమయింది. కేంద్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించి నిర్ణయం తీసుకోవడం పెండింగులో ఉండగా, కేవలం పార్ట్ టైము ప్రాతిపదికపైనవే జూనియర్ లెక్చరర్లను నియమించుకోవాలని నిర్ణయించడమయింది.

(ఇ) (ఈ) అవునండీ. జూనియర్ లెక్చరర్ల (వృత్తి విద్య) రిక్రూట్‌మెంటుకు సంబంధించిన ప్రత్యేక నియమావళిని ఇటీవల అంటే 30–12–1993 తేదీన జారీచేయడం జరిగింది.

శ్రీ యం. ఓంకార్:– అధ్యక్షా, ఇప్పుడు (అ) కి సమాధానం యిచ్చారు. మేము కేంద్ర ప్రభుత్వాన్ని 8వ పంచవర్ష ప్రణాళిక ముగిసిన తరువాత కూడా ఆర్థిక సహాయాన్ని పొడిగించవలసిందిగా ఎప్పుడు అడిగామన్నరు. ఎప్పుడు, మరి ఎప్పటి వరకూ అన్న దానిని గూర్చి దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి జవాబు వచ్చే అవకాశం వుంది? సి.డి.లకు యిచ్చిన సమాధానంలో అసలు మీరు దీనిని రెగ్యులరైజ్ చేయలేదు అని అంటే కారణాలు చెప్పలేదు. 10.0C
ఇప్పటికైనా కారణాలు చెపుతారా? అందులోనే మీరు ఏమంటున్నారు జూనియర్ లెక్చరర్ను ఉ. వృత్తి విద్యా రిక్రూటుమెంటకు సంబంధించిన ప్రత్యే నియమావళిని తయారు చేశామని అన్నారు. రెగ్యులరైజ్ చేయమని మేము అంటే రిక్రూటుమెంటకు సంబంధించిన ప్రత్యేక నియమావళి అన్నారు. ప్రత్యేక నియమావళి వివరాలు ఎమిటి? తరువాత పార్టుటైము లెక్చరర్సుకు ప్రమోషన్‌కు అనుసరించే పద్ధతి మళ్ళా కొత్తగా రిక్రూట్‌మెంటు నియమావళి అవసరం ఏమి వచ్చింది. దీనికి వివరాలు చెబుతారా?

డాక్టర్. పి.వి.రంగారావు:– అధ్యక్షా, వృత్తి విద్యా కోర్సులు 1986లో స్టార్టు అయినది. అయితే 75 శాతం భారత ప్రభుత్వం, 25 శాతం రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఖర్చుతో వృత్తి విద్యా కోర్సులను ప్రారంభించడం జరిగింది. 1988–89 నుంచి ప్రారంభమైనది. మొత్తం 26 కోర్సులను ఇంటర్‌మీడియట్ స్థాయిలో ఉన్న విద్యార్థులకు ఈ వృత్తి విద్యా ట్రైనింగు ఇవ్వడం కోసం నిర్ణయం జరిగింది. దీనికి భారత ప్రభుత్వం తరపున ఈ విధానమైన ఉద్యోగాలు వాళ్ళకి ఇవ్వడం జరిగింది. ఫుల్ టైము జూనియర్ లెక్చరర్లు ఇద్దరు, పార్టు టైము జూనియర్ లెక్చరర్సు ఒకరు, లేబరేటరీ అటెండరు ఒకరు, కంప్యూటర్ టెక్నీషియన్సు ఒకరు. Construction of class rooms with 100% assistance by Central Government and salaries for the teaching staff with 75% assistance from the Central Government., assistance... Salaries for nonteaching staff... 50% from Central Government. 1993 జూన్ నుంచి ఎక్స్టెండు చేయాలా వద్దా 8వ పంచవర్ష ప్రణాళిక తరువాత భారత ప్రభుత్వం అసిస్టెన్సు వస్తుందా లేదా వీటి వివరాల కోసం భారత ప్రభుత్వానికి రాయడం జరిగింది. అయితే వారి వద్ద నుంచి ఏమీ

సమాధానమురాలేదు. ఇది ముఖ్యంగా 26 కోర్సుల్లో ఈ వృత్తి విద్యా చెప్పడం జరుగుతున్నది. ఒక వేళ భారత ప్రభుత్వం నుంచి అసిస్టెన్సు రాకపోతే దాదాపు 10 కోట్ల రూపాయలు అదనపు భారం ప్రభుత్వం మీద పడే అవకాశం ఉంది. ఇది 1989లోనే అప్పటి ప్రభుత్వం పార్టు టైము ఉద్యోగాలు మాత్రమే చేయాలని నిర్ణయించడం జరిగింది. 1989లో నిర్ణయానికి అనుగుణంగానే మేము కంటిన్యూ చేస్తాము తప్ప ఇది క్రొత్తగా కాదు. మా ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం కాదు.

మిస్టర్ స్పీకర్:– క్వొశ్చన్ నెం. 126ను వాయిదా వేసినారు.

కొల్లేరు సరస్సులో మాగాణి భూమి పథకం

127–

*8833– సర్వశ్రీ పి. అశోకగజపతిరాజు (విజయనగరం), వై. రామకృష్ణుడు (తుని):– అటవీ శాఖ మంత్రిదయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదారా:

(అ) కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తున్న మాగాణి భూమి పథకం క్రింద కొల్లేరు సరస్సును చేర్చినారా;

(ఆ) అయినచో, సమకూర్చినట్టి నిధుల వివరాలేమి?

పర్యావరణ, కాలుష్య నివారణ శాస్త్రసాంకేతిక విజ్ఞానం శాఖామాత్యులు (శ్రీ. ఎం. శశిధర్‌రెడ్డి):– (ఎ) అవునండి.

(బి) ఆంధ్రప్రదేశ్‌లోని కొల్లేరు సరస్సు పరిరక్షణ నిమిత్తం, ఈ క్రింది కార్యాచరణ ప్రణాళికను అమలు పరచడానికి రూ. 7.50 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

| | |
|---|---|
| (i) కలుపు మొక్కల నిర్మూలన | రూ. 5.00 లక్షలు |
| (ii) మోటారు పడవలలో గస్తీతిరగడం | రూ. 2.00 లక్షలు |
| (iii) మూడు వాచ్‌టవర్లను ఏర్పాటుచేయడం | రూ. 0.50 లక్షలు |
| మొత్తం | రూ. 7.50 లక్షలు |

Sri P. Ashoka Gajapathi Raju:- Mr. Speaker Sir, the Kolleru Lake has been declared internationally as a natural habitat. There has been an agreement internationally and where India has committed to preserve this as a National

natural habitat. Sir, the environment there is being devastated and being destroyed. And unfortuantely, those people who are having access and who are also involved with the Ruling Party in the State are doing this. This has resulted in our international commitment not being met. Money is being expended as such-this weed removal - what the Minister claims - has not been taken place there, and there are lots of encroachments and misuse of this lack.

What concrete action is this Government taking to preserve as a habitat? What action is this Government taking against those forces that are going on out to destroy this Natural habitat and preserve it.

Sri M. Sashidhar Reddy:- Sir, in the past, there was an Assurance given on the floor of this Assembly and One Man Commission headed by the Secretary of the E.FE Department, was fromed specifically in pursuance of an Assurance given on the floor of this House and to enquire into the genesis of the encroachment in Kolleru lake area and to suggest measures both legal and administrative to get them removed.

Secondly, to enquire into the allegations about the land assigned in favour of Fisher Co-operative Societies which are actually under enjoyment of rich persons - and suggest remedial action.

Thirdly to make recommendations about the future utilisation of Kolleru Lake area keeping in view the interest of Tourism and Fishieries Development - and economic Development of the Weaker Sections of the local people. Sir, this report is not finalised.

The other point mentioned by the Hon'ble Member is that the International Conference on Wet land and Water - falls habitat in 1971 did identify the Kolleru Lake as a lake of Wet - land of international importance. The Government has also formulated a Master - Plan for the Kolleru Development for this area.

This will be discussed with the Centre soon and in addition to this, the major problem in Kolleru area is encrochments and what we need to-day is to preserve and to remove the encroachment atleast below five contoor line - and in April, I plan to convene a meeting of all the concerned Legislators and the M.Ps., and I think this is something in which everybody has to co-operate in trying to protect this lake.

## జంటనగరాలలో బస్సు షెల్టర్లు

128-

*9070- శ్రీ ఎమ్. కోదండరెడ్డి (ముషీరాబాద్):- రవాణా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలలో 1993–94 సంవత్సర కాలంలో నిర్మించతలపెట్టిన బస్సు షెల్టర్ల సంఖ్య ఎంత; 1992–93 సంవత్సర కాలంలో నిర్మించిన వాటి సంఖ్య ఎంత;

(ఆ) బస్సు షెల్టర్లలో కొన్నింటిని ప్రైవేట్ సంస్థలు తమ స్వంత ఖర్చుపై నిర్మిస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, 1992–93లో ఆ విధంగా నిర్మించబడిన బస్సు షెల్టర్లు ఎన్ని?

గౌరవనీయులైన రవాణాశాఖా మాత్యులు (డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి):– (అ) 1993–94 సంవత్సరంలో హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో 31 బస్సు ప్రయాణీకుల షెల్టర్లను నిర్మించాలని సంస్థ ప్రతిపాదించింది, ఆ పనులు పూర్తి అయ్యాయి. 1992–1993లో 37 బస్సు ప్రయాణీకుల షెల్టర్లను నిర్మించడం జరిగింది.

(ఆ) అవునండీ.

(ఇ) 1992–1993 సంవత్సరంలో ప్రైవేటు ఏజన్సీలు 32 బస్సు ప్రయాణీకుల షెల్టర్లను నిర్మించాయి.

## నడిగడ్డ అగ్రహారానికి త్రాగునీటి వసతి

129–

*9288–శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):– పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నెల్లూరు జిల్లా, చేజెర్ల మండలంలోని మామూడూరు మజరా నడిగడ్డ అగ్రహారంలోని ప్రజలకు త్రాగునీటి వసతిలేని విషయం ప్రభుత్వమునకు విదితమేనా;

(ఆ) అయినచో ప్రభుత్వం ఈ విషయంలో తీసికొన్న చర్యలేవి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మాత్యులు (శ్రీ డి. కె. సమరసింహారెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) (1) గ్రామానికి మంచి నీటిని సరఫరా చేయడానికిగాను పెన్నార్ నదీసమీపంలో ఒక ఫిల్టరు పాయింటు వనరుగా రూ. 3.00 లక్షలు ఖర్చుకాగల ఒక మేన్ రక్షిత నీటి సరఫరా పథకాన్ని ప్రతిపాదించడమయింది. 7,000 లీటర్ల సామర్థ్యంగల 2 ఆర్.సి.సి. సిస్టర్న్‌ల ద్వారా నీటిని సరఫరా చేయడమవుతుంది. ఆత్మకూరు నియోజకవర్గంలోని 109

గ్రామాల సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకం క్రింద ఈ పథకాన్ని నిర్వహిస్తారు.

(11) పెన్నార్ నది సమీపంలో ఒక ఫిల్టరు పాయింటును ఏర్పాటుచేసి అత్యవసర అవసరాలను తీర్చడానికిగాను ఒక పోర్టబుల్ పంపును అమర్చవలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు/ సూపరింటెండింగ్ ఇంజనీరును కోరడమయింది.

దీనికి జవాబు వచ్చినప్పుడు ఈ వివరాలు వచ్చాయి. లేటెస్ట్‌గా ఇన్‌ఫర్మేషన్ కనుగొనుమని ఆదేశాలు ఇచ్చాను. దాని ప్రకారంగా. Filter point is already drilled near Pennaahobilam river and pipeline is being fixed to day or tomorrow. అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. 10.10 ఉ.

శ్రీ డి. చిన్నమల్లయ్య:- మంత్రిగారిచ్చిన సమాధానము సంతృప్తికరంగా వున్నటిప్పటికి.. ఆ ప్రాంత పరిస్థితులు గౌరవ మంత్రిగారికి తెలియనిది కాదు. ఆ ప్రాంతములో త్రాగు నీరులేక ప్రజలు అనేక ఇక్కట్లు పడుతున్నారు. ఆ చుట్టు ప్రక్కల గ్రామాలలో కూడా మంచినీటి సౌకర్యాలులేక ప్రజలు ఎంతో దూరము నుండి నీరు మోసుకొస్తున్నారు. అక్కడ తీవ్ర పరిస్థితిని ప్రభుత్వము గమనించి, త్వరలో సరియైన చర్యలు గైకొనవలసిందిగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఈ ప్రాంతానికి సంబంధించిన వివరాలను మనవి చేశాను. ఒక కాంప్రిహెన్సివ్ స్కీమును ప్రభుత్వము అక్కడ అమలు చేయడానికి రంగాన్ని సిద్ధం చేస్తున్నదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ ప్రాబ్లం తీర్చడానికి ఒక బోర్ డ్రిల్ వేశాము. దానికి కావలసిన పంపును కూడా బిగించాము. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది వుండదని మనవి చేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

### GUIDELINES FOR TACKLING COMMUNAL VIOLENCE

46-

2544-Q- Sri P. Ashoka Gajapathi Raju:- Will the Chief Minister be pleased to state:

(a) whether the Government of India have formulated guidelines for preventing communal incidents in the Country along with past occurrence measures for implementation;

(b) whether said guidelines fix-up responsibility on people who are duty bound to maintain peace;

(c) whether the State Government have accepted the guidelines; and

(d) if not, the reasons thereof?

46-

2544-A-(a) Yes, Sir. During the year 1990, the Government of India have communicated a set of guidelines for tackling communal violence in various parts of the Country.

(b) The Primary Duty of Law Enforcing Authorities is to maintain peace and communal harmony. This is reiterated by Government of India.

(c) There was already a Hand Book broughtout by State Government under the title 'Communalism-Instructions on how to deal with communalism'. The State Government have examined the guidelines communicated by the Government of India. Some of them have already been covered in the existing Hand Book and some felt not practicable/feasible to be incorporated in the Hand Book. Only a few of them which do not find in the existing Hand Book were decided to be incorporated. The Hand Book is under revision.

(d) Does not arise.

## COMMUNAL RIOTS IN HYDERABAD

47-

3731-Q- Sarvasri Chikkala Ramachandra Rao, B. Venkateswara Rao, N. Raghava Reddy, K. Ramulu, P. Ramaiah, D. Sivarama Raju, N. Chandrababu Naidu, G. Muddukrishnama Naidu, Baddam Bal Reddy, R. Ravindranath Reddy, Ch. Vidyasagar Rao, S. Venugopala Chary and T. Rajeswar Rao:- Will the Chief Minister be pleased to state:

(a) the total number of deaths occurred in the recent communal disturbances in Hyderabad City; and

(b) the relief provided to the next of the kin of the victims?

A-(a) 154 persons were killed in the communal riots occurred in Hyderabad City during October, 1990 to January, 1991.

(b) As per Orders issued in G.O.Rt. No. 4809, General Administration (General. A) Department, dated 29-12-1990, Ex-Gratia relief was paid at Rs. 20,000/- in cash and Rs. 30,000/- from Chief Minister's Relief Fund in the form of Bonds in respect of 99 male earning members. In respect of the other 55 non-earning members Ex-Gratia relief was paid at Rs. 20,000/- each in cash.

Thus a total amount of Rs. 60,50,000/- was paid to the next kin of 154 persons killed in communal riots during the period October, 1990- January, 1991.

SUB-STATION AT NAGULAVANCHA VILLAGE

48-

8761-Q- Sarvasri P. Nageswara Rao, G. Yadagiri Reddy, Mohd. Rajab Ali, K. Biksham, C. Vittal Relddy and M.B. Chowhan:- Will the Minister for Power be pleased to state:

(a) whether it is a fact that 33/11 K.V. Sub-Station was sanctioned during 1992-93 in Nagulavancha Village of Khammam Constituency;

(b) whether it is also a fact that foundation stone was laid on 13-1-1993 for the same;

(c) whether the A.P.S.E. Board has started the construction work of Power Station; and

(d) if not, the reasons for the delay in constructing the power house within the stipulated period?

A-(a), (b) & (c) Yes, Sir. The Sub-Station is programmed to be commissioned by March, 1994.

(d) Does not arise.

ELECTRICAL REVENUE OFFICE AT PONNUR

49-

9190-Q-Sri Ch. Venkata Rao:- Will the Minister for Power be pleased to state:

(a) whether there is any proposal to set-up the Electrical Revenue Office at Ponnur; and

(b) if so, when it will start functioning?

A-(a) Yes, Sir.

(b) Establishment of the Electricity Revenue Office at Ponnur will be considered after lifting of the ban on creation of posts and also after fixing the norms of work load.

WOMEN'S CO-OPERATIVE BANK

50-

5854-Q-Sarvasri D. Sivarama Raju, Chikkala Ramachandra Rao and G. Nagi Reddy:- Will the Minister for Co-operation be pleased to state:

(a) whether the Government have decided to set-up one Women's Co-operative Bank in each district of the State; and

(b) if so, the names of the districts in which they have opened so far and the number of Women benefitted therefrom?

A-(a) There is proposal in Government to set-up Women's Co-operative Banks.

(b) Two Women Co-operative Banks have been registered under Andhra Pradesh Co-operative Societies Act at Guntur with 175 members in 1984 and at Hyderabad with 307 members in 1989.

## TRACTOR LOAN TO ONE OF THE MEMBERS OF PRIMARY AGRICULTURAL CREDIT SOCIETY.

51-

8714-Q-Sri C. Narsi Reddy:- Will the Minister for Co-operation be pleased to state:

(a) whether it is a fact that the General Manager, Nizamabad District Co-operative Central Bank has allotted Tractor Loan to one of the Members of Primary Agricultural Credit Soceity (PACS), Khudavandpur from the unit of Primary Agricultural Credit Society (PACS), Denkeshwar ignoring two Members of Primary. Agricultural Credit Society (PACS), Denkeshwar who have applied for Tractor Loans on 17-12-1987 and 28-12-1987 respectively;

(b) whether it is also a fact that the said General Manager has allotted Tractor Loan ignoring the instructions issued by Regional Officer, Andhra Pradesh Co-operative Central Agricultural Development Bank Limited, Nizamabad not to entertain loan applications beyond 31-12-1992;

(c) whether it is also a fact that on Ex-M.L.A. of Nizamabad District has brought the irregularities to the notice of the Managing Director, Andhra Pradesh Co-operative Central Agricultural Development Bank, Hyderabad on 12-3-1993; and

(d) if so, the action taken thereon?

A-(a) Since the applicant of Khudavandpur Primary Agricultural Credit Society (PACS) has not fulfilled required formalities, the Tractor was allotted to Primary Agricultural Credit Society, Denkeshwar.

(b) No, Sir. Subsequent to issue of instructions Andhra Pradesh Co-operative Central Agricultural Development Bank allotted 25 additional Tractor units which were entertained.

(c) It is a fact that Sri G. Madhusudan Reddy, Ex-M.L.A., made a representation dated 12-3-1993 to the Managing Director, Andhra Pradesh Co-operative Central Agricultural Development Bank Limited, for not sanctioning of Tractor Loan to Sarvasri Kallam Ganga Reddy and G. Chinnaiah.

(d) Tractor Loans to Sarvasri Kallam Ganga Reddy and G. Chinnaiah could not be sanctioned since they did not furnish the required documents for processing their Loan applications.

## RICE MILLS IN CO-OPERATIVE SECTOR

52-

9133-Q-Sri K.V. Narsi Reddy:- Will the Minister for Co-operation be pleased to state:

(a) the places where rice mills have been established in Co-operative Sector in Guntur District and the Milling capacity;

(b) the number of mills closed at present together with the reasons therefor; and

(c) whether it is a fact that the machinery etc. have been stolen from the mills at Vemur Village and some other places?

A-(a) (1) P.A.C.S., Padapalem - 1 tonne per hour capacity;

(2) P.A.C.S., Nadimpally - 1/2 tonne per hour capacity;

(3) A.P. P. C.S ., Isukapally -1/2 tonne per hour Capacity,

(4) C.R.B. Tadikonda - 1 tonne per hour capacity;

(5) C.M.S. Munipalli - 1 tonne per hour cpaacity;

(6) C.M.S. Jammulapalem - 1 tonne pe hour capacity;

(7) C.M.S. Repalle - 1 tonne per hour capacity;

(8) C.M.S. Kolluru - 1 tonne per hour capacity;

(9) A.P.P.S. Narasaraopet - 1 tonne per hour capacity;

(10) C.M.S. Mangalagiri - 1 tonne per hour capacity;

(11) C.M.S. Nidubrolu - 1/2 tonne per hour capacity; and

(12) D.C.M.S., Guntur - 1 tonne per hour capacity.

(b) Nine (9) Mills were closed and reasons are as follows:-

| | | |
|---|---|---|
| 1. | C.M.S., Mangalagiri now under D.C.M.S., Guntur. | During 1990 cyclone the Mills is damaged. |
| 2. | A.P.P.S.C. Co-operative Society, Narasaraopet now under D.C.M.S., Guntur. | Idle Since 1990, Rice Mill motors, machinery was also stolen and a criminal case has been filed and is under investigation. |
| 3. | C.M.S. at Nidubrolu. | Not working since the year 1986. |
| 4. | C.M.S. Kolluru (under liquidation). | Mill and Machinery was damaged in Cyclone beyond repairs. |
| 5. | C.M.S., Repalle. | Mill and machinery was damaged in Cyclone beyond repairs. |
| 6. | Co-operative Rural Bank, Tadikonda. | Mill is idle as sufficient paddy is not grown around the area; the management disposed off the mill and machinery in public auction. |
| 7. | D.C.M.S., at Jammulapalem, Guntur. | Not functioning as the machienry and building is damaged due to Cyclone. |
| 8. | C.M.S., Jammulapalem (under liquidation). | Mill and machinery damaged due to Cyclone. Machinery dismantled and kept at D.C.M.S., Guntur. |
| 9. | C.M.S. Munipally (under liquidation). | Machinery and building was damaged in Cyclone. It is beyond revival and recommended for sale by public Auction. |

(c) No, Sir. The machinery of the Rice Mill of C.M.S., Kollapur at Vemur has not been stolen. But the 30 H.P. and 20 H.P. Motors pertaining to A.P.P. Sales Co-operative Society Limited, Narasaraopet was stolen by one of the employees of Guntur District Co-operative Marketing Society Branch at Narasaraopet in 1990 and a criminal complaint has been filed before the Station House Officer. The same is under investigation.

## DRUGS BUSINESS BY SOME GANGS IN HYDERABAD.

53-

8300 (S)-Q- Sri Mohd. Virasat Rasool Khan:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that a gang arrived from Haryana, Delhi and Madras is involved in Drugs Business in Hyderabad;

(b) whether it is also a fact that the said Gang are supplying Heroine, Brown Sugar, L.D.S. Durgs to Auto-drivers, Lorry Drivers and even students free of cost; and

(c) if so, the number of such cases detected so far and number of persons arrested in this connection and the worth of durgs seized?

A-(a) No, Sir.

(b) No, Sir.

(c) Does not arise.

**BOMB BLAST AT GUNDALA**

54-

8451-Q-Sarvasri P. Nageswara Rao, C. Vittal Reddy, G. Yadagiri Reddy, D. Chinamallaiah, M.B. Chowhan, V. Narayana Rao, Mohd. Rajab Ali and K. Biksham:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that 8 persons have died due to bomb blast in May, 1992 in Gundala Mandal Head-quarters, Nalgonda District; and

(b) whether the Government have sanctioned exgratia to the families of the deceased?

A-(a) Yes, Sir. 8 persons died due to accidental bomb blast on 9-5-1992 at Gundala and a crime case has been registered.

(b) The Government have sanctioned exgratia of Rs. 5,000/- to next of kin of each deceased and Rs. 1,000/- to 2 persons who were injured.

**INSIST ON THE PLOT OWNERS REGARDING COMPULSORY PLANTING OF TREES IN THE PREMISES**

55-

8369-Q- Sarvasri G. Mukunda Reddy, J. Rathnaker Rao, K. Sai Reddy and K. Ramachandra Rao:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether there is any proposal to insist on the owners of plots to compulsory planting of trees in the premises before permission for construction of building by local authorities; and

(b) if so, the details thereof?

A- (a) No, Sir.

(b) Does not arise.

CONTAMINATED WATER IN HYDERABAD.

56-

8913-Q- SRi K.R. Suresh Reddy:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that various water related diseases are on the increase due to pollution of stagnant water and breakage of pipelines in Hyderabad;

(b) whether it is also a fact that these areas have become breeding grounds for mosquitoes; and

(c) if so, the steps taken in the matter?

A-(a) No, Sir. The increase in the incidence of Gastro Entiritities and Cholera cases reported in twin cities is due to seveal factors including consumption of contaminated food, dirnking of well water and insanitary conditions in slum areas.

(b) No, Sir.

(c) Does not arise.

WORKS UNDER TELUGU GRAMEENA KRANTHI PATHAM

57-

2534-Q-Sri P. Ashoka Gajapathi Raju:- Will the Minister for Finance, Medical and Health be pleased to state:

(a) the number of works undertaken under Telugu Grameena Kranthi Patham and the amount spent by the Government on the said scheme;

(b) whether the Government continue the said scheme; and

(c) if not, the reasons therefor?

A-(a) The number of works undertaken, the amount spent in the Districts under Telugu Grameena Kranthi Patham Scheme are given below:

(i) Number of works grounded 1,00,418;

(ii) Amount spent towards State's share upto 30.6.1989 (Rs. in Lakhs) 8,734.97.

(b) No, Sir.

(c) Government ordered closure of the scheme by 30-6-1989 and the unspent balances, as on that date, were transferred to C.B.I. Head (Crucial Balancing Investments) to be used for new works and new social assets for which 50% public contribution is forthcoming. The date for utilisation of the balances has been last extended upto 31-3-1994.

**LOSSES TO NAGARJUNA CO-OPERATIVE SUGAR FACTORY, GURUZALA.**

58-

8927-Q-Sri K.V. Narsi Reddy:- Will the Minister for Sugar, Commerce and Export Promotion be pleased to state:

(a) whether it is a fact that the Nagarjuna Co-operative Sugar Factory at Gurazala, Guntur District incurred heavy losses and at present under the threat of closure;

(b) if so, the steps taken by the Government to give necessary assistance to run the factory to 'full swing';

(c) whether the Government are aware of the fact that necessary irrigation facilities are not available to grow sugarcane throughout the year; and

(d) whether the Government propose to dig bore wells in this area on 50% cost borne by the Government and supply power so that the ryots can come forward to grow sugarcane required to the factory.

A-(a) Yes, Sir. The Nagarjuna Co-operative Sugars Limited, Gurazala is incurring heavy losses and the total loss so far sustained is Rs. 2014.93 lakhs (cash loss Rs. 1,215.72 lakhs and book loss Rs. 799.21 lakhs) as on 31-3-1993.

Despite servere financial problems, this Sugar Factory has started crushing operations for the current season on 7-2-1994, and it is programmed to crush about 50,000 Metric Tonnes of cane during 1993-94.

(b) In order to ensure that the Factory runs to its capacity atleast during next year i.e., 1994-95, it is programmed to bring more area under cane cultivation by providing good irrigation facilities to the cane growers and by extending other incentives.

(c) Yes, Sir. The Government is aware of the fact. Hence, efforts are being made to localise twenty (20) villages for sugarcane cultivation in 6th Block covering Tangeda and Akurajupalli areas of Nagarjunasagar Right Canal.

(d) The Factory is conducting ground water survey with the help of Ground Water Department to know the availability of water and to organise digging of bore wells. Further action would be taken as per the ground water survey report.

**RELEASE OF ROZGAR FUNDS TO KONDAPUR MANDAL.**

59-

9192-Q- Sarvasri Ch. Vidyasagar Rao, Baddam Bal Reddy, R. Ravindranath Reddy, T. Rajeswar Rao and A. Narendra:- Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether the Government has disbursed the Rozgar funds sanctioned to the Kondapur Mandal in Nellore District;

(b) if so, how much amount has been released so far and how much amount has been utilised for the development of the Gudavallur Village and the Saipet Panchayat falling under the said Mandal; and

(c) whether any audit or feedback report has been obtained to ascertain the extent and nature of actual utilisation of these funds?

A-(a) Yes, Sir. An amount of Rs. 36,61,462.00 has been released from 1989-90 to 1993-94 upto January, 1994 to Kondapur Mandal in Nellore district under Jawahar Rozgar Yojana Programme.

(b) The details are given below:

(in Rupees)

| Sl. No. | Year | Gudavallur Gram Panchayat | | Saipet Gram Panchayat | |
|---|---|---|---|---|---|
| | | Grant Released | Expenditure | Grant Released | Expenditure |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1. | 1989-90 | 79,930 | 67,562 | 2,00,210 | 2,00,200 |
| 2. | 1990-91 | 51,880 | 44,015 | 1,05,334 | .94,000 |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
|---|---|---|---|---|---|
| 3. | 1991-92 | 41,609 | 45,234 | 85,794 | 52,971 |
| 4. | 1992-93 | 53,758 | 43,608 | 1,10,843 | 1,24,342 |
| 5. | 1993-94 | 25,616 | 38,798 | 52,818 | 64,468 |
| | Total | 2,52,793 | 2,39,217 | 5,54,999 | 5,34,981 |

(c) Yes, Sir. Audit of Jawahar Rozgar Yojana funds has been conducted by the Local Fund Audit Department upto and inclusive of 1991-92 and utilisation certificates have been received by the District Development Officer. The audit of accounts for 1992-93 is under process.

### DANDIVAGU LIFT IRRIGATION SCHEME

60-

8929-Q- Sri K.V. Narsi Reddy:- Will the Minister for Minior Irrigation be pleased to state:

(a) whether it is a fact that the work of Dandivagu Lift Irrigation Scheme near Srinagar Village Dachepalli Mandal, Guntur District has been discontinued by the Contractor as the Government failed to pay the bills; and

(b) if so, the steps taken by the Government to complete the said work?

A-(a) No, Sir. The work on Dandivagu Lift Irrigation Scheme near Srinagar (V) Dachepalli (M) was not discontinued by the Contractor and the work is in progress and programmed to be completed by 6/94.

(b) Does not arise.

### MEMORANDUM FROM THE EMPLOYEES OF WOMEN AND CHILD WELFARE CENTRES

61-

9128-Q- Sarvasri N. Raghava Reddy, B. Venkateswara Rao, P. Ramaiah and K. Bojji:- Will the Minister for Women and Child Welfare be pleased to state:

(a) whether the Government have received any memorandum on 6-8-1993 from the employees working in the Women and Child Welfare Centres; and

(b) if so, the action taken thereon?

A-(a) No, Sir.

(b) Does not arise Sir.

**REVENUE DERIVED BY THE EXCISE DEPARTMENT**

62-

5605-Q- Sarvasri P. Indra Reddy and K. Chandrasekar Rao:- Will the Minister for Excise and Probhition be pleased to state:

(a) the revenue derived by the Excise Department in the year 1990-91 in Rangareddy District;

(b) whether the entire amounts due from the contractors have been collected in the year 1990-91; and

(c) if not, the steps taken to collect the dues?

A-(a) Rs. 5889.80 lakhs (1-10-1990 to 30-9-1991 Excise year).

(b) Yes, Sir.

(c) Does not arise.

**TRUST BOARD OF SRI RAMACHANDRA SWAMY DEVASTHANAM, MALAKPET.**

63-

6658-Q- Sri Chikkala Ramachandra Rao:- Will the Minister for Endowments be pleased to state:

(a) whether it is a fact that a Trust Board for Sri Ramachandra Swamy Devasthanam, Malakpet Government Colony was appointed in 1984 and no re-elections were conducted till now;

(b) whether it is also a fact that the Trust Board members of the said temple were not meeting since 7 years and the annual income and expenditure were not shown even to the members of the Trust Board; and

(c) if so, when the re-elections will be conducted for the said Devasthanam Trust Board and irregularities in the accounts rectified?

A-(a) Yes, Sir.

(b) the term of the Trust Board expired in the month of December, 1987 and conducting the meetings and placing the accounts before the Trust Board subsequently does not arise.

(c) It is under consideration.

ENCROACHMENTS OF MANYAM LANDS OF SRI SEETHARAMA SWAMY TEMPLE

64-

8308-Q- Sarvasri N. Chandrababu Naidu, M. Raghuma Reddy, K. Ramakanth, N. Anjaneyulu and Smt. E. Seetharamamma:- Will the Minister for Endowments be pleased to state:

(a) whether it is a fact that Seetharama Swamy and R. Ramachandraiah have tampered with the records and encroached 883 acres of manyam lands of Sri Seetharama Swamy Temple in Survey Nos. 688 to 716 at Devarayamjal Village in Shameerpet Mandal of Ranga Reddy District; and

(b) if so, the steps taken to evict the encroachers?

A-(a) Yes, Sir.

(b) After due enquiry, the District Revenue Officer directed the concerned to restore the name of Sri Seetharama Swamy Temple against Sy. Nos. 668 to 712 and 716 in pattedari column. The Assistant Commissioner, Endowments, Ranga Reddy and medak Districts is taking steps with the Mandal Revenue Officer, Shameerpet for mutation of Revenue Records and the District Registrar and Sub-Registrar concerned are instructed not to register the above said Sy.Nos. in favour of others. On mutation of records action will be initiated to evict the encroachers.

EXEMPTION OF T.T.D. TEMPLE TOWN FROM BANDHS

65-

9111-Q- Sri G. Mukunda Reddy:- Will the Minister for Endowments be pleased to state:

(a) whether it is a fact that the Tirumala Tirupati Devasthanams has appealed to the Political parties to spare the temple twon from Bandh calls etc. in the interests of pilgrims; and

(b) if so, what is the reaction therefor?

A- (a) Yes, Sir.

(b) An appeal was made by the Tirumala Tirupati Devasthanams authorities on 7-9-1993 to all the political party leaders to exempt T.T.D from all Bandhs in future, in view of the untold hardships caused everytime to innocent pilgrims by the Bandh. But the organisers have rejected the appeal and organised Dharna and Rasta Roko on 9-9-1993. Steps were taken to clear of the mob and to extend necessary relief measures to pilgrims.

శ్రీ కె. రమాకాంత్ (బోధన్):- అధ్యక్షా, నిజామ్ చెక్కర కర్మాగారములో పని చేస్తున్న కార్మికుల సమస్యకు సంబంధించిన ఇస్యూ ఇది. లేబర్ మినిష్టర్‌గారు సమాధానము ఇవ్వాలి. గత జనవరి 17వ తేదీన మొత్తము 9 యూనిట్లలోని కార్మికులు స్ట్రయిక్ ప్రారంభించారు. అక్కడ కార్మికులు వేతనాలను సవరించాలని కోరారు. ప్రభుత్వ అధికారులు ఏవైతే ప్రభుత్వ స్కేల్స్ తీసుకుంటున్నారో క్రిందిస్థాయి కార్మిక వర్గాలకు మాత్రం వేజ్ బోర్డు స్కేల్సు ఇస్తున్నారు. వేజ్ బోర్డు వేజెస్ ప్రకారం అధికారులు మొదలుకొని, క్రింది స్థాయి కార్మికుల వరకు ఒకే తరహా వేతనాలను ఇవ్వవలసిన అవసరముంది. ఏ కార్మిక సంస్థలలోగాని, రాష్ట్రములో ఎక్కడాయినా. సరే అదేవిధంగా జరుగుచున్నది. కానీ ఎన్.ఎస్.ఎఫ్.లో మాత్రము అధికారులు ప్రభుత్వ స్కేల్సు తీసుకొంటున్నప్పుడు, క్రింది స్థాయి కార్మికులకు బోర్డు వేతనాలను ఇవ్వడంవల్ల, కార్మికులు స్ట్రయిక్ నోటీసు ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించిన మంత్రిగారు జనవరి 27న చర్చించి, ఆ అహ్వానానికి మేము కూడా పాల్గొనడం జరిగింది. సంతోష్‌రెడ్డిగారు, జీవన్‌రెడ్డిగారు ఇతర సభ్యులు కూడా ఆ రోజు చర్చలో పాల్గొన్నారు. అక్కడ జరిగిన అగ్రిమెంటులో వేజ్ బోర్డు ప్రకారం అని వుంది. అయితే ట్రిబ్యునల్‌కు వెల్లడం జరిగింది. ట్రిబ్యునల్ ఉత్తరువులకు యాజమాన్యము కార్మికులు బద్ధులవుతారని ఒప్పందము కుదిరింది. ఇంటిర్మీడియట్ ఎలొవెన్స్ క్రింద రు. 180 లు ఇస్తూ, స్ట్రయిక్ పిరియడ్ స్పెషల్ లీవు క్రింద చేయాలని ఆ రోజు ఒప్పంధములో కుదిరింది. కానీ దాని తరువాత, ఫిబ్రవరి తేదీన ఇస్యూ చేసిన జి.ఓ.లో మాత్రము అక్కడ జరిగిన ఒప్పందానికి భిన్నంగా జి.ఓ. ఇస్యూ చేయడం జరిగింది. ఇతర స్టేట్స్‌లలో వేజ్ బోర్డు ప్రకారం వేతనాలను సవరిస్తామని జి.ఓ. ఇస్యూ చేశారు. జి.ఓ.లో చెప్పినది ఒకటయితే, అక్కడ ఒప్పందములో జరిగినది మరొకటిగావుంది. అందువల్ల కార్మికులు మరల, స్ట్రయిక్ నోటీసు ఇవ్వడం జరుగుచున్నది. ఏదయితే ఇంటర్మీడియట్ ఎలొవెన్స్ ఇస్తున్నారో దాన్ని తీసుకోకుండా, ఆపివేశారు. తొమ్మిది ఫ్యాక్టరీలలో తిరిగి స్ట్రయిక్ ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. చెరకు రైతులు బాగా నష్టపోయే ప్రమాదముంది. 9-10 కోట్లు నష్టమొచ్చింది. జరిగిన ఒప్పందమును అమలు చేపించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, నోట్‌చేసుకొంటున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, జి.ఓ.లో ఇతర రాష్ట్రాలు అని వుంది. మన స్టేట్‌లో ట్రిబ్యునల్ వుంది. ట్రిబ్యునల్ జడ్జిమెంట్ ప్రకారం ఒప్పందాన్ని అమలు పరచుతామని ప్రభుత్వము హామీ ఇచ్చి, ఇతర రాష్ట్రాలలో ఎట్లా వుందో దాని ప్రకారం ఇస్తామని అనడం న్యాయము కాదు. మీరిచ్చిన హామీ ప్రకారం అమలు చేయవలసిందిగా మంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాను. అక్కడ రోజుకు కోటి రూపాయల చొప్పున నష్టము జరుగుచున్నది.

శ్రీ డి. చిన్నమల్లయ్య:– అధ్యక్షా, ఇది అంతర్ రాష్ట్ర మహిళా దినోత్సవమునకు సంబంధించినది. ఈ రోజున ఇది జరుగుచున్నది. ఆంధ్ర రాష్ట్రములో నలు మూలల నుండి 10 వేల మందిని మొత్తము మహిళలను సమీకరించారు. నగరములో పెద్ద ఊరేగింపు చేస్తున్నారు. వారి యొక్క ముఖ్యమైన ఉద్దేశాలు అధిక ధరలు ఆకాశమంటుతున్నాయి. నగరము విపరీతంగా పెరిగి పోతున్నది.

(ఇంటరప్షన్స్)

మహిళా కుటుంబాలలో, సమాజములో సమన్వయము, సమానత్వము, సమైక్యత రావలెనని, లౌకిక ప్రజా తంత్ర హక్కులను భంగము వాటిల్లుతున్నదని, మత దురాచారాలు, దుర్మార్గాలు విపరీతంగా పెరిగి పోతున్నాయి. మద్యపాన నిషేదం సగంలో విఫలమైంది. భారత దేశ సమైక్యతకు, సమగ్రతకు ముప్పువాటిల్లుతున్నది. లౌకిక ప్రజాస్వామ్య విధానము కూనీ అవుతున్నది. అనేక సమస్యలపై...

(ఇంటరప్షన్స్)

ఈ రోజు 10 వేల మంది మహిళలు ఊరేగింపుగా వచ్చారు. వారి సమస్యలు న్యాయమైనవి. వాటి పరిష్కారము కొరకు ప్రభుత్వము వెంటనే స్పందించి చర్యలు గైకొనవలెనని కోరుతున్నాను. వారు తరువాత, తమరికి, ముఖ్య మంత్రిగారికి మెమొరాండమును సమర్పించబోతున్నారు. దాన్ని విచారించమని శాసనసభ ద్వారా కోరుతూ, వెంటనే అమలు చేయాలని కూడా కోరుతున్నాను. జన సంఖ్యలో సగ భాగము మహిళలున్నారు...

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. లక్ష్మీనారాయణ– నేను నోట్ చేసుకొన్నాను. సంబంధించిన మంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, చేనేత మంత్రిగారికి సంబంధించిన ఇస్యూ ఇది. చిత్తూరు జిల్లాలో చాలా బోగస్ సొసైటీలు ఏర్పడి, పవర్ లూమ్స్ దగ్గర బట్టనుకొని, ఆ బట్టను సబ్సిడిలో చూపించి, ఆప్కో నుండి కొన్ని బోగస్ సంఘాలకు లక్షల రూపాయలు కాజేసిన ఉదంతాలు చాలా వున్నాయి. ఇలాంటి బోగస్ సంఘాలు చాలా వెలిశాయి. వాటికి క్యాష్ ఇవ్వబడింది. వాస్తవంగా కార్మికులు నేస్తున్న సొసైటీలకు ప్రొడక్షన్ ప్రోగ్రాము ఇవ్వకుండా, ఉదాహరణకు శ్రీకాళహస్తిలో లక్ష్మి కోపరేటివ్ వాస్తవమైన సొసైటీ అయినా దానికి ఏమీ ఇవ్వకుండా, బోగస్ సొసైటీలకు ప్రొడక్షన్ ఇచ్చి, పవర్ లూమ్ దగ్గర బట్ట కొని ఆప్కోకు ఇచ్చి, లక్షల రూపాయలు కాజేస్తూ వుండడంవల్ల, కార్మికులకు పని లేకుండా అవుతున్నది. వాస్తవమైన కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. మొన్న మంత్రిగారు చిత్తూరుకు పోయినప్పుడు కాలహస్తి విషయాన్ని మంత్రిగారి దృష్టికి తెచ్చారు. వాళ్ళు తీవ్రమైన ఆందోళన పడుతున్నారు. లా అండ్ ఆర్డర్ ఏర్పడే అవకాశముంది. వెంటనే బోగస్ సొసైటీలను రద్దుచేయమని కోరుతున్నాను. నేను కమీషనర్‌గారికి లెటరు వ్రాశాను.

ఆ కమీషనర్‌కు ఏమీ పట్టలేదు. మంత్రిగారయినా వెంటనే విచారణ జరిపించి, వాస్తవమైన సంఘాల వద్ద నున్న సరుకును ఆపీకో తీసుకోనేటట్లు, ఆ సంఘాలకు ప్రొడక్షన్ ప్రోగ్రాము ఇచ్చేవిధంగా చర్యలు గైకొనవలెనని కోరుతున్నాను. బోగస్ సంఘాలను వెంటనే మూసివేయించడానికి ప్రయత్నం చేయాలని చెప్పి మంత్రిగారి దృష్టికి మీ ద్వారా తీసుకువస్తున్నాను.

శ్రీ పులి వీరన్న:- వారు చెప్పినవి అన్నీ నోట్ చేసుకున్నాము.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్, పార్టీకి ఒక్కరు మాట్లాడితే బాగా ఉంటుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- నిన్న నేతా స్పిన్నింగ్ మిల్స్, లోయర్ టాంక్‌బండ్ దగ్గర ఉన్న మిల్లులో అగ్ని ప్రమాదం జరిగింది. జౌళిశాఖ మాత్యులు పులి వీరన్నగారిది. నిన్నటి రోజు ఉదయం 8 గంటల ప్రాంతములో లోయర్ టాంక్ బండ్ దగ్గర ఉన్నటువంటి నేతా స్పిన్నింగు మిల్లు ఏదయితే నేషనల్ టెక్స్‌టైల్స్ కార్పొరేషన్ అధ్వర్యాన నడుస్తున్నది -- దానికి 100 సంవత్సరాల చరిత్ర కలిగినటువంటిది. ఆ రోజులలో రెండు వేల మంది కార్మికులు పనిచేస్తూ ఉంటే రానురాను 566 మంది కార్మికులు మాత్రమే పనిచేస్తున్నటువంటి సందర్భమున సుమారు రు. 25 కోట్ల ఆస్తి దగ్ధమైపోయింది. అది షార్ట్ సర్క్యూట్ వల్లనో, లేక అక్కడ ఉన్నటువంటి మిషనరీ నుంచి వచ్చిన వెలుగుల వల్లనో అక్కడ స్టాక్ పెట్టుకున్నటువంటి యారన్ రెండు వేల బస్తాలు సుమారు రు. 58 లక్షలు విలువ కలిగిన యారన్ బూడిద కావడం...

**Sri P. Nageswara Rao:- Sir, the House is not in Order.**

శ్రీ కె. విద్యాధరరావు:- ఈ కాన్‌స్పిరసీ బాగాలేదు.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:- బాల్‌రెడ్డిగారిని చెప్పనివ్వండి. మీరు చెపుతారా వారు ఏమి చెప్పినది, కూర్చోండి, మీరు చెప్పగలుగుతారా? వారు చెప్పేది కనీసం వినండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఈ నేతా స్పిన్నింగ్ మిల్లులో సుమారు రెండు వేల బస్తాల యారన్ అక్కడికి అక్కడనే బూడిద కావడం వల్ల రు. 58 లక్షల రూపాయలు విలువైనది నష్టమైంది. అదే విధంగా అక్కడ ఉన్నటువంటి బిల్డింగ్స్, అక్కడ ఉన్నటువంటి పరికరాలు, అక్కడ ఉన్నటువంటి యంత్రాంగము, స్టాక్ సుమారు రు. 25 కోట్లు ఈ వేళ నష్టం కలగడానికి యాజమాన్యం యొక్క అసమర్థత అని తేలిపోయింది. అక్కడ ఏ రకంగా ఉంది అంటే 50 వేల గేలన్ల నీరు ఉండవలసినటువంటి టాంక్ గాని, లేకపోతే వారికి

ఉన్నటువంటి ఓవర్ హెడ్ టాంక్ కాని లేకపోవడం, అక్కడ అగ్నిమాపక దళానికి ఒక్క బొట్టు నీరు కూడా లేకపోవడం చాలా విచారకరం. చివరకు అక్కడ ఉన్నటువంటి కార్మికులకు త్రాగడానికి నీటి వసతి లేకుండా బయట నుంచి టాంకర్ల ద్వారా తీసుకువస్తున్నారు అనేది మనకు ఉన్న సమాచారం వల్ల తెలుస్తోంది. ఈ హైదరాబాదులో మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ కానీ, పెద్ద పెద్ద భవనాలు కాని పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న సందర్భాలలో అగ్నిమాపక దళాలు చుట్టూ తిరిగే స్పేస్ 40 ఫీట్ వెడల్పు వదలాలని ఉన్నటువంటి టౌన్ ప్లానింగ్ పద్ధతి అమలుపరచక పోవడం వల్ల, ఫాక్టరీ యాజమాన్యం నీళ్ల స్టోరేజ్ టాంక్ పెట్టకపోకవడం వల్ల అగ్ని ప్రమాదాల సందర్భాలలో వెంటనే ఆర్పడానికి ఈ ప్రభుత్వం నిర్దిష్టమైనటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇంత పెద్ద ఆస్తిని మనము కోల్పోవడం జరిగింది. ఇప్పటికే చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇంత పెద్ద ఆస్తిని మనము కోల్పోవడం జరిగింది. ఇప్పటికే మనము ప్రత్తి ఎక్స్‌పోర్ట్ చేసే పరిస్థితిలేక ఈనాడు ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. కాబట్టి మనకు యారన్...

(ఇంటరప్షన్స్)

**Mr. Speaker:-** Please maintain silence...

**శ్రీ బద్దం బాల్‌రెడ్డి:-** ఇప్పటికే పద్మశాలీలు, చేనేత కార్మికులు ఆకలి చావులకు గురవుతున్నారు. రెండు వేల మంది పనిచేసేటటువంటి కార్మికులు 566 మందికి దిగజారిపోయారు. అయితే దీనికి అక్కడ ఉన్నటువంటి లోపభూయిష్టమైనటువంటి, అక్కడ ఉన్నటువంటి అవినీతి, అక్కడ యాజమాన్యం అసమర్థంగా ప్రవర్తించడం వల్లనే ఇది జరిగింది. ఎప్పటికప్పుడు శుభ్రపరచినట్లయితే - బల్బులపైన, గోడలపైన ప్రత్తిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయవలసిన అవసరం ఉండినది. అది క్లీన్ చేయకపోవడం వల్ల ఈ దుస్సంఘటన జరిగింది. మరి నిన్న మంత్రిగారు అక్కడికి వెళ్లారు. అక్కడ పనిచేస్తున్నటువంటి కార్మికుల పొట్టలు కొట్టకుండా, వారి బ్రతుకు చీకటి చేయుండా నేషనల్ టెక్స్‌టైల్స్ కార్పొరేషన్ కార్మికులను ఆదుకొనేలా ప్రభుత్వం చూడాలనీ, కార్మికులకు ఉపాధి కలుగచేయాలని, వారి ఉద్యోగాలు పోకుండా కేంద్ర ప్రభుత్వం ఈ పరిశ్రమకు నిధులు తెప్పించి మళ్లీ ఒకసారి ఫ్యాక్టరీ నడిపించే దానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని మీద్వారా కోరుకుంటున్నాను.

**మిస్టర్ స్పీకర్:-** జీరో అవర్‌లో అరగంట మాట్లాడతారా? కొందరికి ఇస్తే ఇట్లాగే ఉంటుంది.

**శ్రీ బద్దం బాల్‌రెడ్డి:-** ఈ రకంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా ఇక్కడ ఉన్న బిల్డింగులకు, పారిశ్రామిక సంస్థలకు, వ్యాపార సంస్థలకు ఏ రకంగా మీరు చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటారని మంత్రిగారు చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీకు చాలా థాంక్స్ చెప్పాలి. సాయంత్రము వరకు తీసుకోలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇప్పుడు సభలో మీరు అందరిని డిసిప్లిన్‌గా కూర్చోపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఏది చేసినప్పటికి కూడా సభ్యుడు సభలో తన సీట్లో కూర్చోవడం పని ఉంటే వేరే సీట్లోకి పోవడం అంతవరకు పరిమితం. కాని ఒక సభ్యుడు మీ వైపు చూసి ఏదైనా సైగ చేసి సమయం తీసుకొనే ప్రయత్నం చేస్తున్నప్పుడు ఆ సభ్యుడి మీద అందరు పడి అతని చేతులు పట్టుకొని తమ దృష్టికి ఆకర్షించనీయకుండా చేయడం చివరకు బయటకు తీసుకువెళ్ళడం సరయినటువంటి పద్ధతి కాదు. కె.ఇ.కృష్ణ మూర్తిగారు మీ వైపు చూస్తున్నారు ఎన్నోసైగలు చేసినా అతని చేయి పట్టుకోవడం చివరకు బయటకు తీసుకుపోయినారు, బయట ఏమి జరుగుతోందో తెలియదు. బయట ఉంది కిడ్నాప్ చేయబడతాడా ఇంక ఏదయినా తీసుకుపోతాడా, ఇది ఎక్కడి న్యాయం? ఇది శాసనసభలో కూర్చున్నప్పుడు మా హక్కులను పరిరక్షించవక పోవడం, ఇది ఏవిధంగా ప్రజాస్వామ్యం? చెప్పండి పరిరక్షించబోతున్నారా? Sir, my humble request is- you call Mr. K.E. Krishna Murthy - he was physically lifted from here Sir. కె.ఇ. కృష్ణమూర్తిగారిని పిలిచి నిజం మీరు అడగండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- విరాసత్‌గారికి ఛాన్స్ రావద్దని ప్లాన్ ఏమో?

Sri Ch. Vidyasagar Rao:- No Sir - he has been taken from here....

మిస్టర్ స్పీకర్:- అది మీకు ఏమీ సంబంధం కాదు, నాకు కాదు. He has a right to say in the House. తీసుకుపోతే అయ్యా, నన్ను జబర్దస్తీగా తీసుకుపోయారని ఆయనే అంటాడు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- బలవంతముగా తీసుకువెళ్ళారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌ను బి.ఎ.సి చెప్పినట్లుగా దయచేసి నడవనివ్వండి. మీకు ఛాన్స్ ఇవ్వలేదు. ఎందుకు మాట్లాడతారు?

Sri Mohd. Virasat Rasool Khan (Charminar):- Sir, I request the Hon'ble Minister for Home to note this Point. Thi is a very important matter Sir. I hope the Hon'ble Minister for Home will pay a little attention to that Sir.

The International Women year is being celebrated in India. This is an important point I am raising Sir, the International Women's Day is being celebrated in India today, 10·30
but the crime against women is increasing day by day and eveteasing, rape, murder and dowry deaths are regularly ఉ·
taking place. According to the Report of the National Crime Record Bureau, New Delhi, in Hyderabad alone 115 cases of rape have been reported in the years 1991-93. These figures are higher than the figures of Madras, Calcutta and Banglore. Moreover, the most funniest point is that the National Crime Record Bureau of New Delhi has reported that not a single case of eve-teasing has been reported from Hyderabad. It is completely false. Hundreds of cases of eve-teasing are taking place. That means, the police is hiding the facts, not registering the cases and making false statements to the National Crime Record Bureau that not a single case of eve teasing has taken place. It is a very important matter. The Women, the girls, are being teased ans harassed near schools, hospitals, bus stands, libraries, cinema theatres. It is really funny how the Government of Andhra Pradesh and the State Police Department has reported to the National Crime Record Bureau, New Delhi that not a single case of eve-teasing has been reported from Hyderabad. It is a very serious matter. Nearly hundreds of cases are being reported in Hyderabad and in Andrha Pradesh. I request the Government of Andrha Pradesh, especially the Home Minister, to take a serious view of the matter. The Government is claiming that they are giving reservations to the women, Ration Shops to Woman and 33% Reservation to Woman in local bodies, but the honour of women is not safe in Andhra Pradesh, especially Hyderabad. I hope, the Hon. Minister for Home will take action.

Sri A. Dharma Rao:- I have noted it.

Sri Mohd. Virasat Rasool Khan:- What is 'noted' Sir? It is a question of women.

Mr. Speaker:- They will look into the matter. When they have taken note of it, they have to act upon it. They have to definitely act.

Sri Mohd. Virasat Rasool Khan:- What is this 'noted'?

Sri M. Narasimha Reddy:- Sir, Dr. Virasat is telling so confidently. I hope he is not one among the eve teasers.

(Laughter)

Sri Mohd. Virasat Rasool Khan:- If I am there, they should have registered a case against me.

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, ఈ ప్రశ్న ముగ్గురు మంత్రులకు సంబంధించింది. పర్యావరణ శాఖ మంత్రిగారు, వైద్యశాఖ మంత్రిగారు ఇద్దరూ ముచ్చట్లు పెడుతున్నారు. నేను చెప్పే అంశాన్ని గురించి పర్యావరణ శాఖా మంత్రిగారు, వైద్య శాఖా మంత్రిగారు, అట్లాగే ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ మంత్రిగారు - ఈ ముగ్గురూ వినాలి.

హైదరాబాదులోని నాచారం వద్ద ఏ.పి.ఫుడ్స్ అనే పరిశ్రమ ఉంది. ఇది పిల్లలు, గర్భిణి స్త్రీలకు కావలసిన ఆహారాన్ని సప్లయిచేయడానికి యూనిసెఫ్, కేర్ సంస్థలద్వారా నడుపబడుతున్నది. అమెరికావారి సహాయం తెచ్చుకొని చేస్తున్నాము. అయితే ఇందులో ఇప్పుడు వచ్చిన సమస్య ఏమిటంటే అక్కడ వాడబడే రామెటీరియల్‌ను కర్నూలుకు చెందిన ఒక ప్రైవేటు కాంట్రాక్టరు హయ్యస్ట్ రేట్‌మీద ఇస్తున్నారు. అక్కడ రామెటీరియల్‌గా సోయాబీన్ వాడవలసివుందో దాని బదులు వేరుశనగ పిండి వాడుతున్నారు. దీనిలో ఎఫ్లోటాక్సిన్ అనే ప్రమాదకరమైన పదార్థం ఉంది. అందువల్ల పిల్లల ఆరోగ్యానికి ప్రమాదకరం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్‌వారు ఖచ్చితంగా చెప్పారు. అయినప్పటికీ వేరుశనగ పిండినే వాడుతున్నారు. దానిని కర్నూలుకు చెందిన ప్రైవేట్ కాంట్రాక్టర్ హయ్యస్ట్ రేట్‌కు ఇస్తున్నారు. ఇది ఇలా ఉండగా అసలు ఆ ఫ్యాక్టరీయే మూతపడే ప్రమాదం ఏర్పడింది. అందుకుగల కారణాలేమిటో పరిశీలించి ఆ ఫ్యాక్టరీ మూతపడకుండా చూడాలి. మూడవది లేబర్ ప్రాబ్లం, ఎంప్లాయిస్ ప్రాబ్లమ్, కూడా ఉంది. అందువల్ల నేను మంత్రులను కోరేది ఏమిటంటే అక్కడ తయారుచేసే పదార్థాలకొరకు ప్రమాదకరమైన పదార్థాలను వాడకుండా, పిల్లల ఆరోగ్యానికి ఇబ్బంది కలగకుండా చూడాలి. అదే విధంగా ఫ్యాక్టరీ మూతబడి ఎంప్లాయిస్‌కు ఇబ్బంది కలగకుండా చూడాలి.

శ్రీ కె. రోశయ్య:- నా పేరు కూడా ప్రస్తావించారు. అది ఎట్లా రిలవెంట్ అనేది నేను ఆలోచిస్తున్నాను. Anyway, we will take note of it and take proper action.

శ్రీ యం.బి. చౌహాన్:- ఆరోగ్య సమస్యకూడా ఉంది.

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం):- అధ్యక్షా, ఇది సోషల్ వెల్ఫేర్ మంత్రిగారికి సంబంధించిన అంశం. హయ్యర్ ఎడ్యుకేషన్ చదివే విద్యార్థులకు సంబంధించి హాస్టల్స్‌ను ఇదివరకటి ప్రభుత్వం క్లోజ్‌చేయడం జరిగింది. దానివల్ల ఎస్.సి. విద్యార్థులు చదువుకొనడం కష్టమైపోయింది. అదేవిధంగా ఆడపిల్లలుకూడా ఇబ్బందిపడుతున్నారు. అందువల్ల హాస్టల్స్ రీఓపెన్ చేయాలి. ఇక విద్యార్థులకు 300 రూపాయలే ఇస్తున్నారట, దానిని 400 రూపాయలకు పెంచాలని వారు కోరారు. ఇకపోతే ఎక్కడైనా హరిజనులపై అత్యాచారాలు జరిగితే కలక్టరు వెంటనే చర్య తీసుకోవాలి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఇక నా నియోజకవర్గంలో "గోషిక" అనే ఒక కులం ఉంది, ఆ కులంవారు ఎస్.సి.లుగానే ట్రీట్ చేయబడుతున్నారు కానీ మా కరీంనగర్ జిల్లాలో మాత్రం ఎస్.సిలకు ఇచ్చే బెనిఫిట్స్ వారికి ఇవ్వడంలేదు. మిగతా జిల్లాలలో వున్న ఇదే కులంవారికి ఎస్.సి.లకు ఇచ్చే బెనిఫిట్స్ ఇస్తున్నారు కానీ కేవలం కరీంనగర్ జిల్లాలో వున్నవారికి మాత్రం బెనిఫిట్స్ ఇవ్వడంలేదు. అందువల్ల వారికి కూడా బెనిఫిట్స్ ఇవ్వాలని కోరుతున్నాను. నేను చెప్పిన విషయాలపై తగిన చర్య తీసుకోవాలి సోషల్ వెల్ఫేర్ మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, ఇది హోం శాఖకు సంబంధించిన విషయం. పశ్చిమ గోదావరి జిల్లా జీలుగుమల్లి మండలంలోగల ధర్మవరం అనే గ్రామంలో గుజ్జవరపు నర్సయ్య కుమారుడు భాస్కరరావు అనే వ్యక్తిని 24-2-94వ తేదీన ఆ గ్రామంలో ఉన్న సర్పంచ్, మిగిలిన భూస్వాములందరూ కలిసి ఎం.ఆర్.ఓ.కు ఒక తప్పుడు సమాచారం ఇచ్చి వంద మంది సమక్షంలో గుండు గీకించారు, మీసాలుకూడా గీకించారు. ఇది చాలా అన్యాయం. ఈ విషయమై జిల్లా కలక్టరుకు, ఎస్.పి. కి రిపోర్టుచేసినా వారు పట్టించుకోలేదు. జీలుగుమల్లి ఎం.ఆర్.ఓ. మీద తక్షణం చర్య తీసుకోవాలి. అన్యాయానికి గురైన అతని ఫోటోను, అతడు ఇచ్చిన అర్జీని తమకు పంపిస్తున్నాను. తగిన చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(సభాపతికి పత్రం అందజేశారు)

శ్రీ యం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఇది జౌళి శాఖా మాత్యులకు సంబంధించిన విషయం. నిన్న ఉదయం హైదరాబాద్ సిటీలోని లోయర్ ట్యాంక్‌బండ్ దగ్గరగల నేతా స్పిన్నింగ్ మిల్‌లో దుర్ఘటన జరిగింది. ఆ ప్రాంతం నా నియోజకవర్గమైన ముషీరాబాద్ నియోజకవర్గంలోనిది. అక్కడ వున్న నేత స్పిన్నింగ్ మిల్ అనే కర్మాగారంలో షార్ట్ సర్క్యూట్ వల్లో, మరే కారణంవల్లో తెలియదుగాని - అక్కడ మంటలు రావడంవల్ల 10.4 దాదాపు ఫ్యాక్టరీ మొత్తం తగలబడిపోయింది. ఆ సమాచారం తెలిసిన వెంటనే నేను మరియు ఉ. సంబంధిత మంత్రిగారు అయిన శ్రీ పులి వీరన్నగారు అక్కడికి వెళ్లడం జరిగింది. అక్కడ ఆ ఫ్యాక్టరీ చూసిన తరువాత అక్కడ పని చేస్తున్న కార్మికులు, మేనేజిమెంటుతో కలిసి మాట్లాడిన తరువాత మాకు పరిస్థితి అర్థమయింది. అక్కడ సుమారు 450 మంది కార్మికులు పనిచేస్తున్నారు. అది ఎన్.టి.సి. నడుపుతున్న ఫ్యాక్టరీ. ఆ పరిస్థితి చూసిన తరువాత-ఆ రాత్రి అంతా కూడా షిఫ్టు నడిచింది. పొద్దున షిఫ్టు నడిచేటప్పుడు బాగానే కార్మికులు అంతా పని చేస్తున్నారు. నిప్పు అంటుకుని పెద్ద ఎత్తున నష్టం జరిగింది. దాదాపుగా మంత్రిగారి లెక్కల ప్రకారంగాని, యాజమాన్యం లెక్కల ప్రకారంగాని ఏడు నుంచి 10 కోట్లు నష్టం అయిందని చెప్పడం జరిగింది. నష్టం ఏమైనా కూడా దాదాపు 450 మంది కార్మికులు రోడ్డుపైన పడిపోయారు. యిది నేను మంత్రిగారితో అక్కడే కోరడం జరిగింది. వెంటనే దీన్ని కేంద్ర మంత్రికి, సంబంధించిన సమస్యగా తెలియచేయాలి. వెంటనే రేపటి నుంచి కార్మాగారాన్ని నడుపుకునే పరిస్థితిలో లేరు కాబట్టి, వారు నిరుద్యోగులుగా కాకుండా వారిని ఆదుకోవడానికి ప్రయత్నం చేయాలని కోరడం జరిగింది. నేను యిది రాష్ట్రానికి సంబంధించిన విషయం కాకపోయినా కార్మికుల సమస్యగా నేను మంత్రిగారిని అక్కడ కోరాను. ఇప్పుడు కూడా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. యిది జీరో అవర్ - వారు జవాబు చెప్పడానికి నిబంధన వున్నా కూడా - ఏది అయినా 450 కార్మికులకు సంబంధించిన సమస్య కాబట్టి, స్పష్టంగా ఏదైనా జవాబు చెప్పవలసిన అవసరం వున్నది. కార్మికుల సమస్య అక్కడ దాదాపు ఏడు నుంచి 10 కోట్లు నష్టం అయిందని తెలుస్తున్నది. కాబట్టి కార్మికులకు మళ్ళీ ఎక్కడైనా పునర్నిర్మాణం చేస్తారా? ఆ కార్మికులను ఏ విధంగా ఆదుకొంటారు? బహుశః నిన్న కేంద్రమంత్రిగారితో మాట్లాడి

వుంటారు మంత్రిగారు. అందువల్ల తమద్వారా మంత్రిగారికి. మనవిచేస్తున్నాను. ఒక ప్రకటన, జీరో అవర్ అయినా – ఒక అనవాయితీగా కాకుండా ఒక ప్రకటన చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– దాని మీద తొందరగా చర్య తీసుకొవడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పురి వీరన్న:– దురదృష్ట కరమైన విషయం ఏమిటంటె, మిల్లు పూర్తిగా కాలిపోయింది. అధ్యక్షా, శ్రీ కొదండరెడ్డిగారి కానిస్టిట్యూయెన్సీలో వున్న 'నేత' స్పిన్నింగ్ మిల్లు దానికి సంబంధించిన ఫ్యాక్టును నోట్ చేసుకోవడం జరిగింది. అది ఎన్.టి.సి.కి సంబంధించిన విషయం. తగిన చర్య తీసుకుంటాము.

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు:– యి సభలో మంత్రిగారు – హోం శాఖ మాత్యులు మాకు హామీ యివ్వడం జరిగింది. చలపతిరావుగారు శాసనసభ్యులు, ఎం.ఎల్.ఏ క్వార్టర్స్ మీద రిపోర్టు కూడా యివ్వడం జరిగింది. కొంతమందిని అరెస్టు చేశారని చెప్పుతున్నారు. ఆ అరెస్టు చేసినవారు కూడా విజయవాడ, 'అప్మెల్' ఎం.డి.ని శాసనసభ్యున్ని కొట్టినప్పుడు కూడా కొట్టినవారు ఒకటేనని చెప్పుతున్నారు. ఎంతమందిని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన మాటవస్తవమా? అక్కడ ఆప్మెల్ ఎండికి సంబంధాలు ఉన్నాయా? చెప్పాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్)

స్టేట్మెంటు చేస్తారని అన్నారు – వారం రోజులు అయింది.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:– ఇది వరకు యిచ్చిన ఎస్యూరెన్సు – జీరో అవర్లో ఒకరికి తప్ప ఇంకొకరికి రాదు. యిది జీరో అవర్. నోట్ చేయించడమేకాని. ఎస్యూరెన్సుగాని. సమాధానం గాని రాదు.

(ఇంటరప్షన్)

Tomorrow, you can avail Zero Hour. Today, there are no petitons.

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు:- స్టేట్‌మెంటు చేస్తారన్నారు. ఎస్యూరెన్సు కాదు....

Mr. Speaker:- There cannot be a second Zero Hour.

Sri K. Vidyadhara Rao:- The Hon. Minister should have made a statement.

Mr. Speaker:- He will place the statement.

శ్రీ కె. విద్యాధరరావు:- నిన్న అనంతపూర్ విషయంలో ఎన్ని ఛార్జ్‌షీట్లు దాఖలు చేశారో, అది కూడా పెట్టలేదు స్టేట్‌మెంట్......

హోం శాఖ మంత్రి (శ్రీ ఎ. ధర్మారావు):- అధ్యక్షా, ఎస్యూరెన్సు – శ్రీ వలపతిరావుగారి విషయంలో – A team of investigating officers have been actively investigating. There is some progress. After the case comes to a shape, I will give the particulars. If I give the details at this stage, it may harm the investigation. Very effective investigation is going on.

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము: మెదక్ జిల్లాలోని కోల్చారం, శంకరంపేట, మండలాలు బినామీ కల్లు గీత కార్మిక సంఘాలు కల్తీ కల్లును విక్రయించుటను గురించి.

*** శ్రీ పి. నారాయణరెడ్డి (మెదక్):- అధ్యక్షా, మెదక్ జిల్లాలోని పెద్ద శంకరంపేట మండల్ హెడ్ క్వార్టర్స్‌లో సుమారు 20 సంవత్సరాల నుంచి బోగస్ పేర్లతో సొసైటీని పెట్టి నిజమైన గీత కార్మికులకు అన్యాయం చేస్తున్నారు. ఆ సొసైటీని నేను ఎక్సైజు శాఖ మంత్రిగారికి పిటిషన్ యిస్తే దాని మీద టాపింగు టెస్టు చేయించి వాస్తవంగా వారు బోగస్ పేర్లతోటి, టాపర్స్ కానటువంటి వారు నడుపుతున్నారని చెప్పి దాన్ని, ఆ సొసైటీని చేసినందుకు మొట్టమొదట ప్రభుత్వాన్ని, ఎక్సైజు శాఖ మంత్రిగారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అంతేకాకుండా, అధ్యక్షా, అదే మండలంలో ఇంకా కొన్ని గ్రామాలున్నాయి. దానికి అనుకుని మూసాపేట, లింగ్యాతపూర్, కోళ్లపల్లి, కాయిదంపల్లి, వాటిని కూడా వివిధ కారణాల వల్ల డ్యూటు అడల్టరేషన్ వల్లగాని, నాన్ అవెలిబిలిటీ ఆఫ్ టాపర్ లేక జెన్యుయన్ టాపర్స్ లేకపోవడం వల్ల యి సంవత్సరం వారికి లైసెన్సు యివ్వలేదు. యి కారణంవల్ల ఏది అయితే లైసెన్సు రద్దుచేయుడం వల్ల అక్కడ శంకరంపేట మండలంలో యిప్పుడు యిందాక చెప్పిన గ్రామాలలో కల్లు అమ్మకాలు జరుగకూడదు. కాని యాక్టపర్ ఎక్సైజు పాలసి ఆఫ్ దిస్ గవర్నమెంటు వీటిని వేరే సొసైటీలకు టాగ్ చేయవలసిన అవసరంవున్నది. కాని అట్లా టాగ్‌చేయకుండా అదే

*** An asterisk indicates confirmation by the Member.

గ్రామాలలో కల్లు అమ్మకాలు జరుగుతున్నాయి. పెద్ద శంకరంపేట మండలంలో 14 వేలు ప్రెచిలుకు రెంటల్ వస్తుంది. మూసాపేట, లక్ష్మాపూర్, కోళ్లపల్లి, కాయిదంపల్లి, కలిపి సుమారు 30 వేలు నెల ఒక్కంటికి రెంటు కట్టే గ్రామాలు అవి. రు. 30 వేలు నెల ఒక్కంటికి రెంటల్ నష్టపోతున్నది ప్రభుత్వము. వీటికి ఎలాట్ చేసిన చెట్లు, యీత చెట్లు ఏవి అయితే వున్నాయో వాటికి కూడా ట్రీ టాక్సు కట్టడం లేదు. పట్టాదారు స్వంత భూమిలో వున్న చెట్లకు మాత్రం డబ్బు కడుతున్నాడు, బెనామీ పేర్లతో అక్కడ మాజీ మండలాధ్యక్షుడు యి సొసైటీలను నడుపుతున్నారు. దాని ప్రక్కన వున్న తిరుమలాపూర్ సొసైటీ – అది గ్రూప్ సొసైటీ, జీలపల్లి, తిరుమలాపూర్, సొసైటీలను కలిపి ఫారమ్
10-50 చేసారు. తిరుమలాపూర్ సొసైటీకి సుమారు 540 చెట్లు వున్నాయి. 540 చెట్లను ఒకేరోజు, ఒకేసారి గీయరు అధ్యక్షా. 3 ఇన్‌స్టాల్‌మెంట్స్‌గా చేసుకొని ఒక్కొక్క యిన్‌స్టాల్‌మెంట్‌కు 180 చెట్లను తీసుకుంటారు. ఆ 180 చెట్లను కూడా ఒకేసారి గీయరు. ఆల్టర్ నేట్ డే గీస్తారు. ఈ విధంగా 90 చెట్లు ఆ సొసైటీకి వున్నాయి. చెట్టుకు రెండు లీటర్లు చొప్పున లెక్క వేస్తే 180 లీటర్ల కంటే ఎక్కువ వుండకూడదు. నేను కమీషనర్‌గారికి, జాయింట్ కమీషనర్‌గారికి, డెప్యూటీ కమీషనర్‌గారికి, మంత్రిగారికి చెప్పినప్పుడు, వారు ఎక్సయిజ్, ఎన్‌ఫోర్స్‌మెంటు వారి ద్వారా నిజామాబాదులో ఎ.సి. ఎన్‌ఫోర్స్‌మెంట్ వుంటారు – రెయిడ్ చేయడం జరిగింది.

(ఉప సభాపతి అధ్యక్షా స్థానంలో వున్నారు)

నిజామాబాదు ఏ.సి.గారు తిరుమలాపురానికి వెళ్లి, దాని సమీపంలోని శంకరంపేటలో కూర్చొని సాయంత్రం మూడున్నర గంటలకు వెళ్లారు. పదకొండున్నర గంటలకల్లా డిపోలో ఎక్సయిజ్ కమీషనర్ వచ్చినట్లుగా వార్తలు చేరాయి. అక్కడి కన్‌సర్న్, సబ్ యిన్‌స్పెక్టర్ మనోహర్ ద్వారా చెప్పి పంపి నాలుగు గంటల తరువాత డిపోకు వెడితే ఏమి వుంటాయి? ఆ డిపోలో వుండే మత్తు పానీయాలు అన్ని ఖాళీ చేయించడం జరిగింది. అసిస్టెంట్ కమీషనర్‌గారు ఒక ప్రెస్ స్టేట్‌మెంట్ కూడా యిచ్చారు. అందులో, రెయిడ్‌లో మత్తు పదార్థాలు ఏవీ దొరకలేదని, 2,450 లీటర్ల కల్లు మాత్రమే వుందని వారు స్టేట్‌మెంట్ యిచ్చారు. ఎన్ని చెట్లు వుంటే అంత కల్లు అవుతుంది? ఆ సొసైటీకి ఎలాట్ వేయబడిన చెట్లు 540 కాగా, రోజుకు 90 చెట్లు గీస్తే 180 లీటర్ల కల్లు మాత్రమే వుండాలి. 2,450 లీటర్ల కల్లు వుందని అసిస్టెంట్ కమీషనర్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌గారు మెచ్చుకొని కితాబు యిచ్చారు. అతనికి ఒక ప్రైజు కూడా యివ్వవలసిందే. ఈ విధంగా జిల్లాలోని ఎక్సయిజ్ అధికారులు బినామీ కాంట్రాక్టర్లతో కుమ్మక్కయి చేస్తున్నారు. తిరుమలాపురం డిపో నుండి సుమారు 40 కిలోమీటర్ల దూరం వరకు 30 సొసైటీలను ఖరీదు చేసి బినామీ పేర్లతో చికోడు, పాత లింగాయపల్లి, కొత్తలింగాయపల్లి, ఎల్లాపేట, పాపన్నపేట, అరెపెల, పులిపాక, నార్సింగ్ మొదలగు గ్రామాలను, మూడు మండలాల

పరిధిలోని గ్రామాలను రామా గౌడ్ అనే వ్యక్తి, మాజీ మండల అధ్యక్షుడు ఖరీదు చేసి ఎ.బి.టి. 7178, ఎ.బి.టి. 1513, ఏ.బి.టి. 6442 నంబర్లు గల మూడు లారీల ద్వారా ప్రతి గ్రామానికి సరఫరా చేస్తున్నాడు ఎక్సైజ్ యియర్‌మొదలై ఈరోజుకు 5 నెలల 8 రోజులైంది. 5 నెలల నుండి నేను చెబుతూనే వున్నాను. మంత్రిగారు కానివ్వండి. కమీషనర్, జాయింట్ కమీషనర్ కానివ్వండి. బాగానే స్పందించి ఎక్సైజ్ అధికారులకు ఆదేశాలు యివ్వడం జరిగింది. అయినప్పటికి నిజామాబాదు నుండి అధికారి బయటుదేరే ముందే యస్.టి.డి. చేస్తున్నారు. రంగయ్యనాయుడుగారి చలువవల్ల రాష్ట్రంలో యస్.టి.డి. సౌకర్యాలు బాలా చక్కగా వున్నాయి. వారు డిపోకు వచ్చేసరికి ఎక్కడా మత్తు పానీయాలు కానీ, మత్తు పదార్థాలు కానీ, లారీలు కానీ కనబడవు. ఈ విధంగా జిల్లాలోని ఎక్సైజ్ అధికారులు కుమ్మక్కయినారు. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో 1. రెడ్యులర్ స్టాఫ్, వుంటుంది. ఎక్సైజ్ సూపరింటెండెంట్ వుంటారు. 2. ఫ్లయింగ్ స్క్వాడ్ వుంటుంది. 3. ఎన్‌ఫోర్స్‌మెంట్ స్టాఫ్ వుంటుంది. 4. స్ట్రయికింగ్ ఫోర్స్ వుంటుంది. ఒకే డిపార్ట్‌మెంట్‌లో వుంటున్న 4 సెక్షన్స్ యింత పెద్ద ఎత్తున లారీల ద్వారా కల్లు పోతూ వుంటే ఊరకే చూస్తూ వున్నారా అంటే అది లేదు. ప్రతి నెల ఎక్సైజ్ డిపోకు ఈ నాలుగు సెక్షన్స్‌వారు కలిసి వెళ్లి రెంటల్ కట్టని గ్రామాలలో రూ. 30 వేలు, ట్రీ ట్యాక్స్ సుమారు రూ. 12 వేలు, మొత్తం రూ. 42 వేలు నాలుగు భాగాలుగా సమానంగా పంచుకుంటూ వారి లెక్కలు చూసుకోవడానికి మాత్రం వెడుతున్నారు ఈ విషయంలో నేను కోరేది ఏమంటే మత్తు పదార్థాల విషయంలో కల్తీ కలువకుండా చూడండని. క్లోరోహైడ్రేట్ ప్రాంతీయ బాషలో దాన్ని గుల్‌ఫారం అంటారు క్లోరోహైడ్రేడ్ కలుపుతూ వుంటే దానివల్ల వచ్చే నష్టాలను డా. వెంకయ్యగారు చెపుతారు అంతేకాకుండా డ్వాజి పాం అనే కల్తీ మందను కూడా మత్తు కోసం కలుపుతారు. ప్రాంతీయ భాషలో దాన్ని ఫార్ములా అంటారు. ఈవిధంగా ప్రాణానికి హానికరమైన పదార్థాలను మత్తు కొరకు కలుపుతూ వుంటే, ఎక్సైజ్ అధికారులు వారిని ప్రోత్సహిస్తున్నారు. నేను మంత్రిగారిని, యిందాకా నేను చెప్పిన గ్రామాల విషయంలో రిట్యాపింగ్ టెస్టు వుండాలని కోరుతున్నాను. రామాగౌడు అనే వ్యక్తి. అతని తమ్ముడు ఒక గ్రామంలో, యింకో తమ్ముడు మరొక గ్రామంలో, అల్లుడు ఒక గ్రామంలో, బావమరిది మరొక గ్రామంలో సొసైటీ అధ్యక్షులుగా వుండి. బోగస్ సొసైటీలను ఫార్మ్ చేసి ఒకే వ్యక్తి మొనోపొలైజ్ చేస్తున్నాడు. గ్రామాలలో వుండే ట్యాపర్స్‌ను భయపెట్టి, మాకు మీ సొసైటీ యివ్వకపోతే, ఎక్సైజ్ అధికారులకు చెప్పి రద్దు చేయిస్తాము అని భయపెట్టి వారి సొసైటీలను తీసుకుంటున్నారు. వారు భయపడి ఎంతో అంతకు వేరికి తమ సొసైటీలను అమ్ముతున్నారు.

అంతే కాకుండా యిందాక నేను చెప్పిన లారీల ద్వారా యిల్లీగల్‌గా ట్రాన్స్‌పోర్టు చేస్తున్నారు. వాటిని పట్టుకోవడానికి యిందాక నేను చెప్పినటువంటి రెగ్యులర్ స్టాఫ్ కానీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు కానీ, ఫ్లయింగ్ స్క్వాడ్ కానీ, స్ట్రయికింగ్ ఫోర్స్ కానీ ఏవిధమైన చర్యలు తీసుకోవడం లేదు. గవర్నమెంట్ నుండి జి.వో కానీ, కమీషనర్ నుండి స్టాండింగ్

 రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము:– మెదక్ జిల్లాలోని కోల్చారం, శంకరంపేట, మండలాలు బినామీ కల్లు గీత కార్మిక సంఘాలు కల్తీ కల్లును విక్రయించుటను గూర్చి.

యిన్స్పెక్షన్స్ కానీ, సర్క్యులర్ కానీ యిప్పించి కల్తీ కల్లును రవాణా చేసే లారీలను పట్టుకుని అధికారం సంబంధిత యం.ఆర్.వో.కు గానీ, యస్.ఐ.కి గానీ ఇచ్చే విధంగా అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. ఈ కుంభకోణం విషయంలో, ఎంక్వయిరీ చేయడంకోసం ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారిని నియమించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎక్సయిజ్ అధికారులపైన నాకు విశ్వాసం లేదు. 5 నెలలుగా నేను చెబుతూ వుంటే, వారు నామమాత్రంగా కేసుపెట్టి సమయం గడుపుతున్నారు. సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారి చురుగ్గా పనిచేసి ఈ కుంభకోణాన్ని బయటపెట్టగలరని మనవి చేస్తున్నాను. డైజీపం, క్లోరోహైడ్రేట్ గురించి డాక్టర్ వెంకయ్యగారు మాట్లాడతారు. కొల్చారం మండలం విషయంలో శ్రీ ఎ. విఠల్‌రెడ్డి మాట్లాడతారు. ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలను తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ కె. విఠల్‌రెడ్డి (రామాయంపేట):– అధ్యక్షా, పోతంశెట్టిపల్లి అనే గ్రామం నా నియోజకవర్గంలో వుంది. అక్కడి క్రాస్‌రోడ్స్‌లో కొంతమంది ఒక డిపోను ఏర్పాటు చేసి కల్తీ కల్లు తయారు చేసి విక్రయిస్తున్నట్లుగా తెలిసింది. ఆ కల్తీ కల్లు త్రాగి కొంతమంది అస్వస్థులయినట్లుగా తెలిసి, కేసు కాకుండా అధికారుల సహకారంతో దాన్ని కప్పిపుచ్చినట్లు తెలిసి ఒక కంప్లయింట్ యివ్వడం జరిగింది. కంప్లయింట్ యిచ్చిన తరువాత హైదరాబాదు నుండి స్పెషల్ స్క్వాడ్, అబ్కారీ యిన్స్పెక్టర్ గారిని పంపడం జరిగింది. వారు చెప్పిన ప్రకారం కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి క్రాస్ రోడ్స్‌లో అక్రమ కల్లు డిపోను ఏర్పాటు చేసి వారు తయారు చేసిన సింథటిక్ కల్లును అమ్ముతున్నట్లు ఆరోపిస్తూ శాసనసభ్యుడు ఫిర్యాదు యిచ్చిన మీదట యిదంతా యిన్స్పెక్షన్ చేశామని అంటున్నారు. అధ్యక్షా, స్పెషల్ స్క్వాడ్, అబ్కారీ యిన్స్పెక్టర్‌గారు కల్లు డిపో మీద దాడి చేస్తే సుమారు 10 వేల లీటర్ల కల్లు సీసాలు దొరికినట్లుగా మాకు సమాచారం వుంది. వారు, 2,400 లీటర్ల స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసినట్లు, 9 కిలోగ్రాముల
1·00 క్రిం సేస్లు, 8·5 కిలో గ్రాముల వైట్ క్రిస్టలెన్ కెమికల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు రిపోర్టు యిచ్చారు. ఇటువంటి కల్లు తయారుచేసి, అనేక గ్రామాలకు లారీలలో, ట్రాక్టర్లతో, ఎడ్లబళ్ళలో ట్రాన్స్‌పోర్టు చేసి విక్రయిస్తున్నప్పుడు జిల్లాలలో గల అధికారులకు ఈ విషయం తెలియదంటే నమ్మశక్యం కాకుండా ఉంది. ఒక్క నాడు చేసిన పని కాదు. నెలలు, సంవత్సరాల తరబడి డిపో ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాలు చేస్తుంటే జిల్లా అధికారుల సహకారంతోనే నడుస్తోందని చెప్పడానికి అవకాశం ఉంది. ఒక శాసన సభ్యుడు ఫిర్యాదు చేసే వరకు ప్రభుత్వ దృష్టికి రాలేదంటే ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ఎంత పటిష్టంగా పని చేస్తోందని ప్రశ్నిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు సంపూర్ణ మద్యనిషేధానికి బాట వేస్తుంటే, జిల్లా అధికారులు, క్రింది స్థాయి వారు ఏ విధంగా ప్రభుత్వాన్ని, వారు చేస్తున్న కృషిని నీరు కార్చే విధంగా చేస్తున్న వారిపైన కఠినంగా చర్య తీసుకునే అవసరముంది. నారాయణరెడ్డిగారు చెప్పినట్లు సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌తోనో లేదా మరొక విధంగానో ఎంక్వయిరీ చేసి, ఆ విధంగా ప్రోత్సహిస్తున్న అధికారుల మీద చర్య తీసుకోవాలని ప్రత్యేకంగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి· ఇంద్రారెడ్డి (చేవెళ్ల):– గౌరవ సభ్యులు తెలియచేసినట్లు ఈ రోజు రాష్ట్రంలో సారా నిషేధం వచ్చింది· ముఖ్యంగా అనేక సంవత్సరాలుగా కల్లు సహకర సంఘాలను స్థాపించుకుని, తమ వృత్తికి అధారంగా చేసుకుని, జీవనోపాది గడుపుతున్న సమయంలో మెదక్ జిల్లాలో శంకరంపేట, తిరుమాలాపూర్‌లకు సంబంధించిన గీత కార్మికుల సహకర సంఘాన్ని సాధించుకుని, జీవనోపాధి సాగిస్తున్న పరిస్థితి ఉంది· గౌరవ సభ్యులు నారాయణరెడ్డిగారికీ, విఠల్‌రెడ్డిగారికి ఈ విషయం తెలియనిది కాదు· ఈ పేద గీత కార్మికులకు సంబంధించి, రాజకీయం చేసి వారి జీవన వృత్తిలో జోక్యం చేసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్బంది పెడుతున్నారు· శంకరంపేట గీత కార్మిక సహకార సంఘం వారు 1991–92లో కలెక్టరు ద్వారా అనుమతి పొంది చట్టపరంగా వారు సహకార సంఘాన్ని నిర్వహిస్తున్నారు· ఈ సహకార సంఘానికి సంబంధించిన పేద గీత కార్మికుల దరఖాస్తు పెట్టుకొగా కాంగ్రెస్ పార్టీ జోక్యం వల్ల అబ్కారీ శాఖ వారు లైసెన్సు ఇవ్వకుండా తీవ్రమైన ఇబ్బందులకు గురి చేశారు·

(ఇంటరప్షన్స్)

కేవలం గీత సహకార సంఘం వారు తెలగుదేశం పార్టీకి సానుభూతిపరులు కావడం వల్లనే ఆ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు కేసులు పెట్టిస్తున్నారు· చట్ట ప్రకారం కలెక్టరుతో అనుమతి పొంది నడుపుతున్న పేద గీత కార్మికుల పొట్టలు కొట్టడానికి, వారిని తెలుగుదేశం పార్టీ నుంచి తప్పించి, కాంగ్రెసు పార్టీలోకి చేవడానికి అబ్కారీ శాఖకు దరఖాస్తు పెట్టుకున్నా కూడా, లైసెన్సులను రెన్యువల్ చేయ్యకుండా ఆ ప్రాంత నాయకులు అడ్డం పెడుతున్నారు· ఎక్సైజ్ రూలు ప్రకారంగా దరఖాస్తు పెట్టుకున్న రెండు మాసాలలోగా అనుమతినివ్వాలా, లేదా అనే విషయంలో నిర్ణయం తీసుకోవాలి· కానీ శంకరంపేట, సహకార సంఘం వారు దరఖాస్తు పెట్టుకుని ఆరు మాసాలయినా పర్మిషన్ ఇవ్వకుండా, నిరాకరిదే· ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ వేసి, హైకోర్టు డైరెక్షన్ కూడా వారు తెచ్చుకున్నారు· ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హైకోర్టు ఇంప్లిమెంట్ చెయ్యమని డైరెక్షన్ ఇచ్చింది, కానీ ఇంతవరకు అబ్కారి శాఖ వారు తొక్కి పెట్టారు· అంతే కాకుండా గౌరవ మంత్రిగారు ఇచ్చిన నోట్‌లో ఈ సహకార సంఘాన్ని వారు చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్నారని, అక్రమ కల్లు తయారు చేస్తున్నారని తెలియచేశారు· ప్రభుత్వం లైసెన్సు ఇవ్వకుండా, హైకోర్టు ఇచ్చిన డైరెక్షన్ అమలు చెయ్యకుండా, గీత కార్మికులను అనవసరంగా ఇబ్బందులు పాలు చేశారు· సొసైటీ నడవడం లేదు· సొసైటీ నడుస్తోందని కంప్లయింట్స్ వచ్చాయి, అక్రమంగా నడిపిస్తున్నారనే విధంగా మంత్రిగారు ఇవ్వడం ఆశ్చర్యకరంగా ఉంది· తిరుమలాపూర్ సహకార సంఘం వారు శంకరంపల్లి సహకార సంఘం వారు కలిసికట్టుగా, రూల్సు ప్రకారం అర కిలోమీటరు డిస్టెన్స్‌లో ఉంటే గీత కార్మికులు ఒప్పుకుంటే కలసి నడుపుకోవచ్చు· ఈ ఉద్దేశంతో రెండు సొసైటీలు దరఖాస్తు పెట్టుకున్నాయి· మంత్రిగారి దృష్టికి

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము:– మెదక్ జిల్లాలోని కోల్చారం, శంకరంపేట, మండలాలు బినామీ కల్లు గీత కార్మిక సంఘాలు కల్తీ కల్లును విక్రయించుటను గూర్చి.

తెస్తున్నాను. 200 మంది గీత కార్మికుల కుటుంబాల వారు దరఖాస్తు పెట్టుకున్నారు. వాటిని పరిశీలించి మంజూరు చేయ్యలేదు. పేద గీత కార్మికులు వారి వృత్తి మీద ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్నారు కనుక ఇప్పటికయినా రాజకీయాలకు అతీతంగా, రాజకీ నాయకుల జోక్యం లేకుండా ఆదుకోవాలని కోరుతున్నాను. ఈ సొసైటీ మీద 12 సార్లు ఎక్సైజ్ శాఖ దాడులు చేశారు. అక్కడ కల్లు కానీ అక్రమంగా తయారు చేసే సామగ్రి కాని దొరకలేదు. అదే ప్రాంతంలోగల సహకార సంఘాలు బోగస్ సొసైటీలు పెట్టి రామాయంపేట, మొదలైన చోట్ల సుమారు 2 లక్షల రూపాయల విలువ గల కల్లును అక్రమంగా రవాణా చేస్తున్నారు. దీని వెనుక పెద్దల అండదండలున్నాయి. పేర్లు చెప్పను. ఆ ప్రాంతంలో గల అధికార పార్టీకి చెందిన వారు, అబ్కారీ శాఖ వారు వాటిని ఇబ్బంది పెట్టారు. అక్రమంగా చేస్తున్నారు. రోజుకు రు. 2 లక్షల సంపాదన జరుగుతోంది. రాష్ట్రంలో పేద వారైన గీత కార్మికులు వారి వృత్తిని నమ్ముకుని జీవనోపాధి సాగిస్తున్న వారు, వీరి పనులకు ప్రభుత్వం భిన్నంగా వ్యవహరించరాదనీ, ఏ నాయకుడైనా, రాజకీయ పార్టీ అయినా భిన్నంగా ప్రవర్తిస్తే, చూస్తూ ఊరుకోవడం అన్యాయమని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. సారా నిషేధం తరువాత మెదక్ జిల్లాలో నుండి కర్నాటకకు ఆంధ్రప్రదేశ్ కల్లు, కర్నాటక నుండి ఇక్కడకు సారా వస్తోంది. ముఖ్యంగా మెదక్ జిల్లాలో విచ్చలవిడిగా రోజుకు వందలాది వాహనాల మీద సారా కర్నాటక నుండి వస్తోంది. అక్రమంగా ఉత్పత్తి అవుతన్న కల్లును పెద్దల అండదండలతో కర్నాటకకు ఎగుమతి చేస్తున్నారు. కర్నాటక నుంచి ఇక్కడకు, ఇక్కడ నుంచి అక్కడకు పెద్దయెత్తున్న వస్తోంది. యథేచ్ఛగా మెదక్ బొర్డర్‌లో ఈ విధంగా జరుగుతున్న పరిస్థితి ఉంది. గౌరవ మంత్రిగారు దీని విషయంలో ఎట్లా చర్య తీసుకుంటారో చెప్పాలి. ఏర్పాటు చేసుకున్న శంకరంపల్లి గీత సహకార సంఘాన్ని కొనసాగించాలి, రాజకీయాలకు అతీతంగా వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. విఠల్‌రెడ్డిగారికి, నారాయణరెడ్డిగారికి మనవి చేస్తున్నాను. పేద గీత కార్మికులను ఇబ్బంది పెట్టరాదు. రాజకీయంగా పనులు చెయ్యండి, ఫలితం పొందండి కానీ వారిని ఇబ్బందులు పెట్టరాదనీ మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– ఈ 304 నిబంధన క్రింద ఇచ్చిన ఉద్దేశం రాజకీయ పార్టీకి చెందిన వారెవరయినా గీత కార్మికుల పొట్టకొట్టి, పెద్ద కాంట్రాక్టర్లు కల్లులో క్లోరల్ హైడ్రేట్ కలిపి, విషపూరితమైన వస్తువులను కల్లులో కలిపి, వేల మంది ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కాబట్టి దీనిలో రాజకీయాలకు పోవలసిన అవసరంలేదు. ఈ విధానాన్ని ఖండించవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. బోగస్ సొసైటీలను రద్దు చేసి, గీత కార్మికులకు ఉపయోగపడేలా చర్య తీసుకోవాలని కోరుతున్నాను. కానీ కొందరు
10 కాంట్రాక్టర్లు రాజకీయం పేరుతో లాభపడుతున్నారు? కొంత మంది కంట్రాక్టర్లు రాజకీయాల పేరు పెట్టుకుని లాభపడుతున్నారు. వాళ్ళపైన కఠినమైన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఎక్కడైనా బోగస్ సొసైటీలు పని చేస్తుంటే, క్లోరో హైడ్రేటు కలిపి విషపూరితమైన కల్లు తయారు చేసి ప్రాణాలతో

వెలగాటమాడుతుంటే వాళ్ళపైన చర్య తీసుకోకుండా ఈ ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తున్నదో తెలియడం లేదు. ఎందుకు అరెస్టు చేయలేదు? జైలులో ఎందుకు పెట్టలేదు? కాబట్టి ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. అంతే కాకుండా ఇప్పుడు ఈ తీర్మానాన్ని మినిస్టరుగారు తను రిప్లయితో అందించారు. పెద్ద శంకరంపేటలో బోగస్ సొసైటీ ఉంది. దాని గురించి హైకోర్టులో జరుగుతోంది. ఏమి పరిష్కారం అవుతుందో? కానీ కంట్రాక్టర్లు తిరుమలాపూర్ విలేజిలో డిపో పెట్టి 20 గ్రామాలకు కల్లు సప్లయి చేస్తున్నాడు. ప్రభుత్వ అధికారులు ఏమి చేస్తున్నారు? లంచాలు తీసుకుని వాళ్లను కాపాడుతున్నారు. 5 కేసులు రిజిస్టర్ చేశారు. లారీలను యథావిధిగా నడుపుతున్నారు. వేల గ్రామాలకు కల్లు పోతుంటే కళ్లు మూసుకున్నారు. వాళ్ల పైన ఏమి చర్య తీసుకున్నారు? 1988 నుంచి 92 వరకూ క్లోరో హైడ్రేటు కలిపిన కేసులు వీళ్ల పరిధిలో పట్టుకున్నారు. పట్టుకున్నా దుకాణాలు నడుస్తున్నాయి. మీరేమీ అరికట్టలేదు. కేసులు పెట్టారు. కాన్సిల్ చేశారు. మళ్ళీ ఈ సంవత్సరం కొత్త సొసైటీని పునరుద్ధరణ చేసుకున్నారు. 5 సార్లు మందులు కలిపి ప్రాణాలు తీస్తే మళ్ళీ క్రొత్త సొసైటీలు పునరుద్ధరణ చేశారు. ఆ సూపరింటెండెంట్ ఎన్ని లంచాలు తీసుకున్నాడు? శంకరరావు అన్నతనిని ఏ.సి.బి పట్టుకున్నారు. అయినా పునరుద్ధరణ ఎట్లా జరిగింది? మంత్రిగారు స్పష్టంగా చెప్పవలసి ఉంటుంది. కొత్త అబ్కారీ యాక్టుకి పునరుద్ధరణ చేస్తామంటూ మంత్రిగారు చెబుతారు. కానీ 5 సార్లు పట్టుకున్నారు. 5 కేసులున్నాయి. రద్దు అయింది. మళ్ళీ దానిని పునరుద్ధరణ చేసుకునే కార్యక్రమం పెట్టుకున్నారు. 18–1–1994 నాడు పోతంసెట్టిపల్లిలో క్లోరో హైడ్రేట్ దొరికింది. దానిని పట్టుకున్నారు. ఆ డిపో యథావిధిగా నడుస్తుంది. అతనని అరెస్టు చేయలేదు. కేసులు పెట్టలేదు. ఒక లారీ సీజ్ చేశారు. విడుదల చేశారు. మంత్రిగారు దీనిపైన సమాధానం చెప్పవలసి ఉంటుంది. మేము ప్రజా ప్రతి నిధులం చెప్పిన తరువాత ఈ ప్రభుత్వ యంత్రాంగం మూవ్ కావడం లేదు. పట్టుకోవడం లేదు. ప్రాణాలు తీస్తున్నారు. లంచగొండి అధికారులపైన ఏమి చర్యతీసుకున్నారా చెప్పవలసి ఉంటుంది. 5 కె.జీలు పట్టుకున్నారు. ఏ చర్యా లేదు. ఒక విచిత్రమయిన విషయం గత సంవత్సరం ఈ మంత్రిగారు కాకుండా ఇంకో మంత్రిగారు ఉండేవారు, ఈ శాఖ సి.ఎం. గారి అధీనంలో ఉండేది. వర్నేపల్లి నా నియోజకవర్గం. అక్కడ వాసుదేవరావు, కాంగ్రెసు పార్టీ పేరుతో ఆ మహానీయుడు తిరుగుతున్నాడు. కాంగ్రెసు పార్టీలో అటువంటి వారిని ఉంచి మంది ప్రాణాలు తీస్తుంటే అటువంటి వారిని మీ పార్టీలో ఉంచుకుంటే మీకు ఏమి ఉపయోగకరం? కమీషనర్‌గారికి నేను లెటర్ వ్రాశాను. అడ్రసు కూడా చెబుతాను. వర్నేపల్లి, అతినూర మండలం, ఆయన 30 గ్రామాలకు కంట్రాక్టరు. సొసైటీలు కాకపోయిన తన ఇంటిలోనే డిపో పెట్టుకుని క్లోరో హైడ్రేటు కలుపుతున్నాడు. నేను కమీషనర్‌గారికి రిపోర్టు చేశాను. కమీషనర్‌గారు డిప్యూటీ కమీషనర్‌గారిని పంపించారు. వారు ఆయన ఇంటి ప్రహరీ గోడలు దూకి సిబ్బందిని లోనికి పంపి పట్టుకున్నారు. క్లోరో హైడ్రేటు దొరికింది. విషపూరితమయిన కల్లు దొరికింది. ఆయనను ఎవరూ అరెస్టు చేయలేదు. కేసు పెట్టలేదు. [illegible] రద్దు చేశారు. మళ్ళీ ఈ సంవత్సరం పునరుద్ధరణ అయింది. మళ్ళీ [illegible] పెట్టుకుని 30 గ్రామాలకు కల్తీ కల్లు విక్రయిస్తున్నారు. ఆయన [illegible]

తిరుగుతున్నారు. పార్టీ చందా ఇస్తున్నాడా? డబ్బులు ఇస్తున్నాడా? జర చెప్పండి. ఎందుకు ఇంత ఉదారత వహిస్తున్నారు? మీ కాంగ్రెసు పార్టీకి తీవ్ర నష్టం. మేము కాంగ్రెసు పార్టీని కాపాడడానికి చెప్పడం లేదు. మీ నైతిక విలువ పెరగాలని కాంగ్రెసు పరిస్థితి బాగు కావాలని నేను అనుకుంటున్నాను. కాబట్టి కంట్రాక్టర్లను దూరం ఉంచండి. కల్లు, సారా కంట్రాక్టర్లను దూరం ఉంచితే పార్టీ అభివృద్ధి అవుతుంది పార్టీ ప్రతిష్ఠ పెరుగుతుంది. గతంలో కాంగ్రెసు పరిస్థితి ఎట్లా ఉండేది? వాళ్ల నైతిక విలువలు, నిజాయితీ, చేసేది. ప్రజల సేవ చేసేది. ప్రజల సేవ చేసేది చూసేది. ఇప్పుడు కాంగ్రెసు ఆ పరిస్థితిలో లేదు. లాస్‌లో పడుతోంది. నైతిక విలువలు లేని వాళ్ళందరూ కాంగ్రెసు పార్టీలో చేరుతున్నారు. మీ అందరికీ అది ఏవిధంగా నచ్చుతుందో నాకు అర్థం కావడం లేదు.

నేను మంత్రిగారికి కోరేది ఏ పార్టీకి చెందిన వారయినా మీరు అదర్శంగా ఉండండి. మీ వాళ్ల పైన చర్య తీసుకుంటూ మీ నైతిక విలువలను కాపాడుకోండి. ఆ బాధ్యత మీ పైన ఉంది. నేను ఏ పార్టీ అని చెప్పడం లేదు. నేను టి.డి.పి. నాయకులతో మనవి చేస్తున్నాను. కాంగ్రెసు వారికి మనవిచేస్తున్నాను మా వాళ్లు కూడా ఎవరయినా ఉంటే వారికి కూడా మనవిచేస్తున్నాను. ప్రాణాలతో చెలగాటమడవద్దు. కంట్రాక్టర్లను పార్టీలోకి రానివ్వకుండా నిషేధించాలి. ఈ కంట్రాక్టరు పైన ఏమి చర్య తీసుకుంటారో ఖచ్చితంగా చెప్పవలసిన అవసరం ఉంది. అవన్నీ రద్దు చేసి అరెస్టు చేయవలసి ఉంటుంది. ఏ పార్టీకి చెందిన వాళ్లయినా వెనక్కు పోవలసిన అవసరం లేదని మనవి చేస్తూ ముగిస్తున్నాను.

డాక్టర్ టి. వెంకయ్య (తాడికొండ):– అధ్యక్షా, ఈ అడల్ట్రేషన్ ఆఫ్ టాడీ విషయం వచ్చినప్పుడు మంత్రిగారికి తెలుసు. అతి బలహీన వర్గాల వాళ్లు, డబ్బు లేని వ వాళ్లు టాడీ తాగుతారు. మద్య నిషేదం పెట్టిన తరువాత కల్లుకు బాగా గిరాకీ వచ్చింది ఉన్నవాళ్ళంతా కలిసి కలక్టు చేసి టాడీ టాపర్సుకు మేలు జరగకుండా ఫాల్స్ సొసైటీలు
12-20 పెట్టుకుని మిస్ యూజ్ ఆఫ్ టాడీ తీసుకు వచ్చి ఒక చోట చేర్చి సంటర్స్ చేసి అమ్ముకోవడం జరుగుతోంది. అందువల్ల దీనిలో అందరూ విషయాలు చెప్పారు. అడల్ట్రేషన్ విషయం వచ్చినప్పుడు క్లోరో హైడ్రేటు డైజీపామ్ కలుపుతున్నారు. మత్తు రావడానికి. ముందు వాటర్‌తో అడల్టు చేసి దానిని పలచన చేసి తరువాత క్లోరో హైడ్రేట్ కలపడం వల్ల బాడీకి ఇంజురీ అవుతుంది. క్లోరో హైడ్రేట్ స్లో పాయిజన్ అయ్యి బాడీని తినేసే పరిస్థితి. జీర్ణ కోశం కూడా దెబ్బలు పడుతుంది. కూలీ నాలీ చేసుకునే పేదవారికి కల్లు అల్మోస్టు ఫుడ్ ప్రొడక్టు. దానిని కూడా కల్తీ చేస్తుంటే ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలి. వాళ్లకు తెలుసు. హండ్రెడ్ పర్సెంట్ డైజీపామ్ కలుపుతున్నారు. అమ్ముతున్నారు. వీటి వల్ల జరిగే ఇంజురీ యాక్షన్ వల్ల బాడీకి చాలా ప్రమాదం జరుగుతుంది కాబట్టి ఇటువంటి సందర్భంలో ఎన్నో కేసులు బుక్ చేశారు. ఎంతో మందికి పనిష్మెంట్సు ఇప్పించి.

Under what section you are putting all there things. Are you going to change the Act. వీటిలో సెక్షన్స్ మార్చి క్యాపిటల్ పనిష్మెంట్ ఏమయినా తయారు చేయడానికి వీలవుతుందా? క్లోరో హైడ్రేట్, డైజీపామ్ వల్ల ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది. దీని వల, జరిగే హాని వల్ల మనుషులు చచ్చిపోయే పరిస్థితి ఉంది కాబట్టి ఇవన్నీ కలిపి ప్రజలకు ఇంజురీ కలిగిస్తున్నారో వాళ్ళకు క్యాపిటల్ పనిష్మెంట్ ఇవ్వడానికి సరయిన సెక్షన్ యాడ్ చేసి వాళ్ళకు పనిష్మెంట్ ఇస్తారా? ముందు చర్య తీసుకోండి. మంది చచ్చిపోయిన తరువాత వాళ్ళకు నష్ట పరిహారం ఇవ్వడం, గవర్నమెంటు బదనామ్ అయ్యే పరిస్థితి కాకుండా ముందుగానే యాక్షన్ తీసుకుని వాటిని ఆపడానికి ప్రయత్నం చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

అబ్కారి, మద్యపాన నిషేధ శాఖ మంత్రి (శ్రీ జి. వెంకటరెడ్డి):– అధ్యక్షా నారాయణరెడ్డిగారు, దామోదర్‌రాజు నరసింహ, విఠల్‌రెడ్డి, వెంకయ్యగారు మొట్టమొదటి వారిచ్చిన 304 ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. మెదక్ జిల్లాలోని కొల్చారం, శంకరంపేట మండలాల్లో బినామీ పేర్లతో నడుపుతున్న గీత పారిశ్రామిక సొసైటీలు కల్తీ కల్లును విక్రయించే అనుమతి గూర్చి, లారీల పైన, కంట్రాక్టర్లపైన, విషపూరితమైన కల్లు అమ్మే కంట్రాక్టర్లపైన, అబ్కారీ శాఖా అధికారులు కుమ్మక్కుతో అయిన విషయం ప్రస్తావించారు. సభ్యులు చెప్పిన అభిప్రాయానికి తగిన సమాధానం తరువాత చెబుతాను. మొట్టమొదట ప్రభుత్వం తరఫున నేను ఇచ్చే స్టేట్‌మెంట్ మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

పెద్దశంకరంపేట గీత పని వారల సహకార సంఘాన్ని అబ్కారి కలెక్టరు మంజూరు చేశారు. అది 19-11-1990 నుంచి 13 మంది సభ్యులతో పని చేస్తున్నది.' సభ్యుల గురించి ఇంద్రారెడ్డిగారు మనవి చేశారు. అది బోగస్ సంఘం అని శాసనసభ్యుడు వి. నారాయణరెడ్డిగారు చేసిన ఫిర్యాదుపై సంగారెడ్డిలోని అబ్కారీ శాఖ సబ్ డివిజను అధికారి చేత విచారణ జరిపించడమయినది. అంటే The Government has acted in a prompt manner on the complaint received by the Hon'ble Member. That I would like to impress upon the situation. గీత పరీక్షను నిర్వహించిన తరువాత ఆ సంఘంలో బోగస్ సభ్యులు ఉన్నట్లు వెల్లడి అయింది. ఇంద్రారెడ్డిగారు మనవి చేసినట్లు 13 మంది సభ్యులున్నారు. టెస్ట్ జరిగింది. ఏ.ఇ.ఎస్.ఓ.ఇ టెస్ట్ కండక్ట్ చేయడం జరిగింది. ఆ టెస్టులో ఏమి నిర్ణయం అయింది అందువల్ల 1993–1994 అబ్కారీ సంవత్సరానికి ఆ సంఘానికి లైసెన్సును నవీకరించడం జరగలేదు. రెన్యూ చేయులేదు. బోగస్ సభ్యత్వం అని ఎప్పుడుయితే నిర్ణయం చేసుకున్నారో అప్పుడు రెన్యూ చేయ్యలేదన్న విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఆ సంఘం అధ్యక్షుడు లైసెన్సు నవీకరణకు రిట్ పిటిషన్ నెం. 16953/93 దాఖలు చేశారు. ఈ విషయం హైకోర్టులో పెండింగులోఉంది. పెద్దశంకరంపేట గీత పనివారల సహకార సంఘం 1-10-1993 నుండి పని చేయడం లేదు. ఒక విషయం మనవిచేస్తాను, హైకోర్టులో రిట్

వేశారు. రాజకీయ దురుద్దేశ్యంతో చర్య తీసుకోలేదని చెబుతున్నారు. అలా కాదు. హైకోర్టు డైరెక్షన్ ఇచ్చింది. మాకు రెన్యూ చేయమని లైసెన్సు కోరడం జరిగింది. హైకోర్టు డైరెక్షన్‌ను డిపార్టుమెంటువారు పరిశీలించి ఈ అభ్యర్థనను తోసి పుచ్చడం జరిగింది. దాని మీద కౌంటర్ కూడా ఫైల్ చేయడం జరిగింది. బోగస్ సభ్యులని నిర్ణయం చేసిన తరువాత దానిన రెన్యూ చేయడం న్యాయం కాదన్న అభిప్రాయంతో 1993–94కి రెన్యూ చేయడం జరగలేదు. రాజకీయ దురద్దేశ్యం లేదు. రాజకీయ ఆలోచనా విధానంగా ప్రభుత్వం కానీ, నేను కాని ముఖ్యమంత్రిగారు కానీ రాజకీయాలను దృష్టిలో పెట్టుకుని ఈ కల్లుకు సంబంధించిన నిర్ణయం చేయడం జరగదని స్పష్టంగా మనవిచేస్తున్నాను.

పెద్దశంకరంపేట గీత పని వారల సహకార సంఘం అక్రమంగా పని చేస్తున్నట్లు మరల ఫిర్యాదు అందింది. ఈ విషయంలో మరల విచారణ జరిపించగా పెద్దశంకరంపేట వద్ద దుకాణం ఏదీ పని చేయడం లేదని వెల్లడయింది. దీనిలో ఒక చిన్న విషయం ఉంది. పెద్దశంకరంపేట ఏదయితే ఉన్నదో ఏదయితే లైసెన్సు రెన్యూ చేయలేదో వాళ్ళు దుకాణాలు పెట్టి కల్లు అమ్ముతున్నారన్న విషయం సత్యదూరం. మేము ఎంక్వయిరీ చేశాము. దాని విషయంలో అనుమానం లేదు.

తిరుమలాపూర్ గీత పనివారల సహకార సంఘం పెద్దశంకరంపేట ప్రక్కనే వుంది. ఈ రెండింటివి మధ్య రోడ్డు మాత్రమే అడ్డుగా ఉంది. తిరుమలాపూర్ గీత పని వారల సహకార సంఘం నుండి అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఫిర్యాదు అందిన మీదట ఆ సహకర సంఘం పై నిజామాబాదులోని అబ్కారీ శాఖ సహాయ కమీషనర్ ( అమలు) హైదరాబాదుకు చెందిన ప్రత్యేకస్క్వాడు పార్టీ, మెదక్ జిల్లా అబ్కారీ సూపరింటెండెంట్ వివిధ సందర్భాలలో దాడులు నిర్వహించారు. ఈ క్రింది కేసులను బుక్ చేసి కల్లు శాంపిళ్ళను తీసుకున్నారు

( శ్రీ కె. జానారెడ్డిగారు శ్రీ కె.ఇ. కృష్ణమూర్తిగారి సీటు వద్ద నిలబడి మాట్లాడుతున్నారు)

శ్రీ ఏ. మాధవరెడ్డి:– హౌసు ఆర్డర్‌లో లేదు సర్. జానారెడ్డిగారూ కృష్ణమూర్తిగారి దగ్గర నిలబడి మాట్లాడుతున్నారు. హౌసు డిస్టర్బ్ అవుతోంది.

శ్రీ జి. వెంకటరెడ్డి:– యూ ఆర్ మచ్ మోర్ ఇంటరెస్టెడ్ ఇన్ దట్, నాట్ ఇన్ దిస్. మాధవరెడ్డిగారు అందుకని దాని విషయం మాట్లాడుతున్నారు. పబ్లిక్కు గురించి ఆలోచించండి.

11.30 ని. వాళ్ళేదో ప్యార్లీ పర్సనల్ మాట్లాడుకుంటున్నారు. మీకు ఎందుకు? కల్లు అధిక నీళ్ళు కలిగి ఉన్న విషయంలో మూడు కేసులు పెట్టడం జరిగింది. అట్లాగే కల్లు అక్రమ రవాణా

చేసినందుకు ఒక కేసు. ఏది అయితే, గౌ. సభ్యులు పి. నారాయణరెడ్డిగారు ఫిర్యాదు చేశారో, దానిని కూడ ఎంక్వయిరీ జరిపించాం. దీని విషయంలో కూడా ప్రభుత్వం ఒక నిర్ధారణకు వచ్చి, బుజువు చేయడం జరిగింది అనే మాట చెప్పుతున్నాను. అలాగే తిరుమలాపూర్ సొసైటీలో అకౌంట్లు సరిగా నిర్వహించకపోవడం పట్ల కూడ కేసు పెట్టడం జరిగింది అందువల్ల Cumulative effect of all these cases that have been detectedఈ విధంగా అన్నిటిని దృష్టిలో పెట్టుకొని తిరుమలాపూర్ సొసైటీకి సంబంధించి నంతవరకు నేను 1-3-1994వ తేదీన ఈ సొసైటీలకు లైసెన్సులు ఎందుకు రద్దు చేయకూడదో తెలుపవలసిందిగా ఒక షోకాజ్ నోటీస్ ఇవ్వడం జరిగిందని తమరి దృష్టికి తీసుకొనివస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– తిరుమలాపూర్‌లో ఏమి జరగలేదు.

Sri G. Venkata Reddy:- Show cause notice is given. It is a fundamental right of every citizen. They :must give reply. After taking into consideratin all these aspects Government will take a decision. That is the fundamentall right of an individual. Tomorrow you can say that no show cause notice is given and that we have acted arbitrarily. We have conducted all tests. అక్కడికక్కడ నిర్వహించిన పరీక్షలో క్లోరల్ హైడ్రేటుతో కల్తీ చేసినట్లు వెల్లడి కాలేదు. మేము అన్ని రకాల స్క్వాడ్స్‌తో, ఫ్లయింగ్ స్క్వాడ్స్‌తో, స్ట్రైకింగ్ ఫోర్సుతో, రెగ్యులర్ డిపార్టుమెంట్ వారితో అయితేనేమి, హైదరాబాద్ నుండి వెళ్లిన స్క్వాడ్స్ అందరూ శాంపిల్స్ తీసుకోవడం జరిగింది. కాని కల్తీ లేదని నిర్ధారణకు వాళ్లు వచ్చారు. తదుపరి రసాయన విశ్లేషణ కొరకు, నిజామాబాదులోని కెమికల్ ఎగ్జామినరుకు శాంపిళ్లను పంపటం జరిగింది. తిరుమలాపూర్ గీత పనివారల సహకర సంఘంపై బుక్ చేసిన కేసుల గురించి మెదక్‌లోని అబ్కారి సూపరింటెండెంటు చర్య తీసుకొంటున్నారు. ఈ సందర్భంగా నేను మనవి చేసేదేమిటంటే, తిరుమలాపూర్ సొసైటీ మీద 8 సార్లు రెయిడ్ చేసి, 7 కేసులను బుక్ చేయడం జరిగింది. శాంపిల్స్ తీసుకోవడం జరిగింది, శాంపిల్స్‌ను కెమికల్ ఎగ్జామ్‌కు పంపడం జరిగింది. The Government acted in a very very prompt manner in so far as the complaints are concerned. ఇందులో మేము ఏదో యాక్షన్ తీసుకోలేదనే ప్రతిపక్షాల మాట వాస్తవం కాదు. మా సభ్యులకు కూడ మనవి చేస్తున్నాను. విఠల్‌రెడ్డి పిటిషన్ ఇచ్చినా, నారాయణరెడ్డి పిటిషన్ ఇచ్చినా, ప్రజా ప్రతినిధులు ఎవరు ఇచ్చినా, వెంటనే వాటి మీద విచారణ జరిపించి తగు చర్యలు తీసుకొంటాము. వాటిని పప్రెస్ చేయాలని కాని, తప్పు దోవ పట్టించాలని, ఏదో రాజకీయ

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము:- మెదక్ జిల్లాలోని కోల్చారం, శంకరంపేట, మండలాలు బినామీ కల్లు గీత కార్మిక సంఘాలు కల్తీ కల్లును విక్రయించుటను గూర్చి.

ప్రమేయం ఉంది అని కానీ, రాజకీయ వ్యక్తుల ప్రమేయం ఉందని కానీ ఈ ప్రభుత్వం యొక్క విధానం కాదు. మేము ఎప్పుడు వాటిని సపోర్టు చేసే పద్ధతి లేదు.

ఇక రెండవది, కుల్చార్ మండలం గురించి విఠల్‌రెడ్డిగారు పిటిషన్ ఇచ్చారు. "గీచే వారికి చెట్టు" పథకం క్రింద కుల్చారం గీతపనివారల సహకార సంఘం 1988 సంవత్సరం నుండి 25-5-1992 వరకు పని చేసింది. గీచే వారికి చెట్టు పథకం సభ్యులందరూ డైజోఫాంతో కల్లును కల్తీ చేసినట్లు కనుకొన్నందున వారిపై రెండు కేసులను బుక్ చేయడమయింది. అంతే ఎందుకు మనవి చేస్తున్నాను అంటే All stages wherever we received complaints we are taking appropriate action. అని చెప్పడానికే నేను మనవిచేస్తున్నాను అధ్యక్షా. మెదక్‌లోని అబ్కారి సూపరింటెండెంటు అన్ని లైసెన్సులను రద్దు చేశారు.

అట్లాగే, 1993-94 సంవత్సరం కొత్త అబ్కారి విధానం ప్రకారం, మెదక్ జిల్లా అబ్కారి కలెక్టరు కుల్చారమ్‌లో కొత్త గీతపనివారల సహకార సంఘాన్ని మంజూరు చేశారు. ఇక్కడ కొంచెం విఠల్‌రెడ్డిగారు చెప్పింది క్లారిఫై చేయాలి. కొత్త అబ్కారి విధానం ప్రకారం ఇది వరలో కల్తీ కల్లు అమ్మినప్పటికీ, డబ్బుల ప్రాబ్లమ్ ఉండి సొసైటీలను రద్దు చేసినప్పటికీ కూడ ఏదో కొద్ది మంది చేసిన తప్పుకు ఆ ప్రాంతంలోని కల్లు గీత కార్మికులకు నష్టం కల్గించకూడదనే ఉద్దేశ్యంతో కొత్త సొసైటీలను ఏర్పాటు చేసుకోవచ్చుననే నిబంధన పెట్టాం. ఈ సందర్భంగా మేము అబ్కారీ సూపరింటెండెంటులకు కూడ ఆదేశాలివ్వడం జరిగింది. ఎవరు అయితే పాత సొసైటీలో సభ్యులుగా ఉండి కల్తీ కల్లు తయారు చేయడానికి ప్రయత్నించిన సభ్యులుకాని, సొసైటీ అధ్యక్షులు కానీ, దానికి సంబంధించిన వ్యాపారస్తులు కానీ ఈ కొత్త సొసైటీల్లో సభ్యులుగా ఉండటానికి వీల్లేదని, దీని మీద సక్రమమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలివ్వడం జరిగింది. అందువల్ల విఠల్‌రెడ్డిగారు చెప్పిన అనుమానం ఏది అయితే ఉందో దానిని మేము కొత్త విధానం ప్రకారం కొత్త సొసైటీ ల పేరుతో పాత సొసైటీ సభ్యులను లేదా కల్తీ కల్లు తయారు చేసిన వారిని తీసుకొని వచ్చి మళ్ళీ కొత్త సొసైటీల్లో పెట్టాలనే ఆలోచన కాని విధానం కాని ప్రభుత్వానికిది కాదని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

ఇతర సామగ్రితోబాటు కల్లును అక్రమంగా రవాణా చేస్తున్న నాలుగు లారీలను, ఒక ట్రాక్టరును శాఖ స్వాధీనం చేసుకొంది.

కుల్చారం మండలంలోని పోతంసెట్టిపల్లి క్రాస్ రోడ్స్ వద్ద This allegation that is being made by Sri Vittal Reddy, M.L.A. అక్రమ కల్లు డిపోను ఏర్పాటు చేసి, వారు తయారు చేసిన సింథటిక్ కల్లును విక్రయిస్తున్నారన్నారని ఆరోపిస్తూ శాసనసభ్యుడు శ్రీ ఎ. విఠల్‌రెడ్డిగారి నుండి ఫిర్యాదు అందిన

మీదట స్పెషల్ స్క్వాడ్ అబ్కారీ ఇన్‌స్పెక్టరు చేత ఈ విషయాన్ని గురించి విచారణ జరిపించడమయింది· స్పెషల్ స్క్వాడ్ అబ్కారీ ఇన్‌స్పెక్టరు కల్లు డిపో మీద దాడి చేసి, 2,400 లీటర్ల కల్లును స్వాధీనం చేసుకొని, ధ్వంసం చేశారు· వారు కెమికల్ వంటి 9 కిలోగ్రాముల క్రీమ్ వేస్ట్‌ను కూడ 8·5 కి·గ్రా·ల వైట్ క్రిస్టలైన్ కెమికల్స్‌ను స్వాధీనం చేసుకొన్నారు· ఏది అయిలే ఇప్పుడు శాసనసభ్యులు చెప్పారో అది వాస్తవం· దాని మీద మేము వెంటనే చర్య తీసుకొని, పోతంశెట్టిపల్లిలోని కల్లును దుకాణాలను 18–1–1994వ తేదీన గీత పనివారల సహకార సంఘాలకు కేటాయించడం జరిగింది· నెం·ఎ·పి· 23–టి, 973 లారీ ద్వారా జరిగిన అక్రమ రవాణా కేసును ఆంధ్రప్రదేశ్ అబ్కారీ చట్టంలోని 37 (ఎ) విభాగం క్రింద బుక్ చేయడం జరిగింది· అదే విధంగా 1–3–1994వ తేదీన ఈ పోతంశెట్టిపల్లిలోని టి·సి·ఎస్· అక్రమంగా కల్లు దుకానాలు పెట్టి అక్రమ రవాణా చేస్తున్నందుకు, దొంగ డిపోలు పెట్టి అక్రమంగా రవాణా చేస్తున్నారనే అభిప్రాయంతో వానికి కూడా షో–కాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది అనే మాట తమరికి మనవి చేస్తున్నాను మెదక్ జిల్లాలో 1993–94 సంవత్సరానికి 471 టి·ఎఫ్·టి· దుకాణాలు, 458 టి·సి·ఎస్· దుకాణాలు పనిచేస్తున్నాయి· జిల్లాలోని 814 తోపుల నుండి 4,66,621 ఈత చెట్లను, 25,945 కల్లు చెట్లను కేటాయించడం జరిగింది· ఏదైనా కల్తీ మున్నగు వాటిని అరికట్టడానికి దుకాణాలను అధికారులు తరుచుగా తనిఖీ చేస్తున్నారు· ప్రత్యేక ఉద్యమాన్ని ప్రారంభించడం ద్వారా కల్తీ కేసులను బుక్ చేయవలసిందిగా అమలు సిబ్బందితోపాటు రెగ్యులర్ అబ్కారీ సిబ్బందిని కూడ ప్రత్యేకంగా ఆదేశించడం జరిగింది·

1993 అక్టోబరు నుండి 1994 ఫిబ్రవరి వరకు 312 శాంపిళ్లను సేకరించడమయింది· వాటిలో 11 శాంపిళ్ళు కల్తీ జరిగినట్లు కనుగొనడమయింది· ఆ విధంగా మెదక్ జిల్లాలో 11 దుకాణాలు లైసెన్సులను సస్పెండ్ చేయడం జరిగింది· షోకాజ్ నోటీసులపై చర్యను ఖరారు చేసిన తరువాత, రెండు దుకాణాల లైసెన్సులను రద్దు చేయడం కూడ జరిగింది·

గత అయిదు నెలల్లో కల్తీ మూలంగా సస్పెండ్ అయిన కల్లు లైసెన్సుల వివరాలు

1· కర్నూలు —49
2· మహబూబ్‌నగర్ —48
3· రంగారెడ్డి —31
4· హైదరాబాద్ — 1
5· — 6
5· నిజామాబాద్ — 6
6· మెదక్ —11

| | | |
|---|---|---|
| 7. | ఆదిలాబాద్ | —5 |
| 8. | కరీంనగర్ | —1 |
| 9. | నెల్లూరు | —1 |
| | మొత్తం: | 153 |

ఈ విధంగా అయిదు నెలల్లో కల్తీ కల్లు నేరంపై 153 దుకాణాల లైసెన్సులను సస్పెండ్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా నేను ఒక విషయం చెప్పదలచుకొన్నాను. ప్రభుత్వం యొక్క పాలసీ మీ అందరికీ తెలుసు. రాష్ట్రంలో గీత పారిశ్రామికులు లక్షల సంఖ్యలో ఉన్నారు. ఈ రాష్ట్రంలో సంపూర్ణ మధ్యపాన నిషేధం దశల వారీగా అమలు జరపాలనే సంకల్పంతో, రోశయ్యగారు, నర్సింహారెడ్డిగారు, కుడుపూడి ప్రభాకరరావులతో ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ సభ్యులందరూ 15–4–1993 నుండి నెల్లూరులోను, 1–10–1993 నుండి రాష్ట్ర మొత్తం మీద సారాను నిషేధించాలని, అట్లాగే పట్టణాల పరిధిల నుండి కల్లు దుకాణాలను రద్దు చేయాలని సిఫారసు చేయడం జరిగింది. కల్లు గీత వృత్తి ఈనాడు వచ్చింది కాదు. ఎన్నో సంవత్సరాల నుండి ఉన్నటువంటి వృత్తి. కల్లు దుకాణాలను రద్దు చేస్తే, లక్షలాది గీత కార్మికులకు నష్టం కల్గుతుందనే అభిప్రాయంతోనూ, మరియు వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, కల్లు సంఘాల అభ్యర్థనలను, అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థనలను దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారు, వారి సంక్షేమమే ముఖ్య ఉద్దేశ్యమని భావించి, ఈ రాష్ట్రంలో, చరిత్రాత్మకమైన నిర్ణయాలు
1–40 తీసుకోవడం జరిగింది. ఈ రాష్ట్రంలో చరిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. అంతకు ముందు రాష్ట్రంలో, దళారీ విధానం మధ్యతరగతి విధానం వుండేది. దానిని రద్దు పరచి గీత కార్మికులను సహకారసంఘాలకు అప్పగించి వారి బాగోగులు దృష్టిలో వుంచుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ కల్తీ కల్లు తయారు చేసేవాళ్ళు, సప్లై చేసేవాళ్ళ మీద కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందేనని మనవి చేస్తున్నాను. సెక్షను 37 క్రింద కల్తీ కల్లు ఎవరైతే తయారు చేస్తారో, అమ్ముతారో, వారికి రెండు సంవత్సరాలు కారాగార శిక్ష వేయాలని నిర్ణయించడం జరిగింది. సభ్యులకు తెలుసు. ఎందుకు అరెస్టు చేయలేదని విఠల్‌రెడ్డిగారు అడిగారు. ఎక్సైజు చట్టంలో అంతకు ముందు అన్నీ బెయిలబుల్ చట్టాలుండేవి. కేసు పెట్టి అరెస్టు చేసినప్పటికీ, వాహనాలు సీజ్ చేసినప్పటికీ బెయిలు పొందే అవకాశం వుండేది. బెయిలబుల్ సెక్షన్సును నాన్‌బెయిల్‌బుల్‌గా మార్చాలని నిర్ణయించడం జరిగింది. ఆ బిల్లు అసెంబ్లీలో పెట్టడం జరిగింది. సభ్యులందరూ అప్రిషియేట్ చేయాలని కోరుతున్నాను. కల్తీ కల్లును

ప్రోత్సహించడం ప్రభుత్వ విధానం కాదు. కల్తీ కల్లు తయారు చేసే వారు సొసైటీలు అయినా, మంత్రులైనా, శాసనసభ్యులైనా ఎంత గొప్పవార్లైనా, ఎటువంటి వత్తిడులకు లొంగకుండా వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాం. The policy of the Government is that we will go with an iron hand to suppress the adulteration -- not only adulteration but also illicit distillation and smuggling. The Government is taking large number of steps. We have already booked 35 cases under P.D. Act to implement bank on arrack and to implement new excise policy in the State. అట్లాగే కల్తీ కల్లు, కల్తీ దుకాణాలు. The Government is not sparing anybody. We are not yielding to the pressure of anybody. నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ 4 పిటీషన్స్ యిచ్చారు. (1) పెద్దశంకరంపేట మండలానికి సంబంధించి బోగస్ సభ్యత్వం గురించి. నేను ముందే చెప్పాను ఎంక్వయిరీ చేశాం, సొసైటీని రద్దు చేయడం జరిగిందని. (2) కొల్లాపూర్ సొసైటీ బోగస్ సభ్యత్వం గురించి. దాని లైసెన్సు రెన్యూ చేయలేదు. మునాపేట సొసైటీ గురించి మాట్లాడుతూ లైసెన్సు మంజూరు చేయడం లేదన్నారు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- డిమాండు మీద చెప్పమనండి. దేశ పరిస్థితి తర్వాత చూద్దాం. Confine to Medak district 304. Minister should be in a position to answer only to Medak.

శ్రీ జి. వెంకటరెడ్డి:- 304 నలుగురికి యిచ్చారు Let me complete. I am coming to the point. I am dealing only with Medak. No objection.. I am prepared to give reply to all the persons. Do'nt worry about that... నారాయణరెడ్డిగారు పిటీషన్స్ యిచ్చారు. డిటెయిల్డ్‌గా డీల్ చేస్తున్నాం. బాధపడవద్దు.

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ పి. ఇంద్రారెడ్డి, శ్రీ టి. సీతారాం, శ్రీ డి. శివరామరాజు లేచి మట్లాడటానికి ప్రయత్నించారు.)

I am not going back. I am not hiding facts... పెద్దశంకరంపేట మండలంలో వాళ్ళకు సంబంధం వుందేమో. యాజిటేట్ చేస్తున్నారు. తర్వాత, టేంక్లి మండలం గురించి చెప్పారు. ఫిర్యాదు యివ్వండి, ఎంక్వయిరీ జరిపిస్తాం. ఏ పార్టీ వార్లైనా చర్య తీసుకుంటాం. విఠల్‌రెడ్డి గారంటున్నారు, వడ్డేపల్లి అని, హనుమంతరావని. ఎవర్నైనా స్పేర్ చేసే పని లేదు. ఎవరకీ సపోర్టు చేసే పని లేదు. ట్యాగ్

ఆన్ చేసే ఆలోచన వుంది. ఎక్కడ్నైతే కల్లు దుకాణాలు లేవో ఎక్కడ రద్దు అయ్యాయో అక్కడ ప్రజానీకానికి దొంగతనంగా రవాణా కాకుండా తప్పకుండా చర్య తీసుకుంటాం. తిరుమాలాపూర్ సొసైటీ మీద ఎన్‌ఫోర్సుమెంటు వారు కూడ ఒక గ్రీవాన్సు ఎక్స్‌ప్రెస్ చేశారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచి మరల మాట్లాడటానికి ప్రయత్నించారు.)

No. No. Let me complete.. Not clarifications, I am giving entire subject. Let us not waste our time on clarification points. I am giving all the details to various questions raised by Hon'ble Members. మీరు కూర్చోమంటే కూర్చునే వాడిని కాను. అలా లొంగేవాడిని కాను. I am not going to yield. What I would like to tell I will tell. You cannot dictate terms to me. కల్తీ కల్లు మీద ఎక్కువ మందికి శ్రద్ధ లేదని తెలుస్తోంది. తిరుమలాపూర్ సొసైటీ మీద యాక్షను తీసుకోవడం జరిగిందని మనవిచేస్తున్నాను..

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నారు. సంతోషం. We are happy. ఏ మేరకు సభ్యులు అడిగారో అది చెప్పాలి గాని, అయినా సభ్యులు అసలు వున్నారా? అయినా అన్ని గంటలా? ఇన్‌టాక్సికేటెడ్ అంటే తెలియదు. For the first time we are being intoxicated by the answer of the Hon'ble Minister.

Sri G. Venkatareddy:- I have got sufficient experience in this House. I acted as a Panel Chairman. I know how to conduct the business. I know to give answers. Do'nt under estimate me... I am sorry for that.. Probably you are a new member and a young man. I was there with stalwarts. There were stalwarts when I was there in Assembly in 1967. Do'nt forget that.

Sri Ch. Vidyasagar Rao:- I am younger to the Hon'ble Minister. I admit that. మీరు నాకన్నా సీనియర్. కాబట్టి ఎన్ని గంటలైనా వినమంటారా?

Sri G. Venkata Reddy:- Let me complete it. There is one allegation made by Hon'ble member against the Assistant Commissioner of Excise, Nizamabad. It is brought to my notice just now. Anyhow, I will order for enquiry, as to what mistake he has committed. I will call for the report. I will order for enquiry against the Asst. Commissioner whether there is any collusion so far as the contractors are concerned. నారాయణరెడ్డిగారు అడిగారు· సొస్కైటీల మీద ఎంక్వయిరీ జరిపించాలని· సీనియర్ ఐ·ఏ·ఎస్· అధికారుల చేత విచారణ జరిపించాలని· We have already taken sufficient action on the petition given by Sri Narayana Reddy. We have acted promptly. అన్నిటికీ తగిన విధంగా చర్య 11·50 తేసుకుంటాము· ఈ విషయం వచ్చినప్పుడు తప్పకుండా చేస్తానని మనవి చేస్తున్నాను· ఉ· ఇంద్రారెడ్డిగారు మాట్లాడారు· విఠల్‌రెడ్డిగారు మాట్లాడారు· I have already given answers so far so they are concerned. తిరుమలాపూర్ గురించి· లక్షలాది కార్మికులు, అలాగే శంకర్‌పేట్‌లో కూడా ఉందని చెప్పారు· వారు నష్టపోయేది కాదు· అలాగే టెంకిడి, రామాయంపేట మండలాలలో అని కూడా అంటున్నారు· అలాగే జోగిపేట సొస్కైటీ అంటున్నారు· I am prepared to order for Enquiry. Just listen to me Mr. Indra Reddy, you give me allegation petitions on these Societies, we are prepared to enquire in to this matter. If any goes wrong, we are prepared to action. అనేమాట మీదృష్టికి తెస్తున్నాను· విఠల్‌రెడ్డిగారు ఒక మంచి మాట చెప్పారు· సమాజంలో వున్నావారు కల్లును నిషేధించాలి అని· కాంగ్రెస్ పార్టీవారు గానీ, తెలుగుదేశం పార్టీవారు గానీ దీనిని నిషేధించడానికి సంపూర్ణంగా కోపరేట్ చేయాలి·I whole heartedly welcome that suggestion. అని మనవి చేస్తున్నాను· న్యూ ఎక్సయిజ్ పాలసీ విషయం· ఎవరియుతే గొంతు చించుకొని సంపూర్ణ మద్యపాన నిషేధం ప్రవేశపెట్టాలని అన్నారో వారికి విజ్ఞప్తి చేస్తున్నాను· ఏవిధంగా మేము రాష్ట్రంలో అంచెలవారీగా సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుజరిగేలా చూడాలి అని ఆలోచించాలి· కానీ తరువాత ఎవరు ఏవిధంగా దీనివిషయంలో శ్రద్ధ చూపించుతున్నారనేది ప్రజలు గమనించుతూనే వున్నారు· ఉరికే మాట్లాడడం కాదు· సంపూర్ణ నిషేధం ప్రభుత్వంతో, అధికారులతో, ప్రజలతో సహకరించండి· We shall see that ultimate goal of the Government in introduction of total prohibition in the State. అని మనవి చేస్తూ, సెలవు తీసుకొంటున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రెండవ 304 పోస్ట్‌పోన్ చేయబడింది. ఇప్పుడు 74 క్రింద ఇచ్చిన నోటీసుకు మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రిగారు స్టేట్‌మెంట్.

**ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల విషయము: ఖమ్మం జిల్లా, కొక్కిరేని గ్రామంలోని సేద్యపునీటి చెరువుకట్టలో భాగమైన గ్రానైట్ రాయి పేల్చి వేత గురించి.**

చిన్న తరహా సాగు నీటి శాఖమంత్రి (శ్రీ పి. శంకరరావు):- నల్లతోపుల చెరువు - కొక్కిరేని అనే చిన్నతరహా సాగునీటి వనరు క్రింద 318.14 ఎకరాల ఆయకట్టు వుంది. ఈ వనరును సాగునీటి శాఖ నిర్వహిస్తున్నది.

(అంతరాయం)

సర్వే నెంబరు 510లోని ట్యాంక్ బెడ్ తీరభాగంలో, ఇప్పుడున్న చెరువు గట్టు సిహెచ్. 20, సిహెచ్. 22.00 మధ్యన నల్ల గ్రానైట్ రాయి వుంది. కొక్కిరేని గ్రామంలోని సర్వే నెంబరు 624లో గట్టుపై ముందుభాగం నుండి వెనుక భాగం వరకు సిహెచ్. 20, సిహెచ్. 22.00 మధ్యన చిన్న గట్టు వ్యాపించి ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి.. ముందు మీరు కూర్చోండి... కూర్చోండి....

(అంతరాయం)

శ్రీ పి. శంకరరావు:- నల్లగ్రానైట్ రాయి త్రవ్వకం కోసం సర్వే నెంబరు 510, 624లో గల భూమిని లీజుకు ఇవ్వడానికి ఖమ్మం జిల్లా కలెక్టరు ఖమ్మంలోని సాగునీటి బ్రాంచి.....

డెప్యూటీ స్పీకర్:- ముందు మీరు కూర్చోండి.

శ్రీ పి. శంకరరావు:- డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నుండి వివరాలను కోరారు. ఈ క్రింది షరతులను నిబంధిస్తూ, నల్ల గ్రానైట్ రాయి త్రవ్వకం కోసం అనుమతిని ఇవ్వవచ్చునని ఖమ్మంలోని సాగునీటి బ్రాంచి డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఖమ్మం జిల్లా కలెక్టరుకు తెలియజేశారు.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– కృష్ణమూర్తిగారూ, కుర్చోండి. స్టేట్‌మెంట్ అయిపోయాక ఇస్తాను. కూర్చోండి.

శ్రీ పి. శంకరరావు:– 1. సుమారు 200 మీటర్ల వ్యాసార్ధంలో గృహాలు వున్నందునను, సమీపంలో చెరువు తూము వున్నందునను కూడా చెరువు గర్భంలో వున్న క్వారీ భాగాన్ని, ఏరకమైన ప్రేలుడుకు గురి చేయకుండా వినియోగించవచ్చును. వెడ్జింగు; బొరింగు ద్వారా రాయినే తొలగించాలి. చెరువు గర్భంలో లోతయిన గోతులను త్రవ్వగూడదు.

2. గట్టుపై వ్యాపించి వున్న క్వారి భాగానికి సంబంధించి, రాయిని ప్రేలుడు లేకుండా చెరువు గట్టు స్థాయి వరకు మాత్రమే తొలగించనగును.

3. ఎట్టి పరిస్థితులలోను ప్రేలుడును అనుమతించడం జరుగదు.

కొక్కిరేని గ్రామంలోని సర్వే నెంబరు 510 (సెక్కమ్) సర్వే.

(అంతరాయం)

నెంబరు 624లో వున్న నల్లగ్రానైట్ రాయి క్వారిన్ వరంగల్లులోని ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ లిమిటెడు పేరిట లీజుకు ఇవ్వడానికై ఖమ్మం జిల్లా కలెక్టరు గనులు, భూగర్భ శాస్త్రి అసిస్టెంటు డైరెక్టరుకు అనుమతిని ఇచ్చారు. ఇందుకు బదులుగా, 1991లో నల్లగ్రానైట్‌ను త్రవ్వి, విక్రయించడం కోసం కాంట్రాక్టు ప్రాతిపదికన, ఆంధ్రప్రదేశ్ గనులు అభివృద్ధి సంస్థ వారు మద్రాసులోని మెసర్సురాకి ఎక్స్‌పోర్టు సంస్థకు సబ్–లీజుకు ఇచ్చారు. 11–1–1991 తేదీన ఒప్పందాన్ని వ్రాసుకోవడం మయింది. ఈ క్రింది షరతులను నిబంధించడమైంది:–

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఒక్కసారి... మంత్రిగారూ... మంత్రిగారూ...

శ్రీ పి. శంకరరావు:– 1. సుమారు 200 మీటర్ల వ్యాసార్ధంలో భూములు వున్నందునను, సమీపంలో చెరువు తూము వున్నందునను కూడ చెరువు గర్భంలో వున్న క్వారీ భాగాన్ని, ఏరకమైన ప్రేలుడుకు గురి చేయకుండా వినియోగించ వచ్చును. వెడ్జింగు, బొరింగు ద్వారా రాయిని తొలగించాలి. చెరువు గర్భంలో లోతయిన గోతులను త్రవ్వగూడదు.

వివరణ నిమిత్తం కోరిన అంశం:– కర్నూలు జిల్లా ధోన్ నియోజకవర్గంలో శాసన సభ్యుని మినహా యించి జరిపే కార్యక్రమాలపై అందజేసిన సభా హక్కుల నోటీసు గురించి.

2. గట్టుపై వ్యాపించియున్న క్వారి భాగానికి సంబంధించి, రాయిని పేలుడు లేకుండా చెరువు గట్టు స్థాయి వరకు మాత్రమే తొలగించవలెను.

3. ఎట్టి పరిస్థితులలోను పేలుడును అనుమతించడం జరుగదు.

గౌరవనీయులైన విద్యుత్ శాఖ కేంద్ర మంత్రిగారికి, గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రిగారికి 30–12–1993 తేదిన రైతులు చేసుకున్న విజ్ఞాపన ఆధారంగా, ఖమ్మంలోని సాగునీరు, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి, సాగునీటి బ్రాంచి డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు 5–1–1994 తేదిన స్థలాన్ని తనిఖీచేసి, పైన పేర్కొన్న క్వారి పనిలో ఎటువంటి పేలుడు కార్యకలాపం లేదని కనుగొన్నారు.

సంబంధిత అసిస్టెంటు ఇంజనీరు, డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పైన పేర్కొన్న చెరువును తరచుగా పర్యవేక్షిస్తూ, షుర్కు క్వారీ పనిలో ఎటువంటి పేలుడు పదార్థాన్ని వినియోగించడం లేదని వారు నివేదించారు. సాగునటి శాఖ మార్కు చేసిన చెరువు గట్టు స్థాయికి పైన రాతి వెడ్జింగ్ చేయడం ద్వారా వారు క్వారీపని నిర్వహిస్తున్నారు. అక్కడ ఎటువంటి పేలుడు నిర్వహించలేదని, అయితే, డ్రిల్లింగు కార్యకలాపాలు నిర్వహించడం, రాళ్లపై లోతైన రంధ్రాలు చేయడం వంటి వాటి మూలంగా మాత్రమే రాళ్ళు పగుల గొట్టబడమయిందని జిల్లా కలెక్టరు నివేదించారు. చెరువు గట్టుకు ఎటువంటి ప్రమాదం లేదు.

**వివరణ నిమిత్తం కోరిన అంశం: కర్నూలు జిల్లా ధోన్ నియోజకవర్గంలో శాసన సభ్యుని మినహాయించి జరిపే కార్యక్రమాలపై అందజేసిన సభాహక్కుల నోటీసు గురించి.**

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కృష్ణమూర్తిగారు, మీరు స్పీకర్‌గారికి ఇచ్చారు. నేను ఛైర్‌లో వున్నప్పుడు ఇవ్వలేదు. కాబట్టి తరువాత ప్రస్తావించండి.

(అంతరాయం)

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:– స్పీకరుగారు ఎడ్మిట్ చేసుకొన్న తరువాత ఏమిటి మీకు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు పంపించండి. నేను చూస్తాను.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి:- దయచేసి స్పీకర్‌ను క్లారిఫికేషన్ అడుగుతాను. మీరు 15 నిముషాలు టైమ్ ఇస్తే నేను క్లారిఫికేషన్ అడుగుతాను. మీరు రూలింగ్ ఇవ్వండి. మీరు ఇచ్చిన రూలింగ్ సభలో అమలుచేయబడుతోందో లేదో అనేది నాకు కావలసిన సమాచారం. దయచేసి అడుగుతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నాకు తెలియదు.

(ఇంటరప్షన్)

విద్యధర్‌గారూ, ఒక్క నిముషం.

(సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

(ఇంటరప్షన్)

Mr. Speaker:- Please resume the seats. Why do you make such things? ఇంత పెద్ద హడావుడి చేసి, ఏమయింది అనే ముందు

(అంతరాయం)

వారికి ఇచ్చే మైక్‌కు కూడా మీరే అడగాలా? వారు అడగలేరా? ముందు కూర్చోండి.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి (ధోన్):- అధ్యక్షా, దాదాపు 15 రోజుల క్రిందట నేను ప్రివిలేజ్ నోటీసు మీచేతికి అందచేయడం జరిగింది. ప్రివిలేజ్ నోటీసులో అధికారులు కాక, రాజ్యాంగేతర శక్తులు ఎక్స్‌ట్రా కానిస్టిట్యూషనల్ అథారిటీలతో చేయికలిపి నా ధోన్ నియోజక వర్గంలో పలు శంకుస్థాపనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నేను మీదృష్టికి తెచ్చేది మీరు ఇచ్చిన రూలింగ్, స్థానిక ఎం.ఎల్.ఏ.లను తప్పక ఆహ్వానించాలని. అది అధ్యక్షా. ఇది మీరు గత అసెంబ్లీ సమావేశాలలోనే ఈ రూలింగు ఇవ్వడం జరిగింది. దీనిస్పైన వెంటనే, ఈ ఎక్స్‌ట్రా కాన్‌స్టిట్యూషనల్ అథారిటీ కౌల్ అండ్ షగ్గర్ పూర్తిగా చదివినాడేమో తెలియదు కాని, ఎం.ఎల్.ఏ.లను ఆహ్వానించాలని నిబంధన ఏమి లేదు అని సూర్య ప్రకాష్‌రెడ్డి అంటే, మీరు ఇచ్చిన రూలింగును కూడా అతను ఏ మాత్రం లెక్క చెయ్యకుండా ఉండడం చాలా బాధాకరం. అసలు అతను ఏమిటి? సర్పంచ్ కూడా కాదు, ఎం.ఎల్.ఏ. కాదు, ఏమి కాదు. అయినాకూడా అటువంటి స్టేట్‌మెంట్స్ ఇస్తూ ఉంటే, అసలు ఈ సభలో మీరు ఇచ్చిన రూలింగు ఏమిటి అనే బాధ మాత్రం నాకు ఉంది. ఇది నాకు ఇక్కడికి సంబంధించిన విషయం కాదు. ఇది ఈ రోజు 12.00 ఈ.

నాకు జరుగవచ్చు, రేపు ఇంకొకరికి జరుగవచ్చు. రేపు మీకే జరుగవచ్చు. అంటే మీరు ఇచ్చిన రూలింగులో సి.ఎం. కొడుకుకి ఎగ్జెంప్షన్ ఉందని చెప్పండి, నేను మాట్లాడకుండా కూర్చుంటాను. నేను మీకు పంపిస్తున్నాను, దయచేసి చూడండి.

మిస్టర్ స్పీకర్:- మీరు మొత్తం పంపండి, ఒక మాట వినండి....

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి:- లేదు సర్.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- (ప్రతిపక్ష సభ్యుల వైపు చూస్తూ) అసలువారు అడిగిన దాని మీద మీకు ఎందుకు హడావిడి?

(అంతరాయం)

దిస్ఈజ్ నాట్ ది వే. దానికి నేను ఏమి చెప్పాలి? చెప్పవలసిన అవసరం కూడా లేదా? దాని మీద మీరు ఎందుకు.....

(తిరిగి అంతరాయం)

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి:- అధ్యక్షా, ఇది ఆగస్టు హౌజ్‌కు సంబంధించి అని ముందే చెప్పాను. ఇది కేవలం ఒక్క ఎం.ఎల్.ఎ.కు సంబంధించి కాదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు ఎందుకు మాట్లాడతారు? ఎవరికీ వినిపించడం లేదు. వారిని మాట్లాడనీయండి. నా లెఫ్ట్ సైడ్ ఉన్నవారు చెప్పింది తప్పకుండా అమలైతే ఇక్కడ హడావిడి పోతుందేమో అన్న భావన తప్ప మరొకటి కాదు, మీరు చెప్పనివ్వండి. దాని మీద నేను ఏమి తీసుకోవాలో నిర్ణయించేది....

(అంతరాయం)

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి:- అధ్యక్షా, ఈ క్లిప్పింగు కూడా తీసుకోండి. ఎం.ఎల్.ఏ.లను ఆహ్వానించవలసిన నిబంధన ఏమి లేదని సూర్యప్రకాష్‌రెడ్డిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. దయచేసి అది కూడా చూడండి. అధికారాంతంబున చూడవలె అయ్యగారి దర్పంబు అని ఈ సూర్యప్రకాష్‌రె[illegible]రు నా నియోజకవర్గానికి 10 పోలీసు

ఎస్కార్ట్ జీపులతో వెళ్లి, ఒక 10 ప్రైవేటు అర్మీ జీపులతో వెళ్లి, 40 తుపాకులతో ఎగ్జిబిషన్ చేసి, అక్కడ తన యొక్క నేమ్ ప్లేక్ పీసెస్‌లలో కూడా పెట్టుకున్న సంగతి మీకు సభ ద్వారా తెలియజేస్తున్నాను. దయచేసి ఇది కూడా చూడండి, అధ్యక్షా. మంత్రులు కానీ, ముఖ్యమంత్రికాని, ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు పక్షపాతానికి కాని, రాగద్వేషాలకు కానిలోను కానని చెప్పి శపథాలు చేస్తారు. మరి నేను ముఖ్యమంత్రిగారికి 7వ తారీఖున ఉత్తరం వ్రాయడం జరిగింది. అయ్యా, మీ కుమారుడు ఈవిధంగా చేస్తున్నాడు, దానిని మీరు అరికట్టండి అని చెబితే, ఆయన రాగద్వేషాలకు అతీతుడు కాలేక పోయారేమో, ఇంతవరకు జవాబు రాలేదని చెబుతున్నాను.

(అంతరాయం)

(గౌరవ ప్రతిపక్ష సభ్యుల నుంచి షేమ్, షేమ్, అని వినవచ్చాయి)

అధ్యక్షా, ఇదేకాదు, ప్రభుత్వంవారికి, ముఖ్యమంత్రిగారికే ఏదో ఇన్‌ఫర్మేషన్ ఎప్పటికప్పుడు వస్తూనే ఉంటుంది. ఇది కేవలం ఒకసారి జరిగిన ట్రిప్ కాదు. దాదాపు మూడు సార్లు ఈ ట్రిప్ జరిగింది. పల్లెపల్లెకు వెళ్లి, ఆయన అక్కడ ఉన్న తన సపోర్టర్స్‌తో, ఈ అక్రమ సారా వ్యాపారాలు చేసుకుంటున్నా మనుషులతో ఈ బోర్డుల వ్యవహారాలు అన్నీ పెట్టేసి, తన యొక్క ప్రతాపాన్ని చూపించుకుంటున్నారు.

(గౌరవ ప్రతిపక్ష సభ్యుల నుండి షేమ్, షేమ్, అని వినవచ్చాయి)

మిస్టర్ స్పీకర్:-(ప్రతిపక్ష సభ్యులతో) వారు చెప్పింది అంతా కరెక్టే అనుకుంటే ఎట్లా? అది అంతా చూడాలి.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి:- తెలుగుదేశం ప్రభుత్వంలో ఇటువంటి సంఘటనలు జరిగితే, మన కాంగ్రెస్ వారం లేచి, తప్పనిసరిగా కాంగ్రెసు ఎం.ఎల్.ఎ.లను ఆహ్వానించాలని అప్పుడు ఇరుకులాటలో పెడితే, వెంటనే స్పందించి, వారు ఒక జి.ఓ. ఇవ్వడం జరిగింది. జి.ఓ.ను ఎప్పటికప్పుడు రెన్యువల్ కూడా చేస్తూవచ్చారు. ఇది చాలా రీసెంట్‌గా చీఫ్ సెక్రటరీగారు ఇచ్చిన జి.ఓ. ఇది కూడా పరిశీలించండి అని కోరుతున్నాను. పశ్చిమ గోదావరి జిల్లా, ఉంగుటూరు నియోజకవర్గంలో ఎం.ఎల్.ఏ.ను పిలవకుండా అక్కడ ఉన్న ఒక ఎం.పి.గారు ఒక కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభోత్సవం చేస్తే, దాని మీద అసిస్టెంట్ సెక్రటరీ, పంచాయతీరాజ్‌వారి నుండి ఒక టెలిగ్రామ్ వెళ్ళింది. ఆ జి.ఓ.ను వెంటనే సస్పెండ్ చేయమని. ఇదే కాదు, ద్రోణం రాజుగారు, ఇంకొక ఎం.పి.గారు కలిసి, పెందుర్తి నియోజకవర్గం ఇదే హరిజన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభోత్సవం చేసే, ఎం.ఎల్.ఏ. ని పిలవకపోతే, ఈ మంత్రిగారిని పంచాయతీరాజ్ శాఖ నుండి, ఆ ఇద్దరిన్

బదిలీ చేయవలసిందిగా సంబంధించిన అధికారులను ఆహారిజనులపైన సివిల్ యాక్షన ప్రొసీడ్ చేయవలసిందిగా ఆదేశాలు పంపారు. అంటే, బయట మాత్రం ఒక రకమైన పద్ధతి, నాకు మాత్రం ఇంకొక రకం పద్ధతి, ఎందుకు వచ్చింది? నేను కూడా అధికార పక్షానికి చెందిన వాడినే. ఇది అందరు ఎం.ఎ.ఎ.లకు సంబంధించిన విషయమని ముందే చెప్పాను. అధికార పక్షానికి చెందిన నాకు ఒక అవమానం. హ్యూమిలియేషన్ ఎందుకు జరుగుతోంది అంటే, నేను వెనుకబడిన తరగతులకు చెందిన వాడినని అనే నాకు అనిపిస్తోంది.

(అంతరాయం)

(షేమ్. షేమ్ అని గౌరవ ప్రతిపక్ష సభ్యులనుంచి వినవచ్చాయి)

అసలు ఏమీ అధికారం లేనటువంటి వ్యక్తి ఈ రోజు అక్కడ ఉన్న అధికారులను పిలిచి నువ్వు జీపు ఎక్కు, లేకపోతే చాలా బాధ పడవలసి ఉంటుందని....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:-మీరు నేను చెప్పేది కూడా వినాలి కదా? మెన్షన్ చేశారు. వారు అన్సర్ ఇస్తారు.... మీరు అది రెస్యూలో...... ఎవరు చెబుతారు? లెట్ మి సే....

(అంతరాయం)

**Sri K. Vidyadhar Rao:-** It is a humiliation to all the Legislators.

మిస్టర్ స్పీకర్:- వారు ఇచ్చినప్పుడు నేను అడిగాను. వారు చెబుతారు కదా. వారనేది ఇంకా ఉంటుంది అంటున్నారు. మీరు అన్ని సబ్జెక్టులకు కలిపి నాకు పంపండి అన్నాను. వారు ఎప్పుడైతే ప్రివిలేజ్ ఇచ్చారో, ఇట్ విల్ బి రెస్పాండ్ ఆల్సో. మనం ఎందుకు లేవాలి?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి:- అధ్యక్షా, నేను ఈ రోజు కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డిని అభిశంసించమని చెప్పడం లేదు. నేను ఏమి చెబుతున్నానంటే, మీరు ఇచ్చిన అనేకమైన రూలింగ్స్ కన్సమర్ ప్రొటెక్షన్ అండ్ ఎటికసీ, ఒక సత్సంప్రదాయాన్ని నెలకొల్పాలనే ఉద్దేశ్యం మనకు ఉంది. కాని, ఈ రోజు ప్రభుత్వం దానిని అమలు పరచడం లేదు అని బాధ నాకు ఉందని నేను మనవి చేసుకుంటున్నాను. ఇందులో సి.ఎం.గారి కొడుకు

అయినంత మాత్రాన ఈ విధమైన అర్హత అతను పొందినాడా? లేక స్పీకర్ రూలింగుకు ఇక్కడ విలువలేదా అని అడుగుతున్నాను.

దయచేసి మీ రూలింగుని మీరు ఏ విధంగా అమలు పరుస్తారో చెప్పి తీరాలని డిమాండు చేస్తున్నారు. ఇంతకంటే ఎక్కువ చెప్పనవసరం లేదు. చెప్పాలంటే ఎన్నో సంగతులు ఉన్నాయి. అది చెప్పి నాకు దీటు కాని వ్యక్తితో తలపడడానికి సిద్ధంగా లేనని చెబుతున్నాను. దీనికి మాత్రం తప్పకుండా క్లారిఫికేషను ఇవ్వాలని కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఒక మాట వింటారా? మీరు ఇచ్చిన దాని మీద చెప్పాలి అన్నారు.....

(అంతరాయం)

నన్ను చెప్పనిస్తారా? ప్రివిలేజ్ నోటీసు అయన ఇచ్చినపుడు, మేము యాక్షన్ తీసుకునేది.....

(అంతరాయం)

ఒక్క నిమిషయం ఓపిక పట్టి వినండి.

(అంతరాయం)

శ్రీ ఎం. నరసింహులు:– ఏమి యాక్షన్ తీసుకుంటున్నారు?

శ్రీ కె. విద్యాధరరావు:– మా నియోజకవర్గంలో ఇంత కన్నా అందోళన జరిగింది. 12.10 దయచేసి మీరు ఏమి చర్య తీసుకున్నారో చెప్పండి. మీరు ఆదేశాలు ఇస్తారు, రూలింగు మం. ఇస్తారు. ఎవరూ పాటించరు....

శ్రీ కె. రోశయ్య:–అధ్యక్షా, నేను వేరికన్నా ముందే అప్పీల్ చేశాను. నేను ఒక్కటే చెప్పదల్చుకున్నాను. తమ ఆదేశం ప్రకారం కూర్చోమంటే కూర్చున్నాము. కానీ వారు ముగ్గురు లేచి మాట్లాడడానికి ప్రయత్నం చేసే సందర్భంలో, నేను ఒకటి మాట్లాడవచ్చు.

శ్రీ కె. విద్యాధరరావు:- వీరు లేస్తే మైక్ వస్తుంది, నేను లేస్తే మైక్ రాదు.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- మైక్ నేను, వారు కావాలంటే రాదు. స్పీకర్‌గారి అనుమతి ఎవరికి ఇస్తే వారికి వస్తుంది. కొంచెం ఆగండి. ఇస్తారు.

(అంతరాయం)

సభా కార్యక్రమాలు నడపడానికి దోహదం కల్పించమని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వీరి అధికార సభ్యుడే చెప్పాడు.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- నేను మట్లాడితే వినే ఓపిక ఉంటే మాట్లాడండి. ధైర్యమూ, గేర్యమూ కాదు. ఉరికే ధైర్యం, దమ్ము అంటే కాదు. గెండె నిబ్బరము అక్కరలేదు. నేను మట్లాడేది వినే ధైర్యం ఉంటే దయచేసి వారిని కూర్చోమనండి. సభా కార్యక్రమాలు నడిపించమని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. ఈ రకంగా అయితే కాదు. అధికార పార్టీకి చెందినవారియనప్పటికీ ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారు. ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన తరువాత, అది తమ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేశాడు. కానీ ఇది జనరల్ డిబేట్‌గా తీసుకొని మేమంతా మట్లాడతాము అని మాట్లాడడానికి, అభిప్రాయాలు ప్రకటించడానికి ఏ మాత్రం అవకాశం లేదు. ఇలాగే మట్లాడవలసి వస్తే, గతంలో ఎన్నో సందర్భాలలో ఏమేమో జరిగాయి. అంతా చెప్పాల్సి వస్తుంది. వీరికే కాదు, అలాంటివి మాకూ ఉన్నాయి. తమకు నోటీస్ ఇచ్చారు. దాని మీద ఏమి చర్యలు తీసుకోవాలి. దానికి పద్ధతి ఉంటుంది. అంతేగాని ప్రివిలేజ మోషన్‌ని ఒక జనరల్ డిబేట్‌గా మార్చడం కాదు. సభా కార్యక్రమాలు తమ అనుమతితో మెన్షన్ చేశారు. అంతవరకే. కానీ ఇది డిబేట్ ఎలా అవుతుంది? మిగతా కార్యక్రమాలు అక్కరలేదా? సభా కార్యక్రమాలు వారు చెప్పినట్లుగా, వారు డిజైనచేసిన ప్రకారంగా నడవాలంటే సబబు కాదు. దయచేసి స్పీకర్‌గారిని అడిగేదేమంటే, వారు ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్ చర్య చెప్పామన్నారు. చెప్పండి. వేరే టాపిక్‌కి వెళదాము.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:— చెప్పింది వినకుండా అందరూ చైర్‌ని డెస్క్యుయేట్ చేసినట్లువుతుంది· వారు ఇచ్చినదానిమీద మీరు సమాధానం ఇచ్చినట్లువుతుంది· మీరు అంతా మాట్లాడుతున్నారు· నేను చేప్పేది వినకుండా ఆరుగురు, ఏడుగురు మాట్లాడితే నేను ఎవరికి మైక్ ఇవ్వాలి· మీరు తప్ప ఎవరూ మాట్లాడలేరు అనే పద్ధతి మానుకోవాలి· అసలు వారు మిమ్మల్ని అడగలేదు· రెండవది అంతా విన్నతర్వాత మీరు అనండి· అసలు ఏదీ వినకుండా, వారు అడిగినదానికికూడా సమాధానం వినదల్చుకోలేదంటే నేను ఏమి చెప్పాలి? మొదట నన్ను చెప్పనివ్వండి····

శ్రీ కె· విద్యాధరరావు:— మా అందరికీ జరుగుతుంది·

మిస్టర్ స్పీకర్:— మీ అందరికీ జరిగితే దాని మీద కాదు····

శ్రీ కె· రోశయ్య:— నా రెక్వెస్టు ఒక్కటే· ప్రివిలేజ్ మోషన్స్ ఇదివరలో చాలా వచ్చాయి· ఏది వచ్చినప్పటికీ ఆ కన్‌సర్న్డ్ మెంబర్ తమ అనుమతితో మెన్షన్ చేయవచ్చు· తర్వాత తమ డైరెక్షన్ ఉండాలి· నాకున్న కొద్దిపాటి అనుభవంలో ఒక ప్రివిలేజ్ మోషన్ మీద అన్ని పార్టీలు ఒక జనరల్ డిబేట్‌గా చేయవలసిన అంశం లేదు· ఇదీ అలా కాదు·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:— ఎవరూ పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడగలేదు, నేను చెప్పిన తర్వాతే· వారు అన్న దానిమీద పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమి ఉంది· మీరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటే ప్రివిలేజ్ మోషన్ చెప్పే అధికారం లేకుండా పోతుంది· ఆయన అడిగినదానికి చిన్న సమాధానం చెప్పాక మీ డౌట్స్ ఉంటే చెప్పాలి· నేను తీసుకున్న యాక్షన్ చెప్పకుండానే మీరు మాట్లాడతాము అని అంటే ఎలా?

(అంతరాయం)

నేను చెప్పిన తర్వాత మీరు మాట్లాడితే బాగుంటుంది· నేను ఏమి చెప్పకుండానే··· I can ask you where is the citation like that అని మీరు ఏదీ చెప్పనివ్వము అంటే·····

(అంతరాయం)

శ్రీ పి· నాగేశ్వరరావు:— అధ్యక్షా, తమరు రూలింగ్ ఇచ్చేముందు మా అభిప్రాయాలు వినండి·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఎవరు మాట్లాడింది వినిపించడం లేదు.

శ్రీ ఎ. ధర్మారావు:- ఇప్పుడు వారిచ్చిన నోటీసుని రైజ్ చేయకపోతే వారు అబ్జెక్టు చేస్తూ మెన్షన్ చేయడానికి అడిగారు, తమరు, ఎలా చేశారు. తమరు ఏమి నిర్ణయం తీసుకుంటారో.....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు ఎవరు మట్లాడినా, మాట్లాడకపోయినా వారు ఇచ్చిన దానిమీద రూలింగ్ చెప్పాలా వద్దా?

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- నా మాట విని చెప్పండి....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడాలనే అనుకున్నప్పుడు, మీకు మైకు ఇచ్చినప్పుడు, అక్కడ కూడా ఇవ్వవలసిన అవసరం ఏర్పడుతుంది. అక్కడా ఇవ్వవలసి వస్తుంది. ప్రివిలేజ్ మోషన్‌లో ఒకవైపు, రెండవవైపు ఇచ్చిన ఉదంతాలు ఎక్కడా లేవు. మీరు విన్న తర్వాతే మళ్ళీ చెప్పండి. మీరు నల్గురూ ఫ్లోర్ లీడర్స్ మాట్లాడతామన్నారు...

(అంతరాయం)

మీకు ఉన్న ఇబ్బందులు చెప్పడానికి మీరు ప్రివిలేజ్ మోషన్ చెప్పవచ్చుకదా. వచ్చిన వాటికి ఏమియ్యిందో అనేది ఛాంబర్స్‌లోనూ చెప్పనివ్వడం లేదూ. ఇక్కడా చెప్పనివ్వడం లేదు. ఇప్పుడు ప్రివిలేజ్ మోషన్ మీద ఏమి యాక్షన్ తీసుకున్నానో అనేది చెప్పనివ్వకుండా. మాకూ జరిగిందని అంటున్నారు. అంటే డెమాక్రసీలో మీరు చెప్పే అవసరంలేకుండా మాది వినాలనే భావన బయటపడ్తుంది. మా ఇబ్బందులున్నాయి అంటే తలోసారి తీసుకోండి. తమ ఫ్లోర్ లీడర్స్ మాట్లాడితే మాకూ ఛాన్స్ ఇవ్వాలని వారంటున్నారు మీరు మాట్లాడేవరకూ ఇవ్వమంటే....

(అంతరాయం)

టి.వో వయొలేట్ అయితే నేను మాట్లాడతాను.

శ్రీ కె. రోశయ్య:- పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఒక ప్రివిలేజ్ మోషన్ ఇచ్చినవారు కాకుండా ఎవరూ కూడా దీని మీద డిస్కస్ చేయడానికి వీలు లేదు. ఇదివరకూ లేని సాంప్రదాయం తీసుకురావద్దు. మీరు ఫ్లోర్ లీడర్స్‌కి ఇచ్చినా, ఇతర మంత్రులకు ఇచ్చినా, శాసన సభ్యులకు ఇచ్చినా దీన్ని జనరల్ డిబేట్‌గా మార్చి కొత్త కొత్త 12·2 సాంప్రదాయాలు దయచేసి తీసుకురావద్దు. శాసన సభ్యులందరికీ, అవతల యివతల మ. అందరికీ యిచ్చి కొత్త కొత్త సాంప్రదాయాలు తీసుకురావద్దు. పాయింటాఫ్ ఆర్డరు ఏమిటంటే రూల్స్ ప్రకారం ప్రివిలేజ్ మోషన్ యిచ్చిన సభ్యుడు మెంక్షన్ చేయడం మినహా దానిని జనరల్ డిస్కషన చేయడానికి వీలు లేదు. అలా అని మీరు రూలింగు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డరండి.

మిస్టర్ స్పీకర్:- ప్రివిలేజ్ మోషన్ మీద, కృష్ణమూర్తిగారిచ్చిన ప్రివిలేజ్ మోషన్ మీద మాట్లాడడానికి వీలు లేదు. నేను ఎలవ్ చేయను. కాకపోతే నాకు యిట్లా జరిగింది అని మాట్లాడతారన్నారు వారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, అట్లా జరిగింది, ఇట్లా జరిగింది అనడం ఏమిటండి. అంతకంటే ఇంతకన్నా చాలా ఎక్కువ అవమానాలు జరిగాయి. ఈవేళ రాష్ట్రం మొత్తం మీద పెత్తనం కట్టుకుని ఎన్నెన్ని కార్యక్రమాలు చేస్తున్నారో తెలుసు. ఒక గంట చర్చించడానికి అవకాశం యివ్వండి. వాళ్ళు డిబేట్‌కు సిద్ధంగా వున్నారా? ప్రివిలేజ్ మోషన్ మీద యిలా జరిగింది. అలాజరిగిందని, జనరల్ డిస్కషను జరపడానికి మాత్రం అవకాశం లేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నేను మాట్లాడేది వినండి. వాళ్ళడిగారు మీరు చెప్పారు. కృష్ణమూర్తిగారు యిచ్చిన దాని మీద డిబేట్ కాకుండా మీరు నన్ను చెప్పనివ్వండి.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, కార్యక్రమ నిర్వహణ నిబంధనల ప్రకారం కాకుండా సభ జరగడానికి అడ్డు వస్తే, ఏ రకంగా సర్దుబాటు చేయాలో, చేసి ఆవిధమైన చర్యలను చేపట్టి సభను సక్రమంగా నడిపించవలసిందిగా కోరుతున్నాను. ఎవరో నలుగురు చేరి సభాకార్యక్రమాలను మా ఇష్టం వచ్చినట్లు తీసుకుంటాము అంటే సరైంది కాదు. అలాంటి వాటికి లోబడి మేముండము.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- ఇది ఏమి సంప్రదాయమండీ.

మిస్టర్ స్పీకర్:- ఎవరికైనా పాయింటాఫ్ ఆర్డర్ మాట్లాడడానికి యివ్వాలని మీరే లేపారు. వారికి యివ్వాలా వద్దా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- వారికి యిస్తే నాకూ యివ్వాలి.

శ్రీ కె. రోశయ్య:- పాయింటాఫ్ ఆర్డరును యింకో దానిని యిచ్చే ముందు మీరు నా పాయింటాఫ్ ఆర్డరు మీద రూలింగు యివ్వండి. తరువాతనే యింకోటి తీసుకోండి. ప్రివిలేజ్ మోషన్ మీద యిక్కడ ఎవరు అయితే ఇప్పుడు నోటీసు ఇచ్చారో అమెంబర్ మెంక్షన్ చేసి, మీరు దాని మీద ఏం చర్య తీసుకున్నారన్నదీ, తీసుకోవలన్నదీ పూర్తిగా మీ హక్కు. మీ నిబంధన ప్రకారం కాకుండా, జనరల్ డిస్కషను చేయకూడదన్న రూలింగు, వేరే డిబేట్ చేయకూడదనే మీరు రూలింగు యివ్వాలి. ముందు నాకు పాయింటాఫ్ ఆర్డరు యిచ్చి తరువాత యింకోరికి యివ్వండి. సభా కార్యక్రమాలను నిబంధనల ప్రకారం నడపడానికి విరుద్ధంగా ప్రవర్తించే వారిపై ఎటువంటి చర్య తీసుకోవాలో అలా చర్యలు తీసుకుని సభను సవ్యముగా నడిపించండి.

మిస్టర్ స్పీకర్:- నేను కృష్ణమూర్తిగారిచ్చిన ప్రివిలేజ్ మోషన్‌కు రిఫర్ చేయాలి. అది రూల్స్ అవుటా కాదాన్నది చెప్పాలి. దాని మీద మీరు యింత చేస్తున్నారు. మీరిచ్చిన దానిలో 4 నోటీసులు వున్నాయి. మేము యాక్షన్ తీసుకున్నట్లు చెప్పాలి కదా? మీకు దాని మీద డిస్కస్ చేసే అధికారం లేదు. అవకాశం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు నా మాటలు వినడం లేదు.

మిస్టర్ స్పీకర్:- దీనిపై ఏమి నోటీసు యిచ్చినా, యాక్షను ఏమి తీసుకుంటామన్నది చెప్పాలి కదా? దానిపై యాక్షన్ తీసుకుని చేయాలి కనుక మీరు దానిపై డిస్కస్ చేయడానికి లేదు. మాట్లాడ కూడదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రోశయ్యగారు నాకు పాయింటాఫ్ ఆర్డరు యిచ్చారు. నన్ను చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్:- కృష్ణమూర్తిగారు ఇచ్చిన దానిపై మీరు చర్చించవలసిన అవసరం లేదు.

వివరణ నిమిత్తం కోరిన అంశం:- కర్నూలు జిల్లా ధోన్ నియోజకవర్గంలో శాసన సభ్యుని మినహాయించి జరిపే, కార్యక్రమాలప్పై అందజేసిన సభా హక్కుల నోటీసు గురించి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- కృష్ణమూర్తిగారు ప్రివిలేజ్ మోషన్ యిచ్చారు. దానికి సంబంధించిన విషయాన్ని కేవలం సిగ్నేటరీ అంటే... పోనీ సమగ్రమైన రూలింగ్ యివ్వండి. మీరు మీకు మాత్రమే హక్కువుంది మిగతా ఎవరికీ హక్కులేదు. అంటున్నారు. ఈ సందర్భంగా చెపుతున్నాను మేము కూడా నోటీసు యిచ్చాం. ఇది కేవలం వారికి సంబంధించింది కాదు. వారి నియోజకవర్గంలో వారికి అవమానం జరగవచ్చు. కానీ యిది చీఫ్ సెక్రటరీ అరోరాగారు యిచ్చిన నోటిఫికేషను, తరువాత పంచాయతీ శాఖ ఒక టెలిగ్రాం యిచ్చారు, ఇది మొత్తం శాసన సభ సభ్యులందరి గౌరవానికీ, శాసన సభా గౌరవానికీ, మీ యొక్క గౌరవానికి సంబంధించిన అంశం కాబట్టి ఖచ్చితంగా మాట్లాడాలి. నేను నోటీసు యిచ్చాను. మీరు రూలింగు యిచ్చే ముందు దానిని చదివి చేయండి. ఇది రాజ్యాంగానికి సంబంధించిన అంశం. కేవలం ఒక సభ్యుని ప్రివిలేజ్ కాకుండా రాష్ట్రంలో వున్న శాసన సభ్యులందరికీ సంబంధించినదని చాలా స్పష్టంగా చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను ఎక్స్‌ట్రా కాన్‌స్టిట్యూషనల్ అథారిటీస్ రూల్ చేస్తున్నాయని. ఇది సభాధ్యక్షునికి సంబంధించినదో లేక ముఖ్యమంత్రిగారికి సంబంధించినదో కాదు. అందరికీ సంబంధించినది. దానిని మనం ఎలా సహిస్తాం? ఇది శాసన సభకు సంబంధించినది. ఎప్పుడైతే శాసనసభకు సంబంధించినది అవుతుందో అప్పుడు మా ప్రివిలేజ్ కూడా యిన్వాల్వ్ అవుతుంది. మీ రూలింగ్స్ అన్నీ చెత్తబుట్టలోకి త్రోసినట్లు అవుతుంది. ఏమిటిది? దీనిని గూర్చి మీరు ఆలోచించండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను ప్రివిలేజ్ మోషన్ మీద మాట్లాడడానికి ప్రయత్నం చేయలేదు. మట్లాడను. నేను పాయింటాఫ్ ఆర్డరు యిచ్చి రైజ్ చేసిన కారణంగా ప్రివిలేజ్ మోషన్ యిస్తే......

(అంతరాయం)

ప్రివిలేజ్ మోషన్ మీద డిబేట్‌గా పోవద్దు. నేను మీనుండి పర్మిషను అడిగి ఒక గంటసేపు దానిని గురించి మేము మాట్లాడడానికి సిద్ధం. వాళ్ల వాళ్ల సమస్యలు చెపితే గవర్నమెంటు తరఫు నుంచి నేను ఆన్సర్ యిస్తాను. ఒక గంట డిస్కషను పెట్టండి. అందుకు మేము సిద్ధంగా వున్నాం. ఈ కాలంలో ఎలా జరుగుతున్నాయి? ఏ నియోజక వర్గంలో ఏమి జరిగింది? రండి డిస్కస్ చేయడానికి రండి. మహిళలూ, పురుషులూ.....

(అంతరాయం)

ఒక నియోజకవర్గం కాదు, అన్ని నియోజకవర్గాల గూర్చి చెప్పవలసివస్తే ఒక కృష్ణమూర్తిగారి గురించే కాదు, రాష్ట్రంలో ఎన్నెన్ని నియోజకవర్గాలలో, ఏమేమి జరిగాయో, ఏమేమి నడుస్తున్నాయో చెపుతాము.

(అంతరాయం)

వివరణ నిమిత్తం కోరిన అంశం:- కర్నూలు జిల్లా ధోన్ నియోజకవర్గంలో శాసన సభ్యుని మినహాయించి జరిపే, కార్యక్రమాలప్తై, అందజేసిన సభాహక్కుల నోటీసు గురించి.

అంతేకాకుండా... పాపం అక్కడ ఏదో ప్రమాదం జరిగినట్లుంది. ఆ యీ. ఓయీ. అంటూ కేకలూ అరుపులూ వినిపిస్తున్నాయి. ఆ విషాద గీతాలు ఏమిటో నాకు తెలియడం లేదు.

(ప్రతిపక్ష సభ్యులు నిలబడి తమ అభ్యంతరాలు తెలుపసాగారు)

మిస్టర్ స్పీకర్:- మీరడిగినా అడగకపోయినా, ప్రివిలేజ్ మోషన్ మీద యింకా మీరిచ్చిన నోటీసు మీద వస్తే. తప్ప నేను మిమ్ముల‌ను డిస్కషనుకు అలవ్ చేయను. నేను ఎవరికీ యివ్వడం లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, కన్వెక్షన్‌ను లీడర్ ఆఫ్ ది సి.ఎల్.పి.

మిస్టర్ స్పీకర్:- నేను ఎవరినీ అలవ్ చేయడం లేదు. నేను కన్విక్షన్‌ను స్ట్రిక్ట్‌గా
50 మేనేజేస్ చేస్తున్నాను. రోశయ్యగారు చెప్పినట్లు ప్రివిలేజ్ మోషన్ మీద డిస్కషనుకు అలవ్ చేయను. ఐ యాం నాట్ ఎలవింగ్ ఎనీ బడి. దీనిని మించి ఎవరికీ యివ్వను.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు రూలింగు యిచ్చానా వారు అడిగారు.

మిస్టర్ స్పీకర్:- ప్రివిలేజ్ మోషన్ మీద నేను అలవ్ చేయను. మీరు కూర్చోండి. మీకు కోపమే తప్ప... వినడం అలవాటు లేదు. కూర్చోండి.

శ్రీ కె. విద్యాధరరావు:- మేము చేయలేదు ఆ అలవాటు. మీదే అది. పేజ్ 87 రూల్ 152 చూడండి. రూల్ 152 ప్రకారం.

మిస్టర్ స్పీకర్:- లెట్ మీ సీ రూల్ 152.

Sri K. Vidyadhara Rao:- If leave under rule 151 is granted the House may consider the question and come to a decision or refer it to a Committee of Privileges....."

Now, you have given permission. It has become the property of the House and can be discussed. నేను వాళ్ళను అడగడం లేదు. కృష్ణమూర్తిగారికి పర్మిషను యిచ్చారు. వాళ్ళు మెంక్షను చేశారు. ఇక్కడ విషయం ఏమిటంటే మీరు పర్మిషను యిచ్చాక, వారు మెంక్షన్ చేశాక హౌస్ ప్రాపర్టీగా మారుతుంది. మీరు ఆదేశాలు యివ్వడం కూడా జరిగింది. There is an extra-constitutional authority, and he is interfering.

Once when permission is given to a Member it becomes the property of the House, Rules 151 and 152 are clear. The House may consider the issue. Let the Member speak.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నేను చెపుతాను మీరు కూర్చోండి· నేను యిచ్చానోలేదో మీరు రూల్స్ తెలుసుకుని రండి· ఇదెక్కడి తమాషా?

శ్రీ కె· విద్యాధరరావు:- నేను చెప్పేది వినరు· పాయింటాఫ్ ఆర్డరు అడుగతే రూల్ నన్ను చూడనివ్వమంటారు·

మిస్టర్ స్పీకర్:- నన్ను చూడనివ్వండి·

(అంతరాయం)

శ్రీ కె· విద్యాధరరావు:- గమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుము కున్నారట· మరి చర్చించడానికి ఎందుకు భయపడుతున్నారు· రోశయ్యగారు సవాలు చేశారు· గంటసేపు చర్చిద్దామన్నారు· మరి ఎందుకు మరి ఎందుకు అభ్యంతర పెడుతున్నారు?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- అంత గట్టిగా అరవనవసరం లేదు· మెల్లిగా చెప్పండి·

శ్రీ కె· విద్యాధరరావు:- రోశయ్యగారి కంటే గట్టిగా అరిచానా? కృష్ణమూర్తిగారికి 152 క్రింద మీరు లీవ్ పర్మిషను యిచ్చినా, ఆయన మాట్లాడడానికి మీరు అవకాశం యిచ్చారు· మైకు యిచ్చారు· ప్రివిలేజ్ మోషను మీద నోటీసు గురించి స్పష్టంగా హౌస్ దృష్టికి తీసుకువచ్చారు· ఒకసారి పర్మిషను యిచ్చారు· సభా దృష్టికి తెచ్చారంటే అది సభాకు చెందింది అవుతుంది· ఇందులో యిది క్లియర్‌గా వుంది· ఇది ప్రజాస్వామ్య పద్ధతి· తమరు జి·ఓ· యిచ్చారు· ఆదేశాలు యిచ్చారు· పోయిన మార్చిలో మీరు ఇదే సభలో ఆదేశాలు యిచ్చారు· చీఫ్ సెక్రటరీ అరోరా గారు· జి·ఓ· యిచ్చారు· మీరు ఆదేశాలు యిచ్చారు· ఏలూరులో కూడా ఒక అధికార పక్ష సభ్యుడు శ్రీ నేరెళ్ల రాజాకు అవమానం జరిగితే మీరు వెంటనే చర్య తీసుకున్నారు· నిన్నగాక మొన్న···మీ రూలింగు మీద Your ruling has been violated by the Government. Government has no respect for the G.Os., they themselves issued. ఇందులో క్లియర్‌గా వుంది·

(పలువురు అధికార పక్ష గౌ· సభ్యులు అభ్యంతరం తెలుపసాగారు·)

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి. పాయింటాఫ్ ఆర్డరు వారు చెపుతున్నారు. మీరు దానిని కాంట్రాడిక్టు చేయవద్దు.

శ్రీ కె. విద్యాధరరావు:- నిజంగా మీరు టి.సి.లను నోరు నొక్కుతూ.....

మిస్టర్ స్పీకర్:- మీరు ఎవరూకూడా కృష్ణ మూర్తి యిచ్చిన దాని గూర్చి మాట్లాడవద్దు. మాట్లాడ కూడదు నేను రూలింగు యిచ్చాను.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- ఇంతకు ముందు రోశయ్యగారు ఎన్నెన్నో సవాళ్లచేశారు. He did not stick to it. పాయింటాఫ్ ఆర్డరు మీరు మట్లాడితే రికార్డుల్లోకి పోతుంది. మేము మట్లాడితే అటంకం కలిగిస్తారా? రూల్ 152 క్రింద ఆయన మోషన్ యిచ్చారు ఒకసారి సభా దృష్టికి వచ్చిన తరువాత అది సభకు చెందుతుంది. ఆయనకు ప్రివిలేజ్ నోటీసు ఎందుకు యిచ్చారు. ఒక సారి ఆలోచించండి. చీఫ్ సెక్రటరీగారు జి.ఓ. యిచ్చారు. అది మీరు ఈ సభలో యిచ్చారు. ఆదేశాలు యిచ్చారు. కొద్ది రోజుల క్రితం పంచాయతీ రాజ్ జాయింట్ సెక్రటరీ కలెక్టరుకు ఆదేశాలు యిచ్చారు. Disciplinary action may be taken మరి ఈ సందర్భంలో మోజారిటీ వుందన్, రూలింగులో వున్నామని, ఈ విషయాలను చర్చించకూడదని నోరు నొక్కివేయడం ఎంతవరకు సబబు? 152 ప్రకారం రాష్ట్ర శాసన సభలో వారి పేర్లు తప్ప వేరే వారి పేర్లు ఉండకూడదని, చెప్పి మీరు రూలింగ్ యిచ్చారు. ఈ కోట్ల సూర్యప్రకాశరెడ్డి పేరు మరి ఎలా వుందని అడుగుతున్నాను. అగి అడిగే హక్కు మాకు లేదా? దీనిని కాపాడవలసిన అవసరం ఎంతైనా వుంది. దయచేసి మీరు ఈ రూల్ 152 మీద చర్చించడానికి అనుమతి యివ్వాలి.

శ్రీ కె. రోశయ్య:- రూల్ 152 చదవ మన్నారు. చాలా మంచిది.

శ్రీ ఎన్. వీరారెడ్డి:- ఆయనను మాట్లాడవద్దు అన్నా మట్లాడుతున్నారు. అదంతా రికార్డులలోకి పోయింది. పోయినా మీరెం చేస్తున్నారు? ఎందుకు అలవ్ చేస్తున్నారు?

మిస్టర్ స్పీకర్:- దయచేసి రూల్ 152 మీరు చూడండి. ఏమీ తెలియకుండా సభకు రాకండి. తరువాత బాధ పడతారు. ముందు అతనిని చెప్పనివ్వండి.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- మిమ్ములను త్రెటెన్ చేస్తే.....

మిస్టర్ స్పీకర్:- నన్ను ఎవరూ డిక్టేట్ చేయరు, చేయలేరు, చెయబోరు మీరు 12·40
ఎవరన్నా మాట్లాడినప్పుడు ఇవ్వాలి? అప్పుడు మీకు డిస్టర్బెన్సు ఉండదు, వాళ్ళు మ·
మట్లాడినప్పుడు డిస్ట్రబెన్సు మీకు·

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, వారు రూలు 152 కోడ్ చేసి చెబుతున్నప్పుడు కూర్చోమంటే కూర్చొన్నాను· నా విజ్ఞాపన కూడా వినండి· మనకు ఉన్నటువంటి రూల్సు··

మిస్టర్ స్పీకర్:- ఆయనను మాట్లాడనివ్వాలి· నన్ను రూలింగు ఇవ్వమంటే మీరు మాట్లాడలేకుండా అవుతారు·

(అంతరాయం)

**Sri K. Rosaiah:- Sir, I may quote. Now, I am quoting Rule 150, "The right to raise a question of privilege shall be governed by the following conditions, namely:**

**(i) not more than one question shalbe raised at the same sitting.**

**(ii) the question shall be restricted to a specific matter of recent occurence;**

**So, recent occurence is essential.** తమరు మెన్షన్ చేయడానికి పర్మిషన్ ఇవ్వడాన్ని లీవ్‌గా వారు ఇంటర్‌ప్రిట్ చేస్తే అది సబబు కాదు అని మనవి చేస్తున్నాను· రూలు 150 చూడండి పేజీ 85 ఒక సారి చూడండి· **The rule is clear. It should be recent occurence. The right to raise a question of privilege shall be governed by following conditions.** ఇందాక ఒక ప్రస్తావన వచ్చింది· మా నియోజకవర్గంలో జరిగినటువంటి అనుభవాలు చెబుతామని· దీంట్లో ఎక్కడైన ప్రొవిజన్ ఉందా? ఒక యాపినింగ్సు మాత్రమే మెన్షన్ చేయాలి· **150 (ii) The question shall be restricted to a specific matter of recent occurence** కనుక ఇది జనరల్ డిబేట్ చేయడానికి వీలు లేదు· రూలు 152 ప్రకారం వారు చెప్పినటువంటి లీవ్ ఇంటర్‌ప్రిటేషన్ కరెక్టుకాదు· కాని రూలు 150 క్రింద ఎవరైనా సరే దీనింటు య్యాపినింగ్సు వారు హక్కులకు భంగకరం అయితే వారు ప్రస్తావిస్తాము అంటే వారికి సంపూర్ణమైనటువంటి అధికారం ఉంది· కాని దీనిపైన జనరల్ డిబేటుచేస్తే ఇది కొత్త సంప్రదాయం అవుతుంది· వారు మెన్షన్ చేసిన తరువాత తమరు రూలింగు ఇచ్చి ఉండవలసింది· కాని జనరల్ డిబేటుగా కన్వర్టు అవుతుంది· నేను మరొక మాట కూడా అన్నాను ఒక గంట సేపు కావాలంటే ప్రత్యేకంగా చేసుకొందామని· కాని ఈ మోషన్ క్రింద్య

నేను చెప్పాలా? If permitted we will do it. మీ అందరికి కావాలంటే మీ బాధలు మీకు ఉన్నాయి, వాళ్ళ బాధలు ఉన్నాయి. మా బాధలు మాకు ఉన్నాయి. మేము గవర్నమెంటులో ఉన్నా కూడా ఎన్నో సందర్భాలలో మర్యాద కోసం అనుచితంగా ఉండకూడదని తొందరపాటు పడలేదు. వారు ఎన్నీ శంకుస్థాపనలు చేస్తున్నా, రిబ్బనులు కత్తిరిస్తున్నా, ప్రాజెక్టులు ప్రారంభోత్సవం చేస్తున్నా వూరుకోన్నాము. జనరల్ డిబేటుగా కావాలంటే I have no objection. ఎందుకు ఉలిక్కిపడతావు, ఇందాక చెప్పావు గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకొంటున్నావని, చింతలపూడిలో కావలసిన స్కైజ్లో గుమ్మడికాయలు ఉన్నాయి, ఎందుకు భుజాలు తడుముకొంటావు. దీనిని Kindly, this may be stopped. దీని మీద జనరల్ డిబేటు చేయక దీనిని ఇంతటిలో ముగించండి. ఈ ప్రివిలేజ్ మీద మీరు ఏమీ చర్య తీసుకొన్నారు దయచేసి పూర్తిగా చెప్పండి ఇన్సిడెంటల్గా మేము కూడా వింటాము. లేదా ఆశక్తి ఉంటే మరొక మోషన్లో మరొక సారి కూర్చొని ఒక గంట సేపు పెట్టుకొని మీ అనుభవాలు, మా అనుభవులు ఎంత కావాలంటే అంత మాట్లాడడం పెట్టుకొందాము ఎందుకు దడుస్తారు. మంచి సాంప్రదాయాలు మెరుగుపరచేందుకు మీ సలహాలు అన్నీ వింటానికి తయారుగా ఉన్నాము. దీని మీద దయచేసి మరొక జనరల్ డిబేటు చేయవద్దని మీ డిసిషన్ ప్రకటించడం ద్వారా దీనికి ఫులిస్టాప్ పెట్టమని కొరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- శ్రీ నాగేశ్వరరావుగారు రూలు 152 అప్లై అవుతుందా కాదా అని చెప్పకముందే ఒక సభ్యుడు లొల్లీ పెట్టారు. కాని రూలు 152 అప్లై కాదని చెప్పలేదు. కానీ మీరు మాట్లాడిన దానిలో నేను రోశయ్యగారు లేచినప్పుడే రూలింగు ఇచ్చాను. దాని మీద ఏమి ఉండాలి రూలు 151 క్రింద ఉన్న చూడకుండా అడుగుతునే మాకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వేరే నోటీసు ద్వారా ఎందుకు రావాలని చెప్పాము అంటే జనరల్ డిబేటు మీద పర్మిషన్ అడిగినా ఇవ్వను ప్రివిలేజ్ దాని మీద మీరు అడిగినా ఇవ్వను. ప్రివిలేజ్ దాని మీద కాక వేరే ప్రొసీజర్ మీద మనం మట్లాడు కొనేది బి.ఎ.సి. ఉంది కమిటీస్ ఉన్నాయి. రెండవది మీరు రూలు 152 అప్లై అవుతుంది రూలింగు ఇవ్వమన్నారు. ఇంకా మాట్లాడడానికి అనుమతి ఇస్తే దాని మీద ఇవి అన్నీ డిస్కషన కావాలని కాదు. 150 క్రింద లీవ్ డెలిబ్రేషన్సు కాదు. The right to raise question under 151 is all right. But the leave is granted to 'mention' Not for deliberate discussion. How can you raise it under 151? I am not allowing a 'general debate'.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా నేను ఇప్పుడు ప్రివిలేజ్ గురించి మాట్లాడడంలేదు. When your direction is violated by an extra- cosntitutional authority, I am bringing this to your notice. I am not concerned with the privilege issue. But your 'direction has been violated. This is the qeustion involved. ప్రివిలేజ్ మోషన్కు చేసే

ముందు మేము వారు డిస్కస్ చేశాము అంటే. మీ డైరెక్షన్ వారు చాలెంజ్ చేశారు. మీరు డైరెక్షన్ ఇచ్చారు. Already your direction is there. Now your direction has been violated.

మిస్టర్ స్పీకర్:- మీరు ఏదైనా నోటీస్ ఇస్తే ఏమి యాక్షన్ ఉండనేది తీసుకోవాలి.

Sri P. Nageswara Rao:- We have precedents. Already we have discussed so many times. My friend Mr. Rosaiah, when we were in Legislative Counil, have discussed the issue before admittance. I am worried about your decision and direction that it is being dishonoured by an extra- constitutional authority. After hearing Mr. Krishna Murthy, your direction is necessary.

మిస్టర్ స్పీకర్:- మీరు అడిగారు ఇది ఎక్స్ట్రా కాన్స్టిట్యూషనల్ తీసుకొన్నారు. దీనిని ఏమైనా ప్రివిలేజ్ వస్తుందా చూడవలసియున్నది లేకనే ఎవరు చెప్పినా అదే సత్యం అనుకొంటే ఎట్లా? నేను అడుగుతున్నాను మిమ్ములను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీరు దేని క్రింద పర్మిషన్ ఇచ్చినా ఇవ్వకపోయినా మీకు అన్ని అధికారాలు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్:- అది వేరు మీరు అనే దానికి నా సమాధానం వినాలిLet me tell you.

శ్రీ పి. నాగేశ్వరరావు:- దాని మీద మాట్లాడడంలేదు. మీ డైరెక్షన్ గురించి మాట్లాడుతున్నాను. మీరు అల్రెడీ డైరెక్షన ఇచ్చారు. మేము గతంలో అసెంబ్లీలో రైడ్ చేసినప్పుడు మీ మెంబర్ను ఇట్లా చేస్తున్నారు. మేము క్రింద కూర్చొంటున్నాము. ఓడిపోయిన వారు అధ్యక్షత వహిస్తుంటే ఇన్సల్టు అవుతుంది. We have respect for Chair. Your direction is already there. That has to be honoured. కంచేచేను మేసింది అండీ.

మిస్టర్ స్పీకర్:- అనేది ఎప్పుడు అంటున్నారు. నేను అంతా పరిశీలించిన తరువాత Otherwise I would not have allowed.

Sri P. Nageswara Rao:- The prestige of House is involved. You haev taken decision.

Mr. Speaker:- Not yet.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మమ్ముకలను రక్షించే వారు మీ మీద దాడి జరిగిన తరువాత...

మిస్టర్ స్పీకర్:- మీరు ఏది చెబితే ఎంక్వైరీ చేయకుండా చెప్పిన దాని మీద ఆదేశాలు ఇస్తారా అడుగుతున్నాను.

